ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

25-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 25 పేజీలు: 10+4 వెల: 8.00

టిటిడి క్యాలెండర్‌లో ఇక తిరుపతి పుట్టినరోజు వేడుక 3లో

100 సీట్లతో బిజెపి తొలి జాబితా సిద్ధం 5లో



## విస్తృత పర్యటనల్లో ప్రధాని మోడీ

### నేడు దేవభూమి ద్వారక, రాజ్‌కోట్ జిల్లాల్లో పర్యటించనున్న ప్రధాని

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 24:** సార్వత్రిక ఎన్నికలకు ముహూర్తం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధానిమోడీ పర్యటనలు ఊపందుకుంటున్నాయి. దాదాపుగా 100 సీట్లతో తొలిజాబితాను సిద్ధంచేస్తున్న పార్టీ హైకమాండ్‌మరోపక్క ప్రధాని పర్యటనలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. గుజరాత్ పర్యటనకు వచ్చిన ప్రధానిమోడీ జామ్‌నగర్‌లో మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు. దేవ్‌భూమి ద్వారక, రాజ్‌కోట్‌జిల్లాల్లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. సౌరాష్ట్ర రీజియన్‌పై ఫోకస్ పెంచిన బిజెపి ఇపుడు కొత్తగా ఈరీజియను "స్థానాలన్నింటినీ దక్కించుకోవాలనిచూస్తోంది. గుజరాత్ పర్యటనకోసం వచ్చిన ప్రధానిమోడీ ఎయిర్‌పోర్టునుంచి జామ్‌నగర్ సిటీలోకి వచ్చే కాన్వాయ్‌రూటులో భారీ ఎత్తున జనం ఆయనకు అభివాదంచేస్తూ కనిపించారు. రోడ్లకిరువైపులా కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో పెద్ద సంఖ్యలోప్రజలు చేరుకుని మోడీ మోడీ భారత్‌మాతాకిజై అంటూ పెద్ద పెట్టున నినాదాలుచేసారు. దేవ్‌భూమి ద్వారకలో ప్రధానిమోడీ సుదర్శన్‌సేతును జాతికి అంకితంచేస్తారు.


అరేబియన్ సముద్రంపై అత్యంత పొడవైన కేబుల్ వంతెనను ప్రారంభించేందుకు ప్రధానిమోడీ ప్రత్యేకించి వచ్చారు. రాత్రికి జామ్ నగర్‌లోనే బసచేసి ఆదివారం ఈకార్యక్రమాలను ప్రారంభించి అనంతరం పార్టీకేడర్ నుద్దేశించి ప్రసంగిస్తారు.

# టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థులు రెడీ

### తొలివిడతలో టిడిపి-94, జనసేన-5గురు అభ్యర్థుల జాబితా

### పొత్తులో జనసేనకు 24 అసెంబ్లీ, 3 ఎంపి సీట్లు

### కుప్పం నుంచి చంద్రబాబు, మంగళగిరి నుంచి లోకేష్, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ బరిలోకి



శనివారం విజయవాడలో ఉమ్మడి జాబితాను విడుదలచేస్తున్న చంద్రబాబు, పవన్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం,జనసేన పార్టీల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి ఈ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.తొలి విడుతగా 94 చోట్ల పోటీ చేసే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల పేర్లను చంద్రబాబు ప్రకటించారు పొత్తులో భాగంగా అసెంబ్లీ స్థానాలు,3 లోక్‌సభ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి,చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ హిందుపురం నుంచి, ఆయన అల్లుడు నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తారు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి పోటీ చేస్తారు.ఈ సీటు విషయంలోను,నందిగామ,జగ్గయ్యపేట టిక్కెట్ల విషయంలో కొంతసేపు జనసేన పట్టుబట్టిన చివరి టిడిపికే ఆ సీట్లు ఇవ్వడానికి జనసేన అంగీకరించిందంటున్నారు. పవన్ కల్యాణ్ >>2



# వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు మెరుగైన ఉపాధి

### సుస్థిర ఆదాయ లక్ష్యంతో 'జగనన్న జీవక్రాంతి' పథకం

### మహిళా రైతులకు పలు ప్రోత్సాహకాలు, రాయితీ సదుపాయాలు: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి24, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, వ్యవసాయంతో పాటు అనుబంధరంగాల్లో గ్రామీణ మహిళలకు కీలక భాగస్వామ్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే పాడిపరిశ్రమ, సన్నజీవులు, కోళ్లపెంపకం వంటి అంశాల్లో స్త్రీలకు ప్రభుత్వం అన్నిరకాలు చేయూతను అందిస్తోంది.ఈ చర్యలతో పాటు వ్యవసాయరంగంలో స్త్రీలకు అండగా నిలవాలనే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీచేసారు. ఆయా వ్యవసాయ అనుబంధ రంగాల గురించి రైతు భరోసా కేంద్రాల ద్వారా మహిళా రైతులకు సందేశాలు పంపారు. వ్యవసాయ ఆదారిత అనుబంధ రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం మరింత వృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ చేయూతను అందిస్తోందని సిఎం జగన్ తెలిపారు.

రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వపరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు, సిఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయ రంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈపథకాల అమలుకు సంబంధించి అధికారులకు అన్ని అంశాల్లో సూచనలు చేసామన్నారు. అధికారులద్వారా ఈ పథకాల ప్రయోజనాలను పొందాలన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా వ్యవసాయంతో పాటు అనుబంధరంగాలపైన దృష్టిపెట్టాలన్నారు. రైతు కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్ఠత పెరగాలంటే మన మహిళలు అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలన్నారు.వారు ఆర్థిక ంగా నిలద్రొక్కునేందుకు సం క్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు. ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుందన్నారు. అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనూహ్య లాభాలు పాల ఉత్పత్తిదారులు సాధిస్తున్నారని వివరించారు. పాల ఉత్పత్తి రంగంలో ఎపి మహిళలు గతప్రభుత్వ హయాంలోకన్నా రెట్టింపు ఆదాయాన్ని సాధిస్తున్నారన్నారు. మహిళలకు వ్యవసాయ అనుబంధంగా జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్లనుంచి 60 ఏళ్లవారికి లబ్ధి కల్పిస్తామన్నారు. మొత్తం మూడు విడతలుగా >>2

# గ్రూప్-2 పరీక్షకు భారీ ఏర్పాట్లు



శనివారం ఎపిపిఎస్సీ పరీక్షలపై సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి

### రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల ఏర్పాటు

### పర్యవేక్షణకు 24 మంది ఐఎఎస్ అధికారులు

### అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృత బందోబస్తు

**విజయవాడ, ఫిబ్రవరి24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 25వ తేది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఎపిపిఎస్సీ గ్రూపు-2 స్క్రీనింగ్ రాత పరీక్షలకు విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి వెల్లడించారు.ఈ అంశంపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాయలం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,ఎపిపిఎస్సీ తదితర అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం జరగనున్న గ్రూపు-2 ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్లు ఎస్పీలను ఆదేశించారు.జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు,ఎస్పీలను సీఎస్ ఆదేశించారు. జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశిస్తూ ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు సరఫరా వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయన్నారు.

ఉదయం 10.30గంటల నుంచి 1గంట వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు సజావుగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణకై 24మంది అఖిల భారత సర్వీసులు అధికారులు 450మంది రూట్ అధికారులు, 1330 మంది లైజనింగ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 24వేల 142మంది ఇన్విజిలేటర్లు, మరో 8500 ఇతర సిబ్బందిని ఆయా పరీక్షా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.విస్తృత బందోబస్తు చర్యల్లో భాగంగా 3971 మంది పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు పరీక్షా పత్రాలు,జవాబు పత్రాలు తదితర కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్దేశిత ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు వీలుగా 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.మొత్తం పరీక్షల తీరును ఎపీపీఎస్సీ నుండి 51 మంది అధికారులు పర్యవేక్షించనున్నారని తెలిపారు. ఎపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇప్పటికే అదే ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మరట్వాడా నుండి దక్షిణ తమిళనాడు వరకూ అంతర్గతంగా కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకూ తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆంధ్రలో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది. ఆదివారం ఉత్తర తెలంగాణతో సహా 14 జిల్లాల్లోను, సోమవారం దక్షిణ తెలంగాణలోని 8 జిల్లాల్లో వర్షం కురిసే వీలుందని వెల్లడించింది. తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, >>2

## కాపుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన పవన్

### - మంత్రి రోజా



**తిరువతిరూరల్, ఫిబ్రవరి24 ప్రభాత వార్త:** పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ, జనసేనకు కేటాయించిన సీట్లలోనే తెలిసిపోయింది పవర్ లేని స్టార్ పవన్ కల్యాణ్ అని రాష్ట్ర మంత్రి ఆర్కె రోజా వ్యంగ్యఅస్త్రాలు విసిరారు. చంద్రబాబు విసిరే కుక్క బిస్కెట్ల కోసం పవన్ కల్యాణ తోక ఊపుతూ జనసైనికులను నిండా మోసం చేసారని ఆరోపించారు. కాపుల ఆత్మగౌరవాన్ని తాకటు పెట్టిన ఘనత పవన్ కల్యాణ్‌కే దక్కుతుందన్నారు. శనివారం వేదాంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల జాబితాతోనే తెలుస్తోంది... వైఎస్సార్సీ 175/175 సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. రెండు పార్టీలలో పోటీచేసే అభ్యర్థుల జాబితా చూసాక, పవన్ కల్యాణ్ ఎందుకు పార్టీ పెట్టాడో కూడా అర్థం కావడం లేదని, మాకేకాదు జనసేన నాయకులకు, కార్యకర్తలకు ఏమీ అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవ చేసారు. నిన్నటివరకు పవర్ షేరింగ్, సీట్ షేరింగ్, ఓట్ షేరింగ్ అని ప్రగల్భాలు పలికాడని, తీరా చూస్తే పావలాశాతం కూడా సీట్లు తెచ్చుకోలేకపోయాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ మోసపూరిత మాటలకు జనసైనికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

2019లో ఓ సభలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తన పార్టీని తెలుగుదేశం ఎలా చూస్తోందో చెప్పుకొచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. సముద్రం ఎవరి కాళ్లు పట్టుకోదని...పర్వతం తలవంచదని పెద్దపెద్ద డైలాగులు కొట్టిన పవన్ కళ్యాణ్.. చంద్రబాబు వేసిన ముష్టికి ఎందుకు తలవంచారో జనసైనికులకు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్ పోటీ స్థానాలను ప్రకటించుకున్నారు గాని, పవన్ ఎక్కడి నుండి పోటీ చేస్తారో చెప్పలేదన్నారు. పవన్ పోటీ చేసే స్థానాన్ని చంద్రబాబు ఇంకా డిసైడ్ చేయలేదా అని వ్యంగ్యంగా మాట్లాడారు. 40 >>2



వనదేవతలను తీసుకెళుతన్న దృశ్యం

# వన దేవతలకు జన నీరాజనం

### 'అమ్మ'లను గమ్యస్థానాలకు తరలించే పండుగ

### మొక్కులు తీర్చి దీవెనలు పొందిన కోట్లాదిమంది భక్తులు

**మేడారం, ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించిన మహాజాతర పండుగ శనివారంతో దేవతల వనప్రవేశానికి పునాదిగా నిలిచింది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు దేవ, దేవతలను గమ్యస్థానాలకు చేర్చేందుకు రాత్రి 6 గంటలకు పూజార్లంతా పయనమై గద్దెలకు చేరుకున్నారు. ఇందులో భాగంగానే సమ్మక్కపూజారులు, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో ప్రధానపూజారిమునేందర్ ఇంట్లో >>2

## జాహ్నవి మృతి కేసు రివ్యూ కోరిన భారత్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** అమెరికాలో ఎపికి చెందిన జాహ్నవి కందుల మృతికి కారణమైన పోలీసు అధికారి కెవిన్ డవేపై నేరాభియోగాలు మోపడం లేదని అక్కడి అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని శనివారం సియాటెల్ భారత రాయబార కార్యాలయం కోరింది.జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం. తగిన పరిష్కారం కోసం ఈ కేసు గురించి స్థానిక అధికారులు, సియాటెల్ పోలీసుల వదనద గట్టిగా లేవనెత్తాం. సమీక్ష కోసం ప్రస్తుతం ఈ కేసులను సియాటెల్ అటార్నీ కార్యాలయానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం. ఈ విషయంలో సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం' అని సియాటెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

కర్నూలు జిల్లాకు చెందిన 23 ఏళ్ల కందుల జాహ్నవి 2023 జనవరిలో సియాటెల్‌లోని పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే. సాక్ష్యాధారాలు లేకపోవడంతో డవేపై అభియోగాలు మోపడంలేదని పేర్కొంటూ.. కింగ్ కౌంటీ ప్రాసీక్యూటింగ్ కార్యాలయం రెండు రోజుల క్రితం ప్రకటించింది. సీనియర్ అటార్నీలతో దీనిపై విచారణ జరిపిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది.

# 613 కోట్లతో 'అమృత్ భారత్'

### 34 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ: ద.మ. రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాబోయే అర్ధ శతాబ్దిలో, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా చేపట్టనున్న 554కిపైగా రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా, అత్యాధునిక సదుపాయాలను కల్పించే క్రమంతో పాటు మరో 1500 ఆర్‌ఓబి/ ఆర్‌యుబిలకు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 26 వర్చువల్ ద్వారా చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఆన్‌లైన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అమృత్ భారత స్టేషన్ పథకంలో భాగంగా, ఎపిలో రెండు దశల్లో రూ.982.9 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 49 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు.

తొలిదశలో ఇప్పటికే 369.60 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని వాటిలో కొన్నింటిని ప్రారంభించడంతోపాటు, తాజాగా రెండోదశలో మంజూరు చేసిన రూ.613. 30 కోట్ల రూపాయల వ్యయంతో అదనంగా చేపట్టనున్న మరో 34 రైల్వే స్టేషన్లలో ఆధునికరించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రెండో దశలో స్టేషన్లలో మంజూరుచేసిన నిధుల వివరాలు.. ఆదోని రూ.10.26 కోట్లు, అనంతపురం రూ.9.29 కోట్లు, అనపర్తి రూ.20.71, బాపట్ల రూ.17.13, చీరాల రూ.17.13, చిత్తూరు రూ.13.99, కంభం రూ.11.7, ధర్మవరం రూ.7.14, ద్రోణాచలం రూ.8.64, యలమంచిలి రూ.13.13, గిద్దలూరురూ.11.7, గుత్తి రూ.10.81, గుడివాడ రూ.17.13, గుణదలరూ.14,13, గుంటూరురూ. 15.8,కడప రూ.20.35, మాచెర్ల రూ.9.5, మచిలీపట్నం రూ.17.13, మదనపల్లె రూ.8.01, మంగళగిరి రూ.13.6, మంత్రాలయం రోడ్ రూ.3.58, మార్కాపురం రోడ్ రూ.11.6, నడికూడి రూ.11.3, నంద్యాల రూ.10.6, నరసరావుపేట రూ.11.3, పాకాల రూ.7.28, రాజమండ్రి రూ.214.00, రాజంపేట రూ.5.93, రాయనపాడు రూ.12.13, సామర్లకోట రూ.15.13, సత్తెనపల్లి రూ.11.3, శ్రీకాళహస్తి రూ.11.9, తాడిపత్రి రూ.7.68, విను >>2



శనివారం ముంబయిలో ఒక లోకల్ ట్రైన్‌లో ప్రయాణించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# ముంబయి లోకల్ ట్రైన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి, ఫిబ్రవరి 24:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ముంబయి లోకల్‌ట్రైన్‌లో ప్రయాణిస్తూ అందరినీ ఆశ్చర్య పరిచారు. ఆమె ఘట్‌కోపర్‌నుంచి కళ్యాణ్‌వరకూ ట్రైన్‌లోప్రయాణిస్తూ అందరితోముచ్చటించినట్లు ఆమె కార్యాలయం అధికారిక ఎక్స్‌లో ట్వీట్ చేసింది. అందులో ఆమె యువతతో ఉత్సా హంగా మాట్లాడుతూ సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రైల్వే సదుపాయాలు సేవలపై ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. రైళ్లలో రద్దీ, మౌలిక సదుపాయాల కల్పనపై చర్యలు తీసుకోవాలని వారు ఆమెను కోరారు. నిర్మలమ్మ ఈ విధంగా రైల్లో ప్రయాణించి ప్రజలతో ముచ్చటించడంపై అన్నివర్గాల ప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. రోజూ ఈ రైళ్లలో 60 లక్షలమంది ప్రయాణి స్తున్నారని, ప్రధానిమోడీ కూడా ఇలా రైళ్లలో ప్రయాణించి ప్రజలతో ముచ్చటిస్తుంటారు. గత ఏడాది ముంబయి మెట్రోలో కొత్తసేవలను ప్రారంభించిన అనంతరం మోడీ గుండావలి, మోగ్రా స్టేషన్లమధ్య మెట్రోలో ప్రయాణించారు. అప్పుడు ఆయనతోపాటు మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌లు కూడా ఉన్నారు.

# ఉపరితల ద్రోణి

>> వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని ప్రకటించింది. హైదరాబాద్‌లో రాత్రి సమయాల్లో తేలకపాటి వర్షం పడుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ అండ్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. అదే సమయంలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పెరిగే వీలుందని తెలిపింది. కాగా ఈ నెల 27వ తేదీ నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని పేర్కొంది.

# ‘అమృత్‌భారత్‌’

>>కొండ రూ.12.4 కోట్ల రూపాయల చొప్పున రెండో దశలో మొత్తం 34 రైల్వే స్టేషన్లను రూ.613.3 కోట్ల రూపాయలతో ఆధునికరించ నున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో 59, రాయలసీమలోని అన్నమయ్య, కడప, అనంతపురం, కర్నూలు, నారాయణపేట, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 24 ప్రాంతాల్లో ఆర్‌యుబిలను శంకుస్థాపన గావించడంతోఓపాటు, జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్య పౌర సంబంధాల అధికారి రాకేష్, పిఆర్‌ఓలు అనిల్‌కుమార్, రాజేష్, శ్రీనివాసులు, నాగరాజు, కరుణాకర్, ఆయా విభాగాల సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఉపాధి

>> జీవన క్రాంతి పథకాన్ని అమలు చేస్తారు. వ్యవసాయ అనుబంధరంగాలపై గత ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించాయన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యా యన్నారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసా మన్నారు. ఈ రోజు నెరవేర్చామన్నారు. అక్కచెల్లె మ్మలకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ, అమూల్, రిలయెన్స్ ఫీఅండ్‌జీ, హెచ్‌ఎల్‌ఎల్, అల్లానావంటి సంస్థలతో ఒప్పందం,ఆయా సంస్థల సహకారంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటు కల్పిస్తామన్నారు. ఆ విధంగా వారికి వ్యాపారంలో లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం సహకారమందిస్తోందన్నారు.గొర్రెలు,మేకల యూని ట్లల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు, బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.

అవి లబ్ధిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి ధృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి, చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు, కీలకంగా పశువులు, జీవాలకు టీకాలు వేయడం, ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సార్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సు రెన్స్)ను ఆర్బీకెల పరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో మేకలు, గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందు బాటులో ఉంటుందన్నారు.వ్యవసాయ అనుబంధ రంగా మరింత సృజనాత్మకతను సాధించే దిశలో మహిళలకు శిక్షణ అందిస్తామన్నారు. వ్యవసా యంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటు ంబాలకు అండగా ఉంటుందన్నారు.

కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటా యన్నారు.రైతన్నలకు అక్కచెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.ఈ విషయంలో మహిళలకు ప్రోత్సహం,ఆర్థికంగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుం దన్నారు. ఇప్పటి అమూల్,జగన్న పాలవెల్లువ ద్వారా వారి సగటు ఆదాయాన్ని ప్రభుత్వం వృద్ధి చేసిందన్నారు. అదే రీతిలో వ్యవసాయ అనుబంధరంగాలపై ఆధారపడ్డ మహిళల కోసం జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. మహిళ లకు మెరుగైన జీవనో పాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే ‘జగనన్న జీవక్రాంతి’పథకం ముఖ్య ఉద్దేశంమన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే ‘జగనన్న జీవక్రాంతి’పథకం ముఖ్యఉద్దేశం. వ్యవ సాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందన్నారు.

# తెలంగాణలో రైల్వే అభివృద్ధి పనులకు ప్రధాని మోడి శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయను న్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా 500పైగా అమృత్ భారత్ స్టేషన్‌లను ప్రారంభించను న్నారు. సోమవారం రాష్ట్రంలో రూ.621కోట్లు పనులకు శంకు స్థాపన చేయనున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో రూ.230కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న 15 అమృత్ భారత్ స్టేషన్లు, రూ.169కోట్లకు పైగా నిధులతో 17 రైల్వే ఫ్లైఓటర్లు, అండర్‌పాస్‌లు నిర్మించను న్నారు. అంతేకాకుండా రూ.221కోటతో పూర్తి చేసిన మరో 32 రైల్వే ఫ్లై ఓవర్, రైల్ అండర్ పాస్‌లను జాతికి అంకితంచేస్తారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టువిలువ రూ.621కోట్లు, రాష్ట్రంలో మొత్తం 40 అమృత్ భారత్ స్టేషన్లు పునరా వృద్ధికి రూ.224కోట్లు ఖర్చుచేస్తున్నారు. ఇందులో భాగంగానే రూ.894 అంచనా వ్యయంతో గత ఆగస్టు 21 అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధానికి భూమి పూజ చేసిన సంగతి తెలిసింది. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అమృత్ భారత్‌లో భాగంగా దక్షిణ మధ్యరైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఆర్ఓబి, ఆర్‌యుబి నిర్మాణానికి రూ.1853 కోట్లు కేటాయించారని జిఎం అరుణ్‌కుమార్ తెలిపారు.

## తాకట్టు పెట్టిన పవన్

>> ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్ర బాబు, కేంద్రంలో చక్రం తిప్పుతానని డప్పుకొట్టు కునే చంద్రబాబు, పవర్‌లేని పవర్‌స్టార్‌లు సి.యం. జగన్మోహన్‌రెడ్డి చూసి వణికిపోతు న్నారని ఏద్దేవ చేసారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో కలుసుకుని, ఎవరి చంకనెక్కాలో తెలియని గందరగోళంలో ఉన్నారన్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 483891
2nd Prize Rs.7000/- 79806
3rd Prize Rs.3500/-
04454 26802 41576 43374 47256
61491 71534 79330 81294 94264
4th Prize Rs.200/-
0205 2784 3427 3643 4345 4514 5485
5652 8644 9614
5th Prize Rs.100/-
1328 1451 1461 1596 1667 1914 2696
4620 4665 5673
6th Prize Rs.50/-
0113 1442 2772 3556 5629 7501 8780
0321 1551 2783 3801 5665 7875 8883
0405 1573 2804 3815 5699 8026 9023
0562 1776 2845 3852 5755 8062 9151
0619 1799 3011 4285 5885 8151 9177
0628 1800 3054 4287 5976 8217 9634
0723 1948 3133 4671 6043 8258 9636
0774 2060 3186 4723 6110 8420 9755
0819 2103 3261 4725 6568 8517 9817
0905 2323 3276 4750 6918 8571 9951
0963 2450 3312 5028 6931 8597
0989 2495 3379 5169 7166 8691
1193 2621 3409 5286 7330 8692
1359 2663 3411 5470 7418 8707
1393 2678 3488 5538 7434 8724

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 372780
2nd Prize Rs.7000/- 84619
3rd Prize Rs.3500/-
11551 22901 29314 42620 43137
51047 76186 77735 79783 85056
4th Prize Rs.200/-
0015 0258 1810 1846 1983 2058 2169
2732 5339 6200
5th Prize Rs.100/-
0924 1728 3511 3529 3760 4126 4794
8131 8911 9276
6th Prize Rs.50/-
0021 1608 3689 4802 6330 7067 8504
0200 1609 3820 4871 6336 7087 9088
0214 1757 3874 5124 6345 7125 9094
0536 1841 4045 5183 6398 7172 9337
0657 1952 4076 5259 6520 7246 9358
0777 2370 4206 5304 6523 7282 9532
0844 2432 4285 5349 6579 7341 9606
0929 2682 4458 5380 6705 7354 9746
0988 2784 4470 5576 6755 7548 9776
1080 2913 4502 5602 6799 7583 9976
1132 3285 4519 5668 6810 7654
1135 3334 4594 6022 6850 7827
1360 3354 4610 6101 6893 7872
1472 3487 4707 6192 6942 7910
1531 3586 4801 6213 6996 7955

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 961500
2nd Prize Rs.7000/- 27977
3rd Prize Rs.3500/-
00456 03668 06168 06351 43910
52235 65501 71191 87910 91342
4th Prize Rs.200/-
0463 0887 1161 3880 5583 6021 6270
7592 8040 8595
5th Prize Rs.100/-
0204 1392 2741 3830 3899 6449 7010
7935 8181 9962
6th Prize Rs.50/-
0093 1666 2905 4847 6489 7561 8973
0121 1692 3141 4866 6559 7871 9006
0245 1811 3157 4951 6668 7900 9120
0307 2061 3166 5047 6784 7909 9175
0385 2142 3774 5304 6835 7963 9309
0446 2295 3946 5697 6910 8237 9390
0567 2324 3966 5788 6955 8286 9536
0624 2411 4020 5868 7034 8309 9540
0681 2439 4330 5881 7240 8356 9619
1071 2592 4351 6017 7286 8357 9870
1127 2612 4376 6194 7316 8619
1278 2670 4677 6241 7330 8640
1558 2693 4767 6256 7351 8732
1608 2713 4805 6353 7471 8762
1637 2754 4815 6395 7557 8852

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 246225
2nd Prize Rs.7000/- 72850
3rd Prize Rs.3500/-
13788 15794 22965 26701 26939
37207 83106 91583 93817 99958
4th Prize Rs.200/-
3044 3363 3704 3873 3901 5171 5439
5890 8032 8703
5th Prize Rs.100/-
0174 3297 3414 3662 4573 5193 6174
6203 6532 9583
6th Prize Rs.50/-
0128 1939 3785 4929 6282 7557 8849
0585 1954 3925 5008 6382 7682 8997
0636 1994 4059 5014 6562 7689 9342
0652 2146 4169 5115 6649 7832 9362
0887 2211 4286 5202 6676 8104 9414
0917 2316 4304 5314 6713 8154 9470
0954 2322 4369 5534 6724 8279 9673
1058 2634 4419 5536 6867 8291 9822
1352 2799 4486 5664 7247 8329 9900
1432 2841 4506 6076 7254 8427 9904
1476 2849 4520 6150 7297 8548
1585 2921 4623 6154 7341 8580
1737 3082 4722 6210 7412 8707
1771 3422 4816 6214 7468 8714
1885 3647 4908 6262 7495 8770

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 121307
2nd Prize Rs.7000/- 34329
3rd Prize Rs.3500/-
14319 15079 20781 20991 23485
27205 34771 54889 92928 93314
4th Prize Rs.200/-
0457 0584 2172 2700 2912 3525 3651
3897 4478 4813
5th Prize Rs.100/-
1570 2182 3074 3276 4237 5168 6666
7389 8043 8998
6th Prize Rs.50/-
0214 1578 3062 4196 5975 7456 9000
0360 1673 3105 4648 6004 7612 9068
0388 1757 3264 4705 6046 7644 9198
0564 1937 3329 4722 6275 7664 9422
0646 2023 3364 4764 6387 7678 9457
0778 2054 3421 4827 6714 7782 9665
0855 2152 3427 4846 6737 8054 9798
0876 2181 3434 5122 6890 8078 9938
0990 2186 3493 5388 7031 8113 9969
0992 2448 3665 5492 7096 8280 9987
1024 2630 3672 5529 7146 8632
1194 2710 3744 5673 7171 8693
1233 2806 3789 5723 7238 8736
1434 2950 3871 5756 7245 8795
1499 3039 4135 5894 7333 8806

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 598262
2nd Prize Rs.7000/- 55542
3rd Prize Rs.3500/-
04140 28701 30596 36590 63700
63780 68771 69759 82492 97364
4th Prize Rs.200/-
1051 2727 4984 5673 6081 7371 8218
8607 8774 9684
5th Prize Rs.100/-
0198 0498 0588 1614 3588 4362 5429
7064 7077 8563
6th Prize Rs.50/-
0064 1055 2731 4923 6458 7755 9232
0069 1091 2950 5036 6462 7916 9251
0180 1103 3190 5147 6681 7946 9289
0202 1127 3392 5187 6728 8108 9334
0235 1435 3835 5196 6935 8370 9358
0322 1520 3878 5268 6940 8493 9546
0523 1639 3900 5292 7006 8501 9633
0537 1698 3929 5308 7138 8530 9885
0591 1842 4183 5312 7153 8583 9906
0695 2191 4398 5352 7226 8603 9976
0710 2219 4443 5482 7260 8727
0801 2286 4452 5974 7285 8735
0862 2349 4651 6204 7464 8741
0879 2656 4693 6323 7586 8927
0892 2709 4766 6348 7619 9116

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 658223
2nd Prize Rs.7000/- 97104
3rd Prize Rs.3500/-
04645 10048 53447 58182 58740
67067 71238 75084 81072 85205
4th Prize Rs.200/-
1015 2040 2376 2800 3479 7509 7990
7994 8073 9003
5th Prize Rs.100/-
0135 1252 3644 5445 5615 6418 7339
7525 7552 7809
6th Prize Rs.50/-
0228 1882 3272 4930 6379 7226 8472
0230 1930 3421 4952 6428 7255 8481
0260 1935 3452 5003 6429 7383 8835
0358 1969 3740 5058 6442 7627 8965
0876 2365 3931 5351 6490 7681 9096
0926 2463 4099 5677 6493 7699 9166
1001 2528 4171 5801 6512 7728 9197
1291 2545 4188 6009 6658 7748 9304
1294 2560 4323 6035 6680 7754 9538
1300 2714 4527 6071 6717 7827 9579
1379 2720 4557 6212 6743 7917
1548 2807 4624 6278 6760 8000
1551 2832 4705 6280 7005 8055
1592 3238 4765 6317 7150 8071
1859 3249 4872 6376 7172 8303

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 824892
2nd Prize Rs.7000/- 48892
3rd Prize Rs.3500/-
13684 21515 29091 34056 49838
53762 54619 63774 76932 87600
4th Prize Rs.200/-
1337 1709 3595 4464 4587 5940 6602
6924 7036 8824
5th Prize Rs.100/-
0279 1193 1424 1702 1764 3846 5032
6743 7733 7853
6th Prize Rs.50/-
0065 2000 3317 4396 6254 7240 9169
0094 2299 3378 4601 6277 7301 9273
0172 2371 3424 4750 6334 7407 9596
0188 2382 3488 4790 6357 7438 9683
0551 2453 3700 4865 6544 7705 9732
0613 2498 3731 5129 6572 7779 9772
0851 2525 3767 5225 6587 7900 9795
0876 2714 3808 5488 6604 7919 9836
0977 2785 3868 5492 6701 8261 9844
1024 2839 3889 5541 6769 8518 9921
1079 3053 3916 5730 6782 8583
1146 3110 3976 5850 6922 8681
1310 3185 4030 6001 6952 8962
1419 3309 4275 6022 7089 9029
1990 3314 4366 6118 7138 9111

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 739404
2nd Prize Rs.7000/- 32492
3rd Prize Rs.3500/-
14715 15644 17446 20544 27138
39974 60727 61654 66899 94431
4th Prize Rs.200/-
0911 1170 1764 3614 5360 6909 8144
8698 9493 9677
5th Prize Rs.100/-
3645 3738 4457 4978 4997 5668 5734
6045 6939 8720
6th Prize Rs.50/-
0135 2088 3982 4885 5666 7971 9476
0212 2364 4202 4890 5672 8066 9550
0989 2543 4270 4929 5696 8083 9656
1096 2552 4318 4960 5742 8111 9661
1161 2750 4352 5107 5874 8123 9795
1234 2796 4360 5178 5969 8223 9802
1359 3001 4374 5215 6075 8359 9833
1429 3355 4384 5251 6335 8400 9876
1490 3611 4518 5373 6541 8669 9877
1608 3615 4537 5421 6597 8712 9931
1720 3681 4563 5460 7144 8715
1833 3700 4590 5482 7370 8812
1910 3755 4610 5533 7373 8918
2004 3832 4643 5577 7405 8956
2014 3948 4860 5607 7881 9263

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 835364
2nd Prize Rs.7000/- 46655
3rd Prize Rs.3500/-
08755 41346 43365 50810 53295
54084 79652 81250 92495 94185
4th Prize Rs.200/-
0676 0762 1652 1737 2486 3629 3630
5757 6162 9521
5th Prize Rs.100/-
0179 0614 0722 1471 2945 4157 5635
5735 6460 9126
6th Prize Rs.50/-
0066 1962 3500 4931 6303 7228 8463
0253 2029 3755 4999 6443 7231 8648
0269 2078 3820 5140 6615 7254 8782
0288 2267 3856 5316 6658 7267 8825
0324 2290 3885 5344 6660 7280 8923
0380 2359 3932 5406 6701 7422 9264
0554 2618 4051 5511 6728 7536 9509
0838 2806 4199 5652 6861 7711 9542
1050 2887 4226 5654 6870 7722 9796
1218 2914 4271 5704 6970 7801 9889
1648 2942 4308 5884 7077 8161
1681 3104 4366 5916 7101 8202
1838 3223 4663 5933 7132 8215
1878 3243 4692 5944 7152 8365
1930 3274 4834 6127 7227 8367

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 192425
2nd Prize Rs.7000/- 79775
3rd Prize Rs.3500/-
13632 13980 24226 35626 46519
57350 68393 68710 68851 81521
4th Prize Rs.200/-
0674 2337 2575 5086 5581 5676 6586
6841 6930 6998
5th Prize Rs.100/-
0305 1514 2386 3613 4475 4536 5477
5755 6949 8930
6th Prize Rs.50/-
0055 1870 3325 4644 5555 7232 8508
0309 1908 3561 4648 5769 7469 8834
0347 2260 3619 4653 5781 7486 9232
0366 2400 3663 4809 5963 7495 9240
0827 2418 3667 4819 6044 7497 9276
0924 2445 3740 4825 6053 7538 9369
0979 2636 3895 5040 6315 7551 9670
1159 2698 3969 5198 6319 7610 9854
1172 2702 4041 5310 6393 7753 9876
1334 2827 4070 5334 6505 8009 9901
1474 2863 4112 5343 6775 8032
1485 2915 4217 5432 6802 8109
1512 3058 4243 5445 7027 8340
1709 3117 4412 5495 7067 8406
1815 3162 4462 5546 7213 8455

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 434923
2nd Prize Rs.7000/- 67219
3rd Prize Rs.3500/-
12548 23587 34140 45150 56873
67645 78639 89137 89801 91960
4th Prize Rs.200/-
1345 2505 3502 3853 4267 5128 5541
8992 9019 9700
5th Prize Rs.100/-
4678 4886 5570 5682 6013 6049 7056
7617 8076 8511
6th Prize Rs.50/-
0168 1289 2869 4196 5839 7647 8630
0240 1321 3028 4226 5943 7669 8644
0318 1462 3171 4241 6237 7671 9117
0322 1465 3185 4297 6723 7688 9123
0481 1638 3246 4309 6860 7732 9428
0491 1655 3281 4470 6874 8278 9477
0570 1785 3294 4746 6910 8296 9796
0629 1831 3303 4804 7003 8316 9850
0776 2242 3402 4827 7141 8322 9932
0798 2314 3474 5082 7169 8346 9948
0808 2475 3475 5161 7305 8379
1039 2476 3510 5322 7336 8405
1164 2568 3754 5466 7466 8444
1215 2678 3802 5565 7499 8455
1264 2797 4105 5722 7636 8517



శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో పవన్, నాదెండ్ల, అచ్చెన్నాయుడు, యనమల తదితరులు

# ఉమ్మడి అభ్యర్థులు రెడీ

>> ప్రస్తుతానికి జనసేన నుంచి తొలి జాబితాలో అయిదుగురి అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించారు.ఉమ్మడి జాబితాల విడుదల సందర్భంగా టిడిపి నేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం,భావి తరాల భవిష్యత్తు కోసమే జనసేనతో పొత్తు నిర్ణయం అన్నారు. తమ పొత్తు కుదిరిన రోజే వైఎస్సార్సీ పార్టీ కాడి వదిలేసేందన్నారు. భారతీయ జనతా పార్టీ కలిసివస్తే తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. తాము ఈ రోజు ప్రకటించిన ఉమ్మడి అభ్యర్థుల జాబితాను గమనిస్తే జనసేన అభ్యర్థులంతా విద్యావంతులేనన్నారు. టిడిపి, జనసేన జాబితాలో మొత్తం 19మంది మహిళలకు అవకాశం కల్పించామన్నారు.అభ్యర్థుల్లో 45 ఏళ్లలోపు వారు 24 మంది ఉండగా 60 ఏళ్లలోపు వారు 55 మంది,70 ఏళ్లలోపు వారు 20 మంది ఉన్నారన్నారు

**తెలుగుదేశం పార్టీ తొలి జాబితా అభ్యర్థులు వీరే**

ఇచ్ఛాపురం- బెందాళం అశోక్, టెక్కలి-అచ్చెన్నాయుడు, అముదాలవలస- కూనరవికుమార్, రాజాం-కోండ్రు మురళీ,కురుపాం-తోయ్యక జగదీశ్వరి, పార్వతీపురం-విజయ్‌బోనెల,సాలూరు-గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి -ఆర్ఎస్‌వీకేకు రంగారావు(బేబి నాయన) , గజపతినగరం-కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం-అదితి గజపతిరాజు, విశాఖ ఈస్ట్- వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ వెస్ట్ - పిజివిఆర్ నాయడు,అరకు-సియ్యారి దొన్నుదొర, పాయకరావుపేట-వంగలపూడి అనిత, నర్సీపట్నం- చింతకాయల అయ్యన్న పాత్రుడు,తుని-యనమల దివ్య,పెద్దాపురం-నిమ్మకాయల చిన రాజప్ప, ముమ్మిడివరం-దాట్ల సుబ్బరాజు,పి,గన్నరం- రాజేశ్‌కుమార్, కొత్తపేట-బండారు సత్యానందరావు, మండపేట-జోగేశ్వరరావు, రాజమండ్రి సిటీ-ఆదిరెడ్డివాసు, జగ్గంపేట-జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రు), ఆచంట-పితాని సత్యనారాయణ, పాలకొల్లు- నిమ్మల రామానాయుడు, ఉండి-మంతెన రామరాజు, తణుకు-అరిమిల్లి రాధాకృష్ణ, చింతలపూడి-సోంగరోషన్, నూజివీడు- కొలసు పార్ధసారథి, గన్నవరం-యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ-వెనిగండ్ల రాము,పెడన-కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్టణం-కొల్లు రవీంద్ర, పామర్రు-వర్ల కుమార రాజ, విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహనరావు, నందిగామ- తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట-శ్రీరామ్‌రాజగోపాల్(తాతయ్య),తాడికొండ - తెనాలి శ్రవణ్‌కుమార్,మంగళగిరి-నారా లోకేష్, పొన్నూరు-దూళిపాళ్ళ నరేంద్ర, మేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు,రేపల్లె - అనగాని సత్యప్రసాద్, బాపట్ల - వి.నరేంద్రవర్మ, ప్రత్తిపాడు(ఎస్సీ)-బూర్ల రామాంజినేయులు,చిలకలూరిపేట-పత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి-కన్నా లక్ష్మినారాయణ, వినుకొండ-జివి ఆంజనేయులు,మాచర్ల-జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యర్రగొండపాలెం(ఎస్సీ)-గూడూరి ఎరిక్సన్‌బాబు, పర్చూరు- ఏలూరి సాంబశివరావు, అద్దంకి-గొట్టిపాటి రవికుమార్,సంతనూతలపాడు(ఎస్సీ)- బొమ్మాజీ నిరంజన్ విజయకుమార్,ఒంగోలు-దామచర్ల జనార్ధన రావు, కొండపి-డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి-ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కావలి-కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు సిటీ- పి.నారాయణ, నెల్లూరు రూరల్-కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గుదూరు(ఎస్సీ)- పాశం సునీల్‌కుమార్, సూళ్లూరుపూట (ఎస్సీ)-నెలవేల విజయశ్రీ, ఉదయగిరి-కాకర్ల సురేష్, కడప -మాధవిరెడ్డి, రాయచోటి-మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పులివెందుల-మారెడ్డి రవీంద్రనాధ్‌రెడ్డి,మైదుకూరు-పుట్టా సుధాకర్ యాదవ్, ఆళ్ళగడ్డ-భూమా అఖిలప్రియ, కర్నూలు- టిజి భరత్, పాణ్యం-గౌరు చరితారెడ్డి, నంద్యాల-ఎన్ఎండీ ఫరూక్, బనగాలపల్లి- బిసి జనార్దనరెడ్డి, డోన్-కోట్ల సూర్యప్రకాశరెడ్డి, పత్తికొండ- కెఇ శ్యాంబాబు,కోడుమూరు-బొగ్గుల దస్తగిరి,రాయదుర్గం-కాలువ శ్రీనివాసులు,ఉరవకొండ-పయ్యావుల కేశవ్, తాడిపత్రి- జెసి అస్మిత్‌రెడ్డి,శింగనమల(ఎస్సీ)-బండారు శ్రావణిశ్రీ, కల్యాణ్‌దుర్గం-అమిలినేని సురేంద్ర బాబు, రాప్తాడు - పరిటాల సునీత, మడకశిర(ఎస్సీ)- ఎంఈ సునీల్‌కుమార్, హిందుపురం-నందమూరి బాలకృష్ణ, పెనుకొండ-సవిత, తంబళ్ళపల్లె-జయచంద్రారెడ్డి,పీలేరు-నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, నగరి - గాలి భానుప్రకాశ్, గంగాధరనెల్లూరు(ఎస్సీ)-డాక్టర్ వివిఎం థామస్, చిత్తూరు-గురజాల జగన్‌మోహన్, పలమనేరు-ఎస్.అమరనాధ్‌రెడ్డి, కుప్పం-నారా చంద్రబాబునాయుడులు టిడిపి అభ్యర్ధులుగా పోటీ చేస్తారు.,

**జనసేనపార్టీ అసెంబ్లీ తొలిజాబితా అభ్యర్థులు వీరే ,**

నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, రాజానగరం నుంచి బత్తుల రామకృష్ణ,కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్‌లు జెఎస్పీ అభ్యర్థులుగా రంగంలో ఉంటారు,ఈ జాబితా విడుదల సందర్భంగా పవన్ కల్యాణ్ ఉద్వేగంగా మాట్లాడుతూ మనం ఒక లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.ఎన్ని సీట్లల్లో పోటీ చేస్తున్నామో కాదు,ఎన్నింటిలో మనం అనుహ్య విజయాలను సాధించాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు.

# జన నీరాజనం

>> ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆడబిడ్డలు మొక్కులు చెల్లించారు. డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అక్కడి నుండి గుడికి బయలుదేరి వెళ్ళారు. సమ్మక్క గుడిలో పూజారులు, గ్రామపెద్దలు సమ్మక్క దేవతకు ఇష్టానుసారంగా మొక్కులు సమర్పించారు. మహాజాతర పండుగ సందర్భంగా ఏమైనా పొరపాట్లు జరిగేదుంటే క్షమించమని వేడుకున్నారు. అక్కడి నుండి బయలుదేరి గద్దెలకు చేరుకున్నారు. పోలీసులు రూప్ పార్టీ బందోబస్తు నడుమ గద్దెలకు వెళ్లారు. మహాజాతర పండుగ సందర్భంగా చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవతను కుంకుమ భరణి రూపంలో గద్దెలపై ప్రతిష్ట చేశారు. అదే కుంకుమ భరణిని వన ప్రవేశం సందర్భంగా దేవుని కుండలను గద్దెలపై ఉంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని చిలకలగుట్టకు పయనమయ్యారు. కిలో మీటర్ దూరంలో ఉన్న చిలకలగుట్టకు చేరుకుని యధాస్థానంలో ఉన్న కుంకుమభరణిని ఉంచుతారు. రాత్రి 9 నుండి 10 గంటల నడుమ పూజారులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళొచ్చే రెండేండ్లకు ఒకసారి జరిగే మహాజాతర పండుగకు వచ్చి దర్శిస్తామని మొక్కులు సమర్పించారు. అక్కడి నుండి బయలుదేరి గమ్యస్థానాలకు చేరుతారు. దేవతలను గమ్యస్థానాలకు తరలించే క్రమంలో పగిడిద్దరాజు (సమ్మక్కభర్త)ను పెనక వంశస్తులైన పూజారులు పగిడిద్దరాజును తీసుకుని డోలు వాయిద్యాలతో గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం చేరుకున్నారు. శనివారం రాత్రికి అక్కడ విడిది చేసి మరుసటి రోజైన ఆదివారం నాడు అక్కడి నుండి కదిలి లింగాల, గుండాల మీదుగా పూనుగొండ్లకు చేరుకుంటారు. పగిడిద్దరాజు ఆలయంలో ప్రతిష్ట చేసి మొక్కులు సమర్పించారు. అదేవిధంగా గద్దెలపై ప్రతిష్ట కాబడిన గోవిందరాజును కాక వంశస్తులైన పూజారులు తీసుకుని ఊరట్టం మీదుగా అర్ధరాత్రి సమయంలో కొండాయికు చేరుకున్నారు. పూజలు నిర్వహించి మరుసటి రోజు ఆదివారం పండుగ చేస్తారు. ఈ క్రమంలో సమ్మక్క కూతురు అయిన సారలమ్మను కాక వంశస్తులైన పూజారులు గద్దెలపై నుండి ప్రధాన పూజారులు అయిన కాక సారయ్య, కాక శ్యాం, కాక కిరణ్ డోలువాయిద్యాలతో కదిలించి కన్నెపెల్లికి చేరుకున్నారు. ఈ విధంగా నలుగురు దేవతలు క్రమాధిక్రమంలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. లక్షలాది మంది భక్తులు చివరి రోజు అయిన శనివారం రోజు రాత్రి వరకు దేవతలంతా వన ప్రవేశం చేసే వరకు వేచి ఉన్నారు. దేవతలు పయనమై వెళ్ళే క్రమంలో గద్దెల ముందట దేవతల దీవెనలను పొందారు. రెండేండ్లకు ఒకసారి జరిగే జాతరకు మళ్ళీ వస్తామని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తహసిల్దార్ తోట రవీందర్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన ‘సిద్ధ’మైతే.. మాది యుద్ధం

## రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే 24 సీట్లలో పోటీ: పవన్

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేసేకంటే తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ముందుకెళ్తున్నామని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. శనివారం 99 మందితో టిడిపి-జనసేన అభ్యర్థుల తొలి జాబితా ప్రకటన సమావేశంలో పవన్ మాట్లా డారు. రాష్ట్రాన్ని దారిలో పెట్టటమే లక్ష్యమని, పార్టీ, వ్యక్తి ప్రయోజనాలు దాటి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్నామని అన్నారు.. 2019 నుంచి మనం అరాచక పాలనలో నలుగుతున్నామని, ఇలాంటి సమ యంలో బాధ్యతతో ఆలోచించామని తెలిపారు.. కొందరు 45కావాలి, 75కావాలన్నారని, వారితో అపుడే చెప్పానని, 2019లో 10 స్థానాలన్నా గెలిచి ఉంటే నేడు ఎక్కువస్థానాలు అడగటానికి అవకాశం ఉండేదని, అందుకే తక్కువ స్థానాల్లో గట్టి పోటీ ఇవ్వాలని 24 స్థానాల్లో పోటీచేస్తున్నా మని పవన్ తెలిపారు. జనసేనకు కేటాయించిన 24 స్థానాలే కనబడుతున్నాయని తెలిపారు.. కానీ 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేస్తే 21 స్థానాలు జనసేనలో భాగమవుతాయని తెలి పారు.. పార్లమెంట్ స్థానాల పరిధిని కలుపుకుంటే 40 స్థానాల్లో పోటీచేస్తున్నట్టే లెక్క అని అన్నారు.. టిడిపి-జనసేన పొత్తు బలంగా ఉండాలని బిజెపిని దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు.. నాయకులందరూ వ్యక్తిప్రయోజ నాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాగానే త్యాగాలు చేసినవారికి ప్రతిభను బట్టి ప్రతిఫలం భవిష్యత్తులో ఉంటుందన్నారు. జనసైనికులు, వీరమహిళలు మన ఓటు టిడిపికి వెళ్లటం ఎంతముఖ్యమో. టిడిపి ఓటు జన సేనకు వెళ్లటమూ అంతే ముఖ్యం అన్నారు. తప్పకుండా టిడిపికి జనసేన ఓటు బదిలీ అవ్వా లన్నారు. రాష్ట్రం అద్భుతంగా ఉంటుందన్నారు.. పొరపత్యాలు రాకూడదని, వైఎస్సార్సీ పన్నా గాలు సృష్టిస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని అన్నార.. ఆయన సిద్ధం అంటున్నారు.. మేము యుద్ధం చేస్తాం.మనం గెలుస్తున్నాం.. మన ప్రభుత్వం రాబోతోంది..అని పవన్‌కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 25-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.8.37, పుబ్బ తె.1.23
వ.ఉ.7.21-9.09
దు.సా.4.42-5.29, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.30
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**వృషభం:** రాజకీయ పలుకుబడి పెంపొందించుకోగలుగుతారు. మీ మాటలకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** విదేశీ సంబంధిత అవకాశాలు మీ రక్తసంబంధీకులకు కలిసి వస్తాయి. ధనలాభం.

**కర్కాటకం:** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు.

**సింహం:** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**కన్య:** సహోదర, సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**తుల:** ప్రముఖుల యొక్క అండదండలతో అతికీలకమైన వ్యవహారాలను చక్కబరచుకోగలుగుతారు.

**వృశ్చికం:** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. ప్రత్యర్థివర్గంపైన విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులను పెడతారు. అనారోగ్య సూచన.

**కుంభం:** రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు. దైవానుగ్రహం రక్షిస్తున్నట్లు భావిస్తారు.

**మీనం:** గౌరవప్రదమైన స్థానంలోని వారితోటి సత్సంబంధాలు మరింతగా బలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# టిటిడి క్యాలండర్‌లో ఇక తిరుపతి పుట్టినరోజు వేడుక

## గోవిందనామస్మరణలతో పులకించిన తిరునగరి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజాచార్యుల దివ్యహస్తాలతో ప్రారంభించబడిన తిరుపతినగరం 894 సంవత్సరాలు పూర్తిచేసుకుందని, ఇకపై ప్రతి ఏటా ఫిబ్రవరి 24 తిరుపతి ఆవిర్భావ వేడుకలు జరుపుకునేలా టిటిడి క్యాలండర్‌లో భాగం చేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. తిరుపతి ఆవిర్భావ వేడుకను ప్రతి ఏడాది ఇదే రోజు సాంప్రదాయంగా, ఆచారంగా మారడానికి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికీ శతసహస్రవందనాలు అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా తిరుపతి ప్రజలందరూ కూడా వేనోళ్ళస్వాగతించారు. శనివారం ఉదయం తిరుపతి ఆవిర్భావ వేడుకలు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి శోభాయాత్రగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి టిటిడి పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్



భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి. తిరుపతినగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుపతి ప్రజలు, కళాకారులు,సంగీత కళాశాల విద్యార్థులు భారీగా తరలివచ్చారు. తిరుపతి అభివృద్ధికి టిటిడి సంపూర్ణసహకారం అందిస్తుందని తెలిపారు. తిరుమల తరహాలో తిరుపతి సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచం నలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు తిరుపతిమీదుగా రావడం జరుగుతుందని, తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిచేస్తున్నామన్నారు. తిరుపతి ఆవిర్భావ వేడుకలతో నగరం శనివారం వేళ గోవిందనామాలతో పులకించింది. ఆధ్యాత్మిక శోభాయాత్ర అలరించింది. ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి ఛైర్మన్ భూమన, టిటిడి ఇఒ ధర్మారెడ్డి తదితరులు శోభాయాత్రను ప్రారంభించారు. గోవిందనామ సంకీర్తనలు, భజనలు చేస్తూ తిరుపతిప్రజలు భక్తిప్రపత్తులు చాటారు. ఇటు చెక్కభజనలు, కోలాటాలతో కళాబృందాలు లయబద్ధంగా ఆడుతూ పాడుతూ ముందువరుసలో కదిలాయి. పౌరాణిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. వేదపండి తులు వేదమంత్రోచ్చరణల మధ్య భక్తిచైతన్య యాత్ర సాగింది.

భక్తులు కూడా బిందెలతో పసుపునీళ్ళుపోసి ముగ్గులేసి భక్తిపూర్వకంగా స్వాగతించారు. తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తిరుపతి నగరపాలకసంస్థ కూడా తనవంతుగా భాగస్వామంతో సహకారం అందించింది.

# తిరుమల సమాచారం

## వేడుకగా గరుడాద్రివాసుని గరుడవాహన సేవ



**తిరుమల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం, పౌర్ణమివేళ శనివారం రాత్రి గరుడాద్రివాసుడు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తి మలయప్పస్వామి తనకెంతో ప్రీతి పాత్రమైన గరుడ్మంతునిపై ఆలయ మాఢ వీధుల్లో ఊరేగారు. 108 దివ్యదేశాలలో అత్యంత విశిష్టమైనది శ్రీవారి గరుడసేవ, శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగి సిన తరువాత స్వామివారు వాహనమం డపంవద్ద గరుడునిపై అధిరోహించి స్వామి వారు భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు.





## వెంకన్న ఆశీస్సులందుకున్న న్యాయమూర్తులు

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జికె మహేశ్వరి, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి డి. నాగార్జున్ కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన వీరికి ఆలయఅర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ వెంకటేశ్వరన్ శనివారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయంలోనికి చేరుకున్న ఈయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వ చనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గోవిందుని దర్శనంతో మనసు ప్రశాం తంగా ఉందన్నారు.

## టిటిడిపై రమణదీక్షితులు వివాదాస్పదవ్యాఖ్యలు

### ఖండించిన అహోబిలం మఠాధిపతి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిచెందిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యకైంకర్యాలు ఆగమోక్తంగా జరపడం లేదని, స్వామివారికి నైవేద్యం సక్రమంగా సమర్పించడంలేదని, పలు రకాల ఆరోపణలు చేసిన మాజీ ఆలయ ప్రధాన అర్చకులు ఏవి రమణదీక్షితుల వ్యాఖ్యలను అహోబిలంమఠం ఖండించింది. తిరుమల ఆలయం ఒకపవిత్రమైన పుణ్యక్షేత్రమని, కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయంలో వైఖానస ఆగమోక్తంగానే నేటికీ నిత్య కైంకర్యాలు జరుగుతున్నాయన్నారు. గతంలో తాను తిరుమల సందర్శించి ఆలయంలోని స్వామివారిని దర్శించుకోవడం చక్కగా జరిగిందన్నారు. భక్తులకు టిటిడి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, భక్తుల సేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మరింతగా పాలన సాగిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మాజీ ప్రధానఅర్చకులు రమణదీక్షితులు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని, ఆయన వెంటనే టిటిడికి, భక్తులకు క్షమాపణలు చెప్పాలని అహోబిలం మఠ తరపున శ్రీకార్యం డాక్టర్ ఎస్.పద్మనాభా చారియార్ డిమాండ్ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులుగా పనిచేసిన రమణదీక్షితులు ఇలా అబద్దాలు ప్రచారం చేయడం, భక్తుల్లో విశ్వాసాన్ని కోల్పోతారన్నారు.

# పవన్‌కు ఎందుకు ఇంతటి దయనీయ స్థితి: సజ్జల

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ–జనసేన కూటమి తొలి జాబితాను గమనిస్తే పవన్ కల్యాణ్ ఎందుకు ఇంతటి దయనీయ స్థితిలో ఉన్నారన్న విషయం అర్థమవుతుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు వ్యాఖ్యానించారు. 24 స్థానాలతో పవన్ వైకాంగ్రెస్‌పార్టీపై యుద్ధం చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ కనీసం ఆ 24 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేని స్థితిలో ఆయన ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి రెండు చోట్ల ఓడిపోయిన పవన్‌కు ఈ సారి కనీసం తాను పోటీ చేసే స్థానంపై కూడా స్పష్టత లేదన్నారు. మిగిలిన స్థానాల్లో కుడా టీడీపీ అభ్యర్థులే ఉంటారని పవన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్ష పదవి తీసుకుంటే బాగుంటుందని ఎద్దేవా



చేసారు. పవన్‌ను అభిమానించే వాళ్ళు ఇకనైనా ఆలోచించాలన్నారు. చంద్రబాబుకు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడన్నారు. ఇటీవలి వరకు ఎన్నో మాటలు చెప్పిన పవన్ ఇప్పుడు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడు, జనసేన అభ్యర్థులను కుడా చంద్రబాబే నిర్ణయిస్తారా ? ఓ రాజకీయ పార్టీని నడిపే లక్షణాలు పవన్ కల్యాణ్‌కు లేవని స్పష్టంగా తెలిసిపోయిందన్నారు. ఎవరు ఎన్ని సీట్లలో ఎక్కడ పోటీ చేసినా వైకాంగ్రెస్ పార్టీకి వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది తిరిగి అధికారం చేపట్టేది తమ పార్టీనే అన్నారు. టీడీపీ, జనసేన అయిదేళ్ళ నుంచి నేరుగా పొత్తులో ఉన్నాయన్నారు. ఆ రెండు పార్టీలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ పడి గెలిచామన్నారు. ఇప్పుడు ఆ పార్టీ పొత్తులో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడం మాకు పెద్ద ఆశ్చర్యం కాదన్నారు. చంద్రబాబు పొత్తుతో మా పార్టీ కాడిపాడేసిందని వ్యాఖ్యానించడం చూస్తుంటే ఆయన తెలివితేటలు చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. చంద్రబాబు బిల్డప్‌లు మానుకోవాలని హితవు చెప్పారు.

# మొదటి జాబితాకే కంపించిన తాడేపల్లి ప్యాలెస్

## వైఎస్సార్సీకి మైండ్ బ్లాంక్ తప్పదు: టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు బోండా ఉమా వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు గానూ టిడిపి–జనసేన 118 స్థానాలు ఒకేసారి ప్రకటంచిందని, అంతా సాఫీగా జరిగిందని, వైకాపా మాదిరి ఎలా కుదుపులేమీ లేవని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 80 సీట్లు ప్రకటించానికే వైకాపా కల్లోలమైందన్నారు. అనేకమంది ఎంపిలు, ఎమ్మెల్యేలు వైకాపా నుంచి జారిపోయారన్నారు. జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నారన్నారు. టిడిపి–జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైకాపా అగ్రనేతలకు ప్యాంట్లు తడిసిపోయాయని అన్నారు.. దీంతో సజ్జల తెరమీదకు వచ్చి అవాకులు, చవాకులు పేలారన్నారు. పవన్ కళ్యాణ్ సీటు ప్రకటించలేదన్న సజ్జల, జగన్‌రెడ్డి ఏ సీటు నుంచి పోటీ చేస్తారో ఇంకా ఎందుకు ప్రకటించలేదో ముందు చెప్పాలన్నారు. మా పొత్తులు, మా సీట్ల గురించి ఓవర్‌గా రియాక్ట్ అవుతున్నారంటే, మీరు భయపడుతున్నట్టే కదా? అని అన్నారు..ఎగిరెగిరిపడుతున్న అంబటికి అసలు సీటు ఉందోలేదో చెప్పాలన్నారు. ఆయన సీటుకే గ్యారెంటీ లేదని, మళ్లీ టిడిపి–జనసేన పొత్తుపై మాట్లాడతారా? అని అన్నారు.. జగన్‌ను నమ్మి ఎక్కువ నోరు పారేసుకోవద్దన్నారు.. తానుచేసిన తప్పులకు బదిలీలు అని ఇప్పటికే 77 మందిని బలిచేశారన్నారు.. మళ్లీ మళ్లీ మారుస్తు న్నారని, రాబోయే ఎన్నికల్లో టిడిపి–జనసేన ఘన విజయం సాధించి జగన్ దోపిడీ పాలనకు, ప్రజా పీడనకు స్వస్తిపలకటం ఖాయం అని అన్నారు.

# టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైఎస్సార్సీకి వణుకు

## ఒక్కస్థానంలో అభ్యర్థిని ప్రకటించుకోలేని వైకాపా దుస్థితి

## అంబటి, రోజా, అమర్నాథ్‌లకు సీట్లున్నాయా?

## వైకాపా కార్యాలయాలు అద్దెకిచ్చుకోవటమే

## మీడియా సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ధ్వజం



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి–జనసేన పార్టీల అధినేతలచే ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదలతో ఏకంగా తాడేపల్లి ప్యాలెస్ కిందే భూకంపం వచ్చిందని, రాష్ట్రంలో ఎండలు పెరిగినప్పటికీ తాడేపల్లి కొంపలో మాత్రం ఎన్నికూలర్లు వేసినా అక్కడున్న నాయకులకుచెమటలు ఆగటం లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం–జనసేన పొత్తు ప్రకటించింది మొదలు, నేటి అభ్యరుథల ప్రకటన వరకు జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నేతలు ఎందుకంతగా మితిమీరి స్పందిస్తున్నారో తెలియ టం లేదన్నారు. టిడిపి–జనసేన కలిసే పోటీచే స్తాయని తొలినుంచీ చెబుతూనే ఉన్నామన్నారు. ఇరుపార్టీలు పొత్తుకు సిద్ధమైనప్పటి నుంచి వైకాపా ఏదోరకంగా తమ మధ్య విబేధాలు సృష్టించటానికి చేయాల్సిన కుట్రలన్నీ చేసిందన్నారు. తాజాగా టిడిపి–జనసేన అభ్యర్థుల ప్రకటన తర్వాత కూడా సజ్జల పాతపాటే మాట్లాడితే, వైవిసుబ్బారెడ్డి, మంత్రులు అంబటి, రోజా సహా వైకాపా నేతలంతా ఒకరి తర్వా ఒకరు తమకొచ్చిన వణుకుడు రోగంతో మాట్లాడారని అన్నారు. 175 స్థానాలు గెలుస్తామని, గొప్పలు చెబుతున్న వైకాపా నేతలు టిడిపి–జనసేన పొత్తుని చూసి ఎందుకు భయపడుతున్నారని అన్నారు. టిడిపి–జనసేన కూటమి ఒకేసారి 99 మంది అభ్యర్థుల్ని ప్రకటించేసరికి వైకాపా నేతలు ప్యాంట్లు తడుస్తున్నాయన్నారు.. ప్రతిపక్షపార్టీల పొత్తుపై ఏడ్చేబదులు, ఐదేళ్లలో తాను చేసింది జగన్‌రెడ్డి ఎందుకు చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. 50 రోజుల్లో మొత్తం తతంగం ముగిసి పోతున్నా కూడా,. జగన్‌రెడ్డి ఇప్పటికీ పూర్తిగా ఒక్క స్థానానికి కూడ అభ్యర్థిని ప్రకటిం చలేదన్నారు. ఇప్పటివరకు వైకాపా తరపున ప్రకటించిన వారంతా ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలు మాత్రమేనని, పోటీచేసే అభ్యర్థులు కాదరని గతంలో జగన్‌రెడ్డే చెప్పారన్నారు. టిడిపి–జనసేన పొత్తుపై నోరు పారేసుకుం టున్న అంబటి, రోజా, గుడివాడ అమర్నాథ్‌లకు సీట్లున్నాయా? గత ఎన్నికల్లో ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని ఇపుడు ఎన్నికలకు 6 నెలల ముందు వేరోచోరటకి మార్చటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. గతంలో జగన్‌రెడ్డి పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేసినపుడు వైకాపాలోని కాపునేతలకు తమ వర్గం ఆత్మాభిమానం గుర్తుకురాలేదా? అని నిలదీశారు. టిడిపి–జనసేన పొత్తు ప్రజలు అంగీకరించి మనస్ఫూర్తిగా ఆహ్వానించిన పొత్తు అని అన్నారు. వారే స్వయగా ఏర్పాటు చేసిన పొత్తు అని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత వైకాపా కార్యాల యాలు అద్దెకివ్వటమే అని అన్నారు. తెలుగుదేశానికి పొత్తులు కొత్తకాదని, ఓటమి తర్వాత వైకాపా చాప చుట్టేయటం ఖాయం అన్నారు. ఒక దుర్మార్గుడు, దుష్టుడు ప్రభుత్వాన్ని నడుపుతున్న వ్యక్తిని సాగనంపటానికి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చేయటానికి పొత్తులు అవసరం అని అన్నారు. 50 రోజుల్లో వైకాపా కథ ముగుస్తుంది..అని ఆనంద్‌బాబు అన్నారు.

# తిరుపతిలో జోరుగా బిజెపి ప్రజాపోరు

**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ ఆధ్యాత్మిక నగరం తిరుపతి సమగ్ర అభివృద్ధికి ,ప్రజలకు మౌళిక వసతులు కల్పనకు నిధులు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం కేటాయిస్తే,ఆ పనులు తాము చేశామని రాష్ట్రప్రభుత్వం చెబుతూ కేంద్రంపై విమర్శలు చేయడం దారుణమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి,ప్రజాపోరు తిరుపతి జిల్లా కన్వీనర్ ఎస్.మునిసుబ్రమణ్యం అన్నారు. వైసిపి ప్రభు త్వం తీరు చూస్తే సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వాన్నదన్నట్లు వ్యవహారం తయారైందని విమర్శించారు. కేంద్రం లోని మోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వివ రించే పిలుపుతో చేపట్టిన ప్రజాపోరు శనివారం తిరు పతి నగరంలో జోరుగా సాగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్రకార్యదర్శులు ముని సుబ్రమణ్యం, భాను ప్రకాష్‌రెడ్డి, సామంచిశ్రీనివాస్, తిరుపతి జిల్లా నేత గుండాలగోపీనాథరెడ్డి మాట్లాడుతూ



తిరుపతి జిల్లాకు ఐషర్, ఐఐటి,ఐఐఐటి .ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్‌లను ఏర్పాటుచేసింది మోదీ ప్రభుత్వం అన్నారు. ఈ నాలుగు సాంకేతిక విద్యాసంస్థలు విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహించడానికి, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి దోహదం చేస్తాయ న్నారు. ఈ సంస్థల ఏర్పాటుకు కేంద్రం 57.87కోట్ల రూపాయలు విడుదల చేసిం దన్నారు. భారత్‌మాల పేజ్‌వన్‌క్రింద రేణిగుం ట–పొయ్య–నాయుడుపేట మధ్య ఆరులైన్లతో జాతీయరహదారి -71 విస్తరణ పనులకోసం 1,863కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. తిరుపతిలో పేదప్రజ లకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్న సంకల్పంతో అమృత్ పథకం క్రింద 21,752 కొళాయిలను కేటాయించడం, మురుగునీటి పారుదలకోసం 16,439 కనెక్షన్‌లు ఇచ్చింది కేంద్రమేనన్నారు. తిరుపతిలో వైసిపి ఎమ్మెల్యే, నగరపాలకసంస్థ ప్రజాప్రతినిధులు తామే ఈ అభివృద్ధికి కారకులమని, తాము తప్పఇంకెవరు ఈ పనులు చేయలేరని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమనానరు. కేంద్రప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా వైసిపి నేతలు ప్రచారం చేసుకోవడం ప్రజలను నమ్మించడానికి మరోసారి మోసం చేయడమేనని మునిసుబ్రమణ్యం ఘాటుగా విమర్శించారు. తిరుపతినగర సమగ్రాభివృద్ధికి బిజెపి ప్రభుత్వం, మోదీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.

## తాడేపల్లిగూడెం సభనిర్వహణకు జనసేన-టిడిపి సమన్వయ కమిటీ నియామకం

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే జనసేన–టిడిపి బహిరగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటైంది.. 10 మంది సభ్యులతో ఈ కమిటీ ఉంటుందని తెలిపారు. ఈ కమిటీలో తెలుగుదేశం నుంచి ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, ఎంవి సత్యనారాయణరాజు, జనసేన నుంచి కొటికలపూడి గోవిందరావు, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, చాగంటి మురళీకృష్ణ, రత్నం అయ్యప్ప ఉన్నారని జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ శనివారం తెలిపారు.

## ఎన్నికల్లో అవకతవకలను ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో అవకతవకలకు అధికార పార్టీ బహిరంగంగానే ప్రోత్సహిస్తోందని భారతీయ జనతా పార్టీ(బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. వాలంటీర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటేసేలా చేయాలని సీఎం జగన్ బహిరంగ సభలో చెప్పారన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు గ్రామ వాలంటీర్లను బూత్ ఎజెంట్లుగా ఉండాలని అన్నారు. ఇంకో ఎన్నికల సంగం నిబంధనలను అధికార పార్టీ అతిక్రమిస్తోందన్నారు. వీటిపై ఆధారాలతో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసామన్నారు. దొంగ ఓట్ల అంశంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలను కొందరు ఉల్లంఘిస్తున్నారన్నారు. విజయవాడ బిజెపి కార్యాలయంలో 26 జిల్లా ఇంచార్జీల సమావేవంలో ఎన్నికల సమయంలో వ్యవహరించాల్సిన తీరుపై మార్గనిర్దేశనం చేయాలన్నారు. ఓటరును బూత్‌వరకు తీసుకురావడానికి చేయాల్సిన పనులపై ఇవాళ చర్చిస్తామని వెల్లడించారు. టీడీపీ–జనసేన మాత్రమే ప్రస్తుతానికి పొత్తులో ఉన్నాయన్నారు. తమ పార్టీలతో పొత్తులోకి వెళ్తుందా?లేదా అన్న విషయం అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. బీజేపీని రాష్ట్రంలో ఆశీర్వదించడానికి ప్రజలు ముందకొస్తున్నారన్నారు.



## టిటిడి గోశాలకు సాహివాల్ దేశీయ గోవులు

### 25 ఆవులను బహూకరించిన దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి స్వచ్ఛమైన దేశీయజాతి ఆవుల నుండి పాలు,నవనీతం, నెయ్యి సేకరించేందుకు అవసరమైన దేశీయ సాహివాల్ జాతిగోవులను దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ విరాళంగా అందజేశారు. గుజరాత్‌కు చెందిన ఈ సాహివాల్ 25గోవులను శనివారం సాయంత్రం టిటిడి ఎస్వీగోశాలకు అందజేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే వేణుగోపాల్ ఆవులను దాణా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో నిత్యకైంకర్యాలకు 30కిలోల నెయ్యి అవసరమవుతుంది. గతంలోనూ మద్దిశెట్టి వేణు గిర్‌జాతిగోవులు 25వాటిని అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులను టిటిడి అభినందించి,శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. మరో 500వరకు దేశీయ గోజాతి ఆవులు అవసరమవుతాయి.


**CSB Bank** Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 4th March 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 22-02-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | ALLADI SRIHARI | 7433729 | 3 | 644906.26 | 134.1 |
| 2 | NIDADAVOLU | AMARTHI SUBRAHMANYAM | 7442666 | 1 | 191037.25 | 39.8 |
| 3 | NIDADAVOLU | BASAVANI VEERA VENKATA SATYANARAYANA | 7627299 | 1 | 81917.5 | 17.5 |
| 4 | NIDADAVOLU | BHIMAVARAPU NAGENDRA | 7384384 | 3 | 258809.51 | 54.7 |
| 5 | NIDADAVOLU | BONIGE NANI | 7422206 | 1 | 68208.25 | 14.3 |
| 6 | NIDADAVOLU | M NARENDRA BABU | 7659997 | 2 | 211736.94 | 43.5 |
| 7 | NIDADAVOLU | NERUKONDA BHARATHI | 7422502 | 1 | 891707.5 | 188 |
| 8 | NIDADAVOLU | RACHARLA CHAITANYA BABU | 4641799 | 1 | 112980.25 | 23.4 |
| 9 | ELURU | CHERUKURI ANUSHA | 7432849 | 1 | 168661.69 | 36.2 |
| 10 | ELURU | PERUMALLA LAKSHMI GANA SEKHAR | 7662445 | 1 | 231763.63 | 47.9 |
| 11 | ELURU | PERUMALLA VENKATA NARASIMHA RAO | 7707240 | 1 | 193376.87 | 40 |
| 12 | TADEPALLIGUDEM | DULAM TATAJI | 7702125 | 5 | 808669.25 | 167.1 |
| 13 | TADEPALLIGUDEM | GADAPU SATISH KUMAR | 7546113 | 1 | 90937.25 | 18.9 |
| 14 | TADEPALLIGUDEM | KAKITHA PUMA VENKATA SAI RAM | 7423153 | 3 | 1425237.27 | 298.2 |
| 15 | TADEPALLIGUDEM | MUNAGALA NAGA VENKATA JITENDRA KUMAR | 7738550 | 3 | 230294.5 | 47.8 |
| 16 | TADEPALLIGUDEM | NAKKA SATISH | 7413015 | 1 | 44965.93 | 9.4 |
| 17 | TADEPALLIGUDEM | TANETI PRADEEP KUMAR | 7540003 | 3 | 198582 | 41.7 |
| 18 | TADEPALLIGUDEM | UNDI DURGA BHAVANI | 7619055 | 1 | 116430 | 24.2 |
| 19 | AKIVIDU | BONDA RAVI | 7561436 | 1 | 175162.89 | 40.5 |
| 20 | AKIVIDU | NANDYALA SIRISHA | 4654896 | 1 | 14028.64 | 3 |
| 21 | TANUKU | ANUMOLU VENKATA NAGA VARA PRASAD | 7500799 | 1 | 72554.29 | 15 |
| 22 | TANUKU | ATTILI KRISHNARAO | 7521812 | 2 | 301402.63 | 63.2 |
| 23 | TANUKU | CHINTAPALLI PADMARAO | 7625434 | 2 | 752533.75 | 157 |
| 24 | TANUKU | DENDULURI LAKSHMI | 7732995 | 1 | 504114 | 106 |
| 25 | TANUKU | IMMANDI KRISHNA BABU | 7674231 | 3 | 1029417.26 | 213.3 |
| 26 | TANUKU | KARUTURI KUSUMALATHA | 7581426 | 1 | 189839.5 | 38.2 |
| 27 | TANUKU | KAYALA NAGA VENKATA BHUSHANAM | 7658982 | 2 | 278130.3 | 58.2 |
| 28 | TANUKU | MADDALA YESWANTH KUMAR | 7657479 | 2 | 149002.1 | 32 |
| 29 | TANUKU | MUTYALA ASEERVAD | 7701123 | 1 | 42092.9 | 8.8 |
| 30 | TANUKU | NAGARAJU CHEVURI | 7541411 | 2 | 636500.74 | 131.6 |
| 31 | TANUKU | NAIDU DEVI PRIYA | 7611781 | 1 | 132039.37 | 27.5 |
| 32 | TANUKU | NAIDU NAGAVENKATA DURGA SURYAPRAKASH | 7641582 | 1 | 109894.51 | 22.8 |
| 33 | TANUKU | PALLETI MADANA GOPALA SWAMI | 7733048 | 1 | 21636.25 | 4.4 |
| 34 | TANUKU | PANCHADARLA ESWAR KUMAR | 7595082 | 2 | 32008.06 | 6.8 |
| 35 | TANUKU | RAMAYANAM MURALI KRISHNA | 7727037 | 2 | 167362.69 | 35.1 |
| 36 | TANUKU | RUDRA SUJATHA | 7578300 | 2 | 240784.25 | 50 |
| 37 | TANUKU | SAI KRISHNA SAMANA | 7619946 | 3 | 935115.51 | 189.2 |
| 38 | TANUKU | SANABOYINA JANARDHAN | 7533578 | 4 | 573156.5 | 116.6 |
| 39 | TANUKU | UNDRAJAVARAPU RAVINDRA NATH MURTHY | 7533067 | 2 | 168771.12 | 35.2 |
| 40 | TANUKU | VEDULA RAMACHANDRA KAMESWARA SARAN | 7673514 | 1 | 328378.75 | 66 |
| 41 | DEVARAPALLI | KATRU NARENDRANADH | 7595937 | 1 | 36385.21 | 7.6 |
| 42 | NARASAPUR | ACHANTA SATYANARAYANA MURTHY | 7670187 | 3 | 533538.64 | 112.2 |
| 43 | NARASAPUR | DESABATTULA ANANDA BABU | 4607692 | 1 | 27959.1 | 5.8 |
| 44 | NARASAPUR | PEETA RAVI KUMAR | 7725051 | 2 | 136450.43 | 27.9 |
| 45 | NARASAPUR | POLISETTI RAMYA | 7668407 | 1 | 604655.25 | 125 |
| 46 | NARASAPUR | POLISETTI VENKANNA NAIDU | 7646679 | 1 | 152301.13 | 31 |
| 47 | NARAYANAPURAM | MUNAGALA NAGA VENKATA JITENDRA KUMAR | 7738550 | 1 | 352700.59 | 76 |
| 48 | NARAYANAPURAM | TADI SIVAPRASANNA KUMAR | 7734915 | 1 | 19011.14 | 4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 25 February 2024

అవినీతి భరతం పడతామని, ఉక్కు పాదాలతో అణిచి వేస్తామని పాలకులు చెబుతున్నా మాటలు తప్ప చేతల్లో కనిపించడం లేదు. లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిసారించి పాలకులు పథకాలను తీసుకొస్తున్నా కొందరు రాజకీయనేతలు, అధికారులు, దళారుల అక్రమాలు వారికి చెడ్డపేరు తెస్తున్నాయి. రాష్ట్రపురోగతి, పేదల అభ్యున్నతికి లక్షలకోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అవినీతి కారణంగా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోగా అక్రమార్కుల జేబులను నింపుతున్నాయి. కిందిస్థాయి ఉద్యోగి నుండి ఉన్నతాధికారులవరకూ కొంతమంది స్వార్థపరుల అవినీతి వేళ్లూనుకుపోవడం ఒక కారణమైతే, ప్రభుత్వాలను నడిపించే రాజకీయపార్టీలకు గట్టి సంకల్పం, నైతిక విలువలులేకపోవడం మరో కారణం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిధుల్లోనూ వేలకోట్ల రూపాయల మేర పక్కదారి పట్టించి, ప్రజాధనాన్ని కొందరురాజకీయ నేతలూ మింగేస్తున్నారు. ఈ విధంగానే తెలంగాణలో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా, దేశంలో ఎక్కడాలేని విధంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినా కొందరు నేతలు, అధికారుల స్వార్థం, అక్రమార్జన, అవినీతి వాటిని బడుగు, బలహీనవర్గాల దరికి చేరకుండా పోయాయి. ప్రధానంగా పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, దళితబంధు, గొల్లకురుమలను సామాజికంగా అభివృద్ధిచేసేందుకు సబ్సిడీపై అందించేలా తీసుకొచ్చిన గొర్రెలపథకం. రాజకీయపార్టీలనాయకులు, అధికారులు ఇలా ఎవరికి ఇష్టంవచ్చినట్లు అవకాశంఉన్నంతమేరకూ దండుకుంటున్నారు. ఇక కొత్తగా వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాలను ప్రవేశపెడుతుండగా, అవినీతి, అక్రమాలు జరగకుండా ఇవి ప్రజల వద్దకు సక్రమంగా చేరతాయనేది వేచి చూడాల్సిందే.

# సంక్షేమంలో స్వాహాకారులు!

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఒకటైన కళ్యాణలక్ష్మి పథకం ఎలా దుర్వినియోగం అవుతుందో కళ్లకు కట్టే సాక్ష్యం ఇది. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో కొందరు రాజకీయ నేతలు తమ చేతి వాటం చూపించారు. కూసుమంచి మండలానికి చెందిన ఒక మహిళకు 2017లో వివాహం జరిగింది. కిష్టాపురం అంగ్వాడీ కేంద్రంలో 2019 జనవరి 2న గర్భిణీగా నమోదు చేయించుకుని ప్రభుత్వం నుండి అందించే పౌష్టికాహారం కూడా నెలల తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదైంది. ఆ తర్వాత ఆ మహిళ ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం రెండో కాన్పులో మరో బిడ్డకు కూడా జన్మనిచ్చింది. అయితే కొందరు నేతల వక్రబుద్ధి, అవినీతికి పాల్పడి ప్రభుత్వ సొమ్మును కాజేయాలనే దురుద్దేశ్యంతో అప్పటికే పెళ్లి అయి, ఇద్దరు పిల్లలు ఉన్న ఆ మహిళతో ఒప్పందం కుదుర్చుకుని కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021 ఆగస్టు 16వ తేదీన మరో సారి పెళ్లి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా తీసుకున్నారు. వాటితో పాటు పెళ్లికార్డులు, ఫొటోలు అన్నీ తయారు చేయించి కల్యాణ లక్ష్మిపథకం కోసం మీ సేవాలో దరఖాస్తు చేశారు. అనంతరం రూ.1,00,116 చెక్కుని అందుకుని ఒప్పందం ప్రకారం ఆ మహిళకు ఇవ్వాల్సిన వాటా ఇచ్చేసి మిగతా మొత్తాన్ని నేతలు తమ జేబులో వేసుకున్నారు. నిరుపేద ఆడపిల్లల పెళ్లి కోసం తీసుకొచ్చిన కళ్యాణలక్ష్మిని ఇటువంటి నేతలు, అధికారులు కలిసి పక్కదారి పట్టించడం విశేషం. ఇక దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తెచ్చింది. వాస్తవానికి దళిత బంధు అమలులో అవినీతి జరిగిందని గత సిఎం కేసీఆర్ బహిరంగంగా ఒప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023 ఏప్రిల్‌లో తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతూ దళితబంధు లబ్ధిదారుల నుండి కొందరు ఎమ్మెల్యేలు రూ.3 లక్షల వరకూ తీసుకుంటున్నారని, ఇది సరికాదని మందలించారు. కాగా వివిధ జిల్లాల్లో కొందరు దళారులు, ప్రజాప్రతినిధులు రవాణా, అధిక ధరలు, జిఎస్టీ పేరిట లబ్దిదారుల నుండి లక్షలకొద్దీ సొమ్ము వసూలు చేశారు. ఇంకొన్ని జిల్లాల్లో పార్టీ ఫండ్ పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇవన్నీ ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి చేరవేశాయి. మరికొన్ని చోట్ల కొందరైతే నిబంధనలకు విరుద్ధంగా తమ ఖాతాల్లోకి అక్రమార్జన సొమ్మును మళ్లించుకున్నారు. రూ.10 లక్షల




విలువైన యూనిట్లు మంజూరైతే జిఎస్టీ తదితర పేర్లతో రూ.2 నుండి 3లక్షల వరకూ కొందరు ప్రజాప్రతినిధులు వసూలు చేశారు. కొన్ని చోట్ల యూనిట్లు లేకున్నా, ఉన్నట్లు ఫొటోలు, తప్పుడు పత్రాలు సృష్టించి స్వాహా చేశారు. చారగొండ మండలంలో లబ్దిదారులకు రూ.10 లక్షలకు గాను రూ.7 నుండి 8 లక్షల విలువైన పరికరాలు, వస్తువులు మాత్రమే చేతికి అందాయి. రూ.10 లక్షల యూనిట్లకు రవాణా చార్జీల కింద రూ.20 వేలు, జిఎస్టీ నిమిత్తం 18 శాతంతో పాటు, కమిషన్ కింద మరికొంత మొత్తాన్ని కట్ చేసి మిగిలిన డబ్బుకే యూనిట్లు శాంక్షను చేశారు. మరోపక్క మంజూరైన డబ్బుకు యూనిట్లను ఇవ్వాల్సిన సంస్థలు ఇష్టానుసారం దోపిడీకి పాల్పడ్డాయి. లబ్దిదారుల ఖాతా నుండి యూనిట్ అమ్మిన సంస్థకు కాకుండా, ఇతరుల ఖాతాల్లోకి సొమ్ము మళ్లిపోయాయి. ఈ విధంగా ఒక ప్రజాప్రతినిధి తల్లికి చెందిన బ్యాంకు ఖాతాలోకి 7గురు లబ్దిదారుల నిధులు జమ అయ్యాయి. ఆ ప్రజాప్రతినిధి మేనత్త కుమారుడి ఖాతాలోకి మరో 5గురి సొమ్ము వెళ్లాయి. ములుగు జిల్లాలో పార్టీ డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో లక్షలు వసూలుచేశారు. కొందరి వద్ద రూ.20 నుండి 2లక్షల వరకూ వసూళ్ల చేశారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగిన అక్రమాలపై కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టరుకు వినతి పత్రం కూడా అందచేశారు. ఇక గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవినీతిని చూస్తే సంగారెడ్డి జిల్లాలో ఒక హీరోహోండా స్పెండర్ బండిపై 126 గొర్రెలను తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ రికార్డును బ్రేక్ చేస్తూ 168 గొర్రెలు టాటా ఇండికా కారులో సరఫరా చేశారు. ఖమ్మంలో 84 గొర్రెలు మారుతీ ఓమ్నీ అది కూడా అంబులెన్సు లో సర్దుకుని వెళ్లాయి. ఇక నల్లగొండ జిల్లాలో 126 గొర్రెలు ఒక ఆటోలో ప్రయాణం చేశాయి. ఇదేం అతిశయోక్తి కాదు. ప్రభుత్వ రికార్డులు ఇవే చెబుతున్నాయి. గొర్రెల పంపిణీలో భాగంగా ఈ గొర్రెలన్నీ అలా ఇరుకుగా సర్దుకుని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినట్లు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లుల్లో ఉన్నాయి. ఈ పథకం అమలుపై 7 జిల్లాల్లో లెక్కలు చేస్తే మొత్తం 336బిల్లుల్లో 53 రెండు చక్రాల బైకులు, 219 ప్యాసింజర్ ఆటోలు, 35కార్లు, 27బస్సుల్లో గొర్రెలను తీసుకెళ్లినట్లు రాశారు. మరో ఇద్దరు రెండు అంబులెన్సుల్లో తీసుకెళ్లినట్లు రికార్డు చేశారు. వీరింతా ఏదో ఒక బండి పేరు బిల్లుల్లో ఇరికించారు. మరో 262 బిల్లుల్లో అయితే వాళ్ల రాసిన నెంబరు పేరుతో అసలు ఏ బండీ లేదు. రవాణా శాఖ దగ్గర లేని రిజిస్ట్రేషన్ నంబర్లను రాసి గొర్రెలు పంపిణీ చేసిన అధికారులు, కాంట్రాక్టర్లునడబ్బు దండుకున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ, సంగారెడ్డి, సూర్యాపేట్, వరంగల్ జిల్లాల్లో లెక్కలు తీస్తే ఇవన్నీ బయటపడ్డాయి. ఈ జిల్లాల్లో మొత్తంగా 253.93 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగాయి. మిగిలిన 26 జిల్లాల్లో కూడా రికార్డులు పరిశీలిస్తే గొర్రెల కుంభకోణం ఎంత పెద్దదో అర్థమవుతోంది. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ రెండు రోజుల్లో ఇరవై ట్రిప్పులు వేయగలరా ఎవరైనా? కానీ గొర్రెల పంపిణీలో మాత్రం ఒకే బండి రెండు రోజుల్లో 74,364 కిలోమీటర్ల మేర ట్రిప్పు వేసింది. మహబూబ్‌నగర్ కేటాయింపుల్లో బిల్లు నంబరు 1808 కింద 9522 నంబరు కలిగిన బండి 2018 ఫిబ్రవరి 20న మీటర్ రీడింగ్ 2,54,553 కిలోమీటర్లు ఉంది. మళ్లీ ఫిబ్రవరి 22న మీటర్ రీడింగ్ 3,28,917కిలోమీటర్లు దగ్గరమొద లైంది. అంటే కేవలం రెండు రోజుల్లోనే ఇన్ని వేలకిలోమీటర్లు తిరేసిందని మన అధికారులు, కాంట్రాక్టర్ల లెక్క. ఒకే బండి ఒకే రోజు శ్రీకాకుళం నుండి మహబూబ్‌నగర్, కడప నుండి మహబూబ్‌నగర్ తిరిగింది. ఇక 2018 నుండి 2020 మధ్య చనిపోయిన 20 మందికి 2021లో గొర్రెలు ఇచ్చినట్లు రాశారు. వాళ్ల చనిపోయారని ప్రభుత్వమే ఆ కుటుంబాలకు బీమా కూడా ఇచ్చింది. దక్షిణ తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 96 వేల యూనిట్ల పంపిణీ అని లెక్కల్లో చూపగా, వాస్తవానికి 29 వేలయూనిట్లే ఇచ్చారు. మరోపక్క గతఏడాది గొర్రెల స్కీం పేరుతో 8కోట్ల రూపాయల మేర అక్రమాలకు పాల్పడ్డారని మల్కాజిగిరి జిల్లా కొర్రెముల పశు వైద్యుని అరెస్ట్‌చేశారు. అంతేకాకుండా ఈ వ్యవహారంలో అతని భార్య, బావలతోపాటు, మరోవ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఇటీవల పశుసంవర్థక, భూగర్భజలాలు, వయోజన విద్య శాఖలకు చెందిన నలుగురు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బినామీ ఖాతాలతో 2.01 కోట్ల రూపాయలను స్వాహా చేయడంతో వారిని ఏసీబీ అరెస్ట్‌చేసింది. కాగా రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదువేముంది అన్నమాటను నేటి పాలకులు గుర్తుంచుకుని వ్యవహరించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలును సక్రమంగా అందించేందుకు అవినీతి, అక్రమాలకు పాల్పడిన రాజకీయ నేతలనుండి అధికారులు, ఇతరులు ఎవరైనాసరే వారిపై కఠినంగా చర్యలుతీసుకుని శిక్షలు పడేలా చూడాలి. అయితే దీనికి పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకుని అమలు చేసే దమ్ము, ధైర్యంఉంటేనే పేదప్రజలకు ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల ఫలితాలందుతాయి. ●

---

ఉత్తర్‌ప్రదేశ్

# ఎత్తులు..పొత్తులు

**ఎ.వి.వి ప్రసాద్**

ఇక కొద్ది రోజులలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో అన్ని పార్టీలలోను వేడి పెరుగుతోంది. పార్టీల మధ్య పొత్తుల కోసం, సీట్ల సర్దుబాట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శత్రువులు మిత్రులుగాను, మిత్రులు శత్రువులుగాను మారిపోతున్నారు. ఎవరు ఎవరితో ఎటువంటి పొత్తు కుదుర్చుకోవాలో, అందుకు ఎటువంటి ఎత్తులు వేయాలో, 'ఇదే ఆలోచన,' సమయం లేదు మిత్రమా'సర్దుకుపోదాం' అంటూ ఏదోఒక అంకెవద్ద రాజీపడుతున్నారు. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో ఈపాట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయనిపిస్తుంది. మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న ఎన్డీయె ఈసారి 400 సీట్లు తమ టార్గెట్ అని ఘంటాపథంగా చెబుతుంటే, తమకు ఎన్ని సీట్లు రాగలవో, ఎన్ని వస్తాయో 'ఇండియా' కూటమి ఇంకా లెక్కలు వేసుకోలేక పోతోంది. 'మీకు 400 సీట్లురావు' అని ఖర్గే బిజెపిని ఎత్తి పొడుస్తున్నారుగానీ, తమ కెన్ని వస్తాయో చెప్పలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం 'ఇండియా' కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కప్పల తక్కెడలా మారడమే. ఆ కూటమిలో నిజంగా ఎన్ని పార్టీలున్నాయో ఇంకా అయోమయమే. తాము ఒంటరిగా పోటీ చేస్తామంటూ ప్రకటనలు చేసిన పార్టీలు మళ్లీ సీట్ల సర్దుబాటుకు ముందుకు రావడం, తాము సీట్ల సర్దుబాటు చేసుకొంటామని చెప్పిన పార్టీలు ఒంటరిగా రంగంలోకి దిగుతామనడం ప్రతిపక్ష శిబిరంలోకనిపిస్తున్న అస్పష్ట దృశ్యాలు. నితీశ్‌కుమార్ తన జెడి(యు)ను 'ఇండియా' కూటమి నుండి విడదీసి ఎన్డీయే కూటమిలోకి చేర్చిన తర్వాత ఆ బాటలో మరికొందరు కూడా నడవడం మొదలు పెట్టారు. బీహార్‌లో కూటమికి అనుకూల వాతావరణం బెడిసి కొట్టెనా, ఉత్తరప్రదేశ్‌లో సామరస్యంగా సాగుతుందను కొన్న కాంగ్రెస్‌కు తొలుత అక్కడకూడా బెడిసికొట్టినా, తర్వాతమార్గం సుగమం కావడం కొంతలో కొంతఆశాజనకం. యుపిలో ప్రస్తుతం బిజెపి బలంగానేఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న రాష్ట్రం తర్వాత కొంతకాలం ఎస్పీకి, కొంతకాలం బిఎస్పీకి కూడా రాచబాట వేసింది. ఆ రెండు పార్టీలు సమర్థ పాలన ఇవ్వలేక అధికారాన్ని బిజెపికి అప్పగించాయి. అయితే గత వైభవాన్ని మాత్రం కాంగ్రెస్ తిరిగి పొందలేకపోయింది. రెండు దశాబ్దాల తర్వాత కూడా తిరిగి తలెత్తుకోలేని స్థితిలోనే ఉండి పోయింది. ఈ దశలో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో యుపికి సంబంధించి కాంగ్రెస్‌తో పాటు సమాజ్ వాది పార్టీ కూడా ఉంది. ఈ రెండుపార్టీలు గట్టిగా ప్రయత్నిస్తే బిజెపిని తెర వెనుకకు పంప గలవు. కానీ సీట్ల సర్దుబాటు దగ్గర తేడాలు రావడంతో వాటి భవిష్యత్తుపట్ల అందరు పెదవి విరిచారు. అయితే గత మంగళ


అఖిలేష్ యాదవ్

వారం (20, ఫిబ్రవరి) కాంగ్రెస్, ఎస్పీల అధినేతలు మరో దఫా జరిపిన కీలకచర్చలు చాలా వరకు అనుకూల ఫలితాలనివ్వడంతో ఈ రెండుపార్టీలు బిజెపికి గట్టిపోటీ నివ్వగలవనే అభిప్రాయం వినిపిస్తోంది. యుపితోపాటు మధ్యప్రదేశ్‌లో కూడా ఇరు పక్షాలమధ్యసీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది. యుపిలో మొత్తం 80 లోక్‌సభసీట్లు ఉండగా 62చోట్లఎస్పీ, 17చోట్లకాంగ్రెస్, ఒక్క సీటులో ఆజాద్‌సమాజ్ పార్టీ పోటీ చేయ దానికి అవగాహన కుదిరినట్లు ఉభయపార్టీల అధినేతలు ప్రకటించారు. ఇక పొత్తుపొసగదను కొంటున్న సమయంలో సీట్ల సర్దుబాటు కూడా జరగడం వెనుక ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంకగాంధీ కీలకపాత్ర పోషించినట్లు చెబుతున్నారు. అయోధ్యలో రామాలయం పునః ప్రతిష్టతో బిజెపి 'ఇమేజ్' అనేక రెట్లు పెరిగిందని అందరు భావిస్తుండడంతో, యుపిలో ఇక తాము ఆశలు వదులుకోవలసిందేనని ఎస్పీ, కాంగ్రెస్ నేతలు భావించారు. దానికితోడు ఉభయ పార్టీలకు చెందిన రాష్ట్ర స్థాయినేతల మధ్య వైషమ్యాలు పెరగడంతో సీట్ల సర్దుబాటు సాధ్యం కాదనే అంతా భావించారు. ఎస్పీ అధినేత అయిన అఖిలేష్ యాదవ్‌కూడా కాంగ్రెస్ ఎస్పీ పొత్తుపై అనుకూల వ్యాఖ్యలు చేయకపోవడంతో ఇక ఈ రాష్ట్రంనుంచి నిష్క్రమించడమే మార్గమనికాంగ్రెస్ నేతలు భావించారు. కానీ అమేధి వంటి కంచు కోటలను వదిలివెళ్లడం ఇష్టంలేక పొత్తుయత్నాలు మళ్లీ చేశారు. అటు ఎస్పీకి కూడా కాంగ్రెస్ అవసరం చాలాఉంది. ఒంటరిగా బిజెపిని ఎదుర్కొనడం కష్టం గనుకచివరికి పొత్తుకు సమ్మతించింది. ఇప్పుడు సీట్ల సర్దుబాటు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ తాముకనీసం 25 సీట్లు ఆశించామనీ, కానీ17సీట్ల కంటె ఇవ్వబోమని ఎస్పీ చెప్పిందనీ అంటోంది. తొలుత 11 సీట్లు మాత్రమే ఇస్తామని చెప్పిన ఎస్పీ చివరికి 17 సీట్లు కొంత ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించాయి. ఎట్టకేలకు వారణాసిలో పోటీ చేయ బోమనీ కాంగ్రెస్‌కు పూర్తిగా సహకరిస్తామనీ ఎస్పీ తెలిపింది. అదే సమయంలో మొరాదాబాద్ సీటును వదులుకొనేందుకు ఎస్పీ అంగీకరించింది. 29 లోక్‌సభస్థానాలున్న మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ ఒక్క ఖజురహో స్థానంలో మాత్రమే పోటీ చేసి, మిగిలిన సీట్లలో కాంగ్రెస్‌కు మద్దతు పలుకనుంది. మధ్యప్రదేశ్‌లో ఎస్పీకి తగినంత బలం లేకపోయినా, కాంగ్రెస్‌కు కూడా గణనీయంగా తగ్గడంతో 28 సీట్లలో పోటీ చేసే కాంగ్రెస్ ఎన్ని స్థానాలను గెలుచుకొంటుందనే విషయంలో మాత్రం కచ్చితమైన అంకెలు చెప్పలేకపోతోంది. మరోపక్క ఆప్‌తో కూడా కాంగ్రెస్ చర్చలు జరుపుతోంది. హర్యానా, గోవా, అసోం, గుజరాత్‌లలో ఆప్‌కు ఒక్కో సీటు ఇచ్చి మిగిలిన అన్ని సీట్లలో కాంగ్రెస్ పోటీ చేయాలనుకొంటోంది. దక్షిణాదిలో కూడా పొత్తుల కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదిగాని, అవి అనుకూల ఫలితాలు ఇచ్చేలా కనిపించడం లేదు. అధికారంలో ఉన్న తెలంగాణ మినహా మిగిలినచోట్ల చాలా బలహీనంగా ఉంది. ఏం చేసినా మరో 100 రోజులే. ఏ పార్టీతో ఎలాంటి పొత్తుకుదుర్చుకోవాలనే విషయంపైనే కాంగ్రెస్ భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పకతప్పదు. బిజెపికి అయోధ్య కొన్ని సీట్లు అదనంగా ఇవ్వనున్నట్లు, రాహుల్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు ఎన్ని ఇవ్వగలదో చూడాలి. ●

---

పాకిస్థాన్

# జైల్లో ఉన్నా ఇమ్రాన్ రారాజే!

**గన్ని మోహన్**

ప్రజా జీవితంలో ప్రవేశించిన నాయకులకు జైళ్లు, అత్యవసర పరిస్థితి లాంటి చీకటి రోజులు కొత్తేమీ కాదు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిలదొక్కుకుని మళ్లీ ప్రజల్లోకి వచ్చిన నేతలు అనేకమంది ఉన్నారు. అందుకు అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాలు కూడా మినహాయింపేమీ కాదు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో ఇప్పుడు అదే జరుగుతోంది. సుమారు 171కిపైగా కేసులు ఎదుర్కొంటూ నాలుగు కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తాను జైలులో ఉన్నా రారాజునేనని నిరూపించుకుంటున్నారు. వాస్తవానికి పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ ఎన్నికల్లో పోటీచేసే అర్హత కోల్పోయింది. ఆయన పార్టీకి ఉన్న క్రికెట్ బ్యాట్ గుర్తును కూడా పాక్ ఎన్నికల సంఘం రద్దుచేసింది. అసలు ప్రతిపక్షమే లేకుండా చేసి ఎన్నికల్లో గెలవాలని సంకీర్ణ కూటమి తలపోసినా పప్పులేమి ఉడకలేదు. మాజీ ప్రధానిపై నమోదయిన కేసుల్లో సైబర్ క్రైమ్, అధికార రహస్యాల లీకేజీ, తోషా ఖానా కేసు ఇలా ఒకటేమిటి ఒక్కొక్కటిగా తీర్పులు వెలువడుతూ వస్తున్నాయి. అయినప్పటికీ ఈనెలలో జరిగిన ఎన్నికల్లో పిటిఐ మద్దతు దారులు, పార్టీ నాయకులు అందరూ కూడా స్వతంత్రులుగా గెలిచి సంకీర్ణానికి సవాల్ విసిరారు. జాతీయ అసెంబ్లీలో ఉన్నమొత్తం 336 స్థానాల్లో 266మంది సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70స్థానాల్లో పది మంది మైనార్టీలు, 60 సీట్లు మహిళలకు రిజర్వు అయ్యాయి. ఎన్నికల్లో పార్టీలు గెలిచిన స్థానాల సంఖ్య ఆధారంగా ఈ నామినేటెడ్ స్థానాలు దక్కుతాయి. ప్రభుత్వం ఏర్పాటుకు కనీసం 135స్థానాలు కావాలి. ఇమ్రాన్‌పార్టీపై బ్యాన్ ఉంది. కానీ ఏపార్టీకి చెందని అభ్యర్థులుగా స్వతంత్రులుగా ఎన్నికయి ఇప్పుడు నవాజ్‌షరీఫ్ సంకీర్ణ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం ఏదో ఒక పార్టీతర పున గెలిచినవారై ఉండాలి. అందుకోసం ఖాన్ మద్దతుదారులు వేసిన వ్యూహానికి ఇప్పుడు నవాజ్ కూటమికి కళ్లు బైర్లు కమ్మాయి. దాయాది దేశంలో ఇస్లామిక్ రాజకీయ పార్టీల గ్రూప్‌గా పేరున్న ఇస్లామిక్ రాజకీయ, మతపరమైన పార్టీల గ్రూప్‌లో ఒక చిన్న పార్టీగా ఉన్న సున్నీ ఇత్తేహాద్ మండలిలో చేరేందుకు నిర్ణయించారు. ఎస్ఐసిగా పిలుస్తున్న ఈపార్టీ ఛైర్మన్ సయ్యద్ మహఫూజ్ ఒక్కరే ఈ ఎన్నికల్లో గెలిచారు. ఈ కూటమి పార్టీలో చేరడం వల్ల ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటుకు వాతావరణం సానుకూలం అవుతోంది. ఇప్పటికే తమ పార్టీ ప్రధాని అభ్యర్థిని ఒమర్ ఆయూబ్‌ఖాన్‌ను రంగంలోకి దించింది.


ఇమ్రాన్‌ఖాన్


పిటిఐ ఛైర్మన్‌గా ఉన్న గోహర్ ఆలీఖాన్ అయితే కూటమి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఎస్ ఐసిలో చేరేందుకు ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేస్తుంది. దేశ ఎన్నికల సంఘం అంగీకరిస్తే రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. సుమారు 100కిపైగా సీట్లు గెలిచిన ఇమ్రాన్ మద్దతుదారులు మైనార్టీ, మహిళలకు కేటాయించిన రిజర్వుడు స్థానాలు కూడా మరికొన్ని కలుస్తాయి. ఒకటో రెండో తక్కువయితే మరికొన్ని చిన్నపార్టీలను తెరపైకి తెచ్చి వారికి మంత్రిపదవుల తాయిలాలు పంపిణీతో తామే ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏకైక లక్ష్యంతో పిటిఐ మద్దతుదారులున్నారు. దీనికితోడు ఎన్నికల్లో రిగ్గింగ్‌కు తాను తలొగ్గానని సీనియర్ అధికారి ప్రకటించడం, ఎన్నికల ఫలితాలను వెనువెంటనే ప్రకటించకపోవడం వంటి విమర్శల పాలవుతున్న నవాజ్‌షరీఫ్ సంకీర్ణ కూటమి మాత్రం మరోసారి షెహబాజ్ షరీఫ్‌నే ప్రధానిని చేసే దృఢనిర్ణయంతో ఉంది. అవిశ్వాసంతో గద్దె నుంచి దిగిపోయిన ఇమ్రాన్‌ను కేసులు వెంటాడుతున్న సంగతి తెలిసిందే. ప్రజల మధ్య ఉన్నా, జైలులో ఉన్న తన పలుకుబడి, పరపతి, జనాదరణ తగ్గలేదని ఇమ్రాన్ మరో సారి నిరూపించు కుంటున్నారు. ఎన్నికల్లో నవాజ్ పార్టీకి 75 స్థానాలు, భుట్టో స్థాపించిన పిపిపికి 54స్థానాలు రావడంతో మళ్లీ సంకీర్ణ కూటమికి బీజం పడింది. జాతీయ అసెంబ్లీలో 93 స్థానాలు గెలిచి ఇమ్రాన్ మద్దతుదారులు మళ్లీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇప్పుడు ఈ సంఖ్యాబలంతోనే రిజర్వుడు స్థానాలు దక్కించుకున్న తర్వాత చిన్న పార్టీలతో కలిసి పనిచేస్తే మళ్లీ ప్రభుత్వం మాదేనన్న ధీమాతో ఇమ్రాన్‌తో పాటు ఆయన మద్దతుదారులు ఉన్నారు. 266 స్థానాల్లో 134 స్థానాలు మెజార్టీ మార్కుతో ఉంటాయి. ఇవికాక 70 సీట్లు మహిళలు, మైనార్టీలకు కేటాయించేవి కూడా ఇమ్రాన్ మద్దతుదారులను ఊరిస్తున్నాయి. ఇప్పటికీ పిటిఐ మద్దతుదారులు 93స్థానాల్లో కాదని మేం 180 స్థానాల్లో గెలిచా మని, ఎన్నికల్లో అక్రమాలు వల్లనే 93గా ప్రక టించారని ఆరోపించారు. సంకీర్ణంలో నవాజ్ షరీఫ్‌తోపాటు పిపిపి బిలావల్ జర్దారీ భుట్టోపార్టీ, ఎంక్యూఎం పార్టీలు కలిసిప్రభుత్వం ఏర్పాటుకు స్పష్టమైన మెజార్టీతో ఉన్నాయి. అయినా కూడా ఎక్కడ తమ అభ్యర్థులను ఇప్పుడు సున్నీ ఇస్లామిక్ కౌన్సిల్ లాగేసుకుంటుందోనన్న భయం ఈ పార్టీల నేతలకు పట్టుకుంది. అదే జరిగితే ఇమ్రాన్ మళ్లీ పాకిస్థాన్ గద్దపై చక్రం తిప్పుతాడని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఇమ్రాన్ మద్దతుదారుల వ్యూహాలు ఇలా ఉంటే ఇక అధికార కూటమి నుంచి మాత్రం ఇమ్రాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోను జైలునుంచి రానీయకుండా చేసే లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరో 25ఏళ్లపాటు పాక్ రాజకీయాల్లోకి ఇమ్రాన్ రాకుండా ఉంటే ఇక భవిష్యత్తు తమదేనని చెపుతున్నాయి. అందుకోసమే అన్నట్లుగా పాక్ కోర్టులు ఒక్కొక్కటిగా ఇమ్రాన్‌పై నమోదయిన కేసుల్లో తీర్పులు వెలువరిస్తున్నాయి. అయినా కూడా ఇమ్రాన్ జైలునుంచే చక్రం తిప్పుతున్నాడంటే మా నాయకుడు జైల్లో ఉన్నా మారాజే అని ఆపార్టీ నేతలు చెపుతున్న వివరాల్లో వాస్తవాలను కొట్టిపారేయలేం. ●

---

# పాఠశాల విద్యపై సిసిఇ విఫల ప్రయోగం!

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

నిరంతరం సమగ్ర మూల్యాంకనం(సిసిఇ) వల్ల విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం లేదని దేశంలోని 27 రాష్ట్రాలతో పాటు దీనిని 2009లో ప్రారంభించిన సెంట్రల్ బోర్డ్‌ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సిబిఎస్‌ఇ) సిసిఇ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దీనిని రద్దు చేసినా, ఇది విఫలవుతున్నదని రిపోర్టులు వచ్చే సందర్భంలో పూర్వపద్ధతులను పునఃరుద్ధరించుకుంటున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు దానిపై ఎటువంటి సమీక్షలు నిర్వహించకుండా, ఆయా రాష్ట్రాలు రద్దు చేయడానికి పేర్కొన్న ఏకారణాన్ని కూడా అధ్యయనం చేయకుండా పాఠశాల విద్యలో దీనిని కొనసాగిస్తుండటం వల్ల రోజు రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్యతోపాటు విద్యాప్రమాణాలు పడిపోయి పతనం అంచుకు చేరుకున్నాయి. ఒక విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు అది ఎక్కడైనా విజయం సాధించిందా అని పరిశీలించిన అనంతరం, మన రాష్ట్రంలో కూడా ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో ప్రారంభించి దానిని విస్తరించాలి. ఇదేది లేకుండానే సిసిఇలో భాగంగా ఒకసారి పరీక్షలలో, మరోసారి పాఠ్యపుస్తకాలలో, చివరకు ఉపాధ్యాయుల బోధనలో సంస్కరణలని ఎవరికి అంతుబట్టని, అర్థం కాని గందరగోళ విధానాలతో పాటు ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను గజిబిజికి దీనిని ప్రవేశపెట్టిన ఎస్‌సిఇఆర్‌టి గురిచేస్తున్నది. గతంలో యూనివర్సిటీ, ఆర్.ఐ.ఇ, సీఫెల్ లాంటి ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే సుదీర్ఘ బోధానానుభవం కలిగిన ఉన్నత విద్యావంతులతో విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా వారి పరిణతి పెంచే విధంగా పుస్తకాలు, పాఠ్యాంశాలు ప్రామాణికత కలిగి ఉండేవి. సిసిఇలో అర్హత, అనుభవం లేని కాపీ, పేస్ట్ మేధావులను రచయితలుగా మార్చడంతో, తమ పెత్తాన్నంత పాఠ్యాంశాలుగా రాయడంతో బోధించాల్సిన సిలబస్ విపరీతంగా పెరిగిపోయి పాఠ్యాంశాల తయారీలో పూర్తిగా శాస్త్రీయత లోపించి విద్యార్థులకు అటు అర్థం కాక, ఇటు చదువు రాక విద్యావ్యవస్థ సర్వనాశనమైంది. అక్షరాల నుండి, పదాలు, వాక్యాలు నేర్చుకొనే విధానానికి స్వస్తి చెప్పి, వాక్యాల నుండి పదాలు, అక్షరాలు నేర్చుకోవాలని కొత్తగా సూత్రీకరించడంతో మొత్తం బెడిసికొట్టి పేద విద్యార్థులకు చదువు రాకుండా పోయింది. మీరు చదువు గిట్లనే నేర్చుకున్నారాఅయ్యా అంటే ఏ సమాధానం రాదు! బ్యాగ్ బరువు తగ్గించాలని కమిషన్ చెబుతూ, నో బ్యాగ్ డేలు జరుపుతుంటే విపరీతమైన సిలబస్‌పెంచి బ్యాగు బరువు పెంచారు. ఇంటర్, డిగ్రీ, పి.జి పాఠ్యపుస్తకాలతో లింక్ తెగిపోయింది. ఇవిచదివితే మెడికల్, ఐఐటి సీట్లు అటుంచి ఐటిఐ సీటు కూడా రాదు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సాంఘిక సబ్జెక్టులతో పాటు 1.కళలు, సాంస్కృతిక విద్య, 2.ఆరోగ్య, వ్యాయామ విద్యా, 3.పని, కంప్యూటర్ విద్యా, 4. విలువ విద్య, జీవన నైపుణ్యాలు లాంటి సహ పాఠ్యాంశాలను ప్రారంభించి విద్యార్థిపై భారం పెంచి, బోధకులను నియమించకపోవడంతో, ఈ 11 సంవత్సరాల కాలంలో ఏ పాఠశాలలో వీటిని బోధించకుండానే మార్కు వేస్తున్నారు. జాయ్‌ఫుల్ లర్నింగ్ పేరుతో ప్రారంభించబడిన ఈ ప్రోగ్రాం విద్యార్థికి ఎంజాయ్ లేకుండా చేయడమే కాక యాంత్రికంగా మార్చింది. ఉపాధ్యాయుడు, ఒక గైడ్‌గా, ఏమి బోధించకుండా ఉండాలట! విద్యార్థే అంతా అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం ఎలా సాధ్యం? ఈ విధంగా భారం పెంచి అద్భుతమైన విద్యార్థిని సృష్టించబోతున్నామని అందమైన అబద్ధంతో సమాజాన్ని నమ్మించి సిసిఇని ప్రవేశపెట్టినవారు మోసం చేస్తున్నారు. పరీక్షల్లో సంస్కరణల పేరిట వాటి సంఖ్యను తగ్గించలేదు సరికదా, ఎప్పుడంటే అప్పుడు విద్యార్థికి చెప్పకుండా పరీక్ష పెట్టవచ్చు అనడం ఉపాధ్యాయుడిని, విద్యార్థిని గందరగోళానికి గురిచేయడమే కాకుండా సమయం వృధా అవుతున్నది!



ప్రశ్నపత్రం మొత్తం మార్చి పాఠ్యాంశం బయటి నుండి ప్రశ్నలు ఇచ్చి చిన్నపిల్లలను రాయమంటే ఎలా రాస్తారు? పాఠశాలల్లో నిరంతం ఇచ్చి అన్ని సబ్జెక్ట్‌ల ప్రాజెక్ట్ పనులతో విద్యార్థి కంప్యూటర్ సెంటర్స్ చుట్టే తిరుగుతూ వేల రూపాయలను దోచిపెడుతున్నామని తల్లిదండ్రులు అభిప్రాయపడటం ఒక యూనియన్ అధ్యయనంలో తేలింది. ఈ విధానంలో ప్రవేశపెట్టిన పనుల వలన విద్యార్థిపై మానసిక ఒత్తిడి బాగా పెరిగి చదవడం, రాయడంలో వెనుకబడుతున్నాడు. పాఠశాలల్లో, ఇంటి దగ్గర కూడా విద్యార్థికి ప్రైవేట్ జీవితాన్ని ఈ విధానం దోచేసింది. దిన, వార, మాస పత్రికలు, గ్రంథాయాలు, ల్యాబ్‌లు, ఇంటర్నెట్ లాంటి సౌకర్యాలు అందుబాటులో లేని చోట ప్రాజెక్ట్ పనులు ఎలా సాధ్యం? అంతేకాదు ప్రతి ఉపాధ్యాయుడు తమ తమ సబ్జెక్ట్‌లకు చెందిన పనులను పదే పదే అడగడంతో ఆ బాధలు భరించలేక విద్యార్థులు పాఠశాలకు రోజుల తరబడి హాజరు కావడం లేదనేది ఆ యూనియన్ అధ్యయనంలో తేలింది. ప్రైవేటు పాఠశాలలు చదవడం, రాయడానికి ప్రాధాన్యత ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సిసిఇ, పరీక్షల విధానం ద్వారా మోక్షం వెతుకుతున్నారు. ప్రతి సంవత్సరానికి 4 ఫార్మెటీవ్, 2 సమ్మెటీవ్ పరీక్షలు. 4.ఎఫ్ఏల నుండి 20 ఇంటర్నల్ మార్కులు వేయడానికి ప్రైవేటు పాఠశాలలకు సిసిఇ ఒక ఆదాయవనరు. కొన్ని పాఠశాలల వారైతే దీనిని పాఠశాల ఫీజులో భాగం చేశారు. అమ్మాయిలకు అనేక ఇబ్బందులు, వేధింపులతో సిసిఇ గుదిబండగా మారింది. కుల జాఢ్యం కూడా ఇందులో తగలబడి, హోదాలు, పలుకుబడి, పైరవీల వారీగా మార్కులు పడుతున్నాయి. 60 శాతం ప్రైవేటు పాఠశాలలు దీని పరంగా ఏ రికార్డు నిర్వహించడం లేదని తనిఖీ బృందాల అధ్యయనంలో వెల్లడైంది. ఈ పనులను సకాలంలో పూర్తి చేసి సమర్పించని విద్యార్థులను ఉపాధ్యాయులు మందలించారని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు జరిగి, తప్పు ఉపాధ్యాయుని మీదకు నెట్టి విద్యాశాఖాధికారులు బలిచేశారు. సి.సి.ఇలో గ్రేడింగ్ పద్ధతి చాలా విచిత్రంగా ఉంటుంది. ఈ విధానంలో ఎక్కడ కూడా ఒక సబ్జెక్ట్‌లో మార్కులు ఎన్నివచ్చాయో ఎవ్వరికి తెలియనివ్వరు. అన్ని సబ్జెక్ట్‌లలో 92పై బడిమార్కులు వచ్చి ఒక దానిలో 92కు లోపల వస్తే అతని సి.జి.పి.ఏ 10/10 అవకాశం లేదు. 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికంటే 9.8, 9.7సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికి మొత్తం మార్కులు ఎక్కువగా కూడా ఉండే అవకాశంఉంది. దీనిని బట్టి అర్థమయ్యేదేమిటంటే మార్కులు ఎక్కువ వచ్చిన వానికంటే కూడా 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థిని తెలివైన విద్యార్థిగా ఈ విధానం ద్వారా దీనిని ప్రవేశపెట్టిన మేధావులు గుర్తిస్తున్నారు. ఇది ప్రైవేటు పాఠశాలల ప్రచారానికి బాగా ఉపయోపడుతున్నది. సిసిఇకి ఉన్నతి, ఎఫ్.ఎల్.ఎన్ లాంటి అనేక ప్రోగ్రాములు తెచ్చి ట్రైనింగ్‌లు ఇవ్వడం వల్ల పాఠశాల బోధనా సమయం పూర్తి నాశమవడంతోపాటు, ఎస్.సి.ఇ.ఆర్‌టి.లో డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీస్‌లపై చేరిన కొంతమందికి ఇది ఓ పెద్ద ఆదాయ వనరుగా మారి విద్యాశాఖలో ఓ ముఠా సామ్రాజ్యం సృష్టించబడి ఇంతకాలం రాజ్యమేలింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై చేస్తున్న ప్రయోగాలను ఆపి, సిసిఇని రద్దు పరిచి సెమిస్టర్ విధానం లేదా పాత విధానం ప్రవేశపెడుతూ, కొత్త పాఠ్యపుస్తకాలను నిపుణులతో రాయించి, విద్యార్థిపై బ్యాగు బరువును, పరీక్షల భారాన్ని తగ్గించి చదవడానికి, రాయడానికి ప్రాధ్యాన్యత ఇచ్చినప్పుడే పాఠశాలవిద్యావ్యవస్థ గాడినపడి విద్యార్థులకు నాలుగు అక్షరాలు వస్తాయి. పాపం చిన్న పిల్లలకు వాళ్లపై జరుగుతున్న ప్రయోగాలుతెలియవు. వాళ్ల అభిప్రాయలు అడిగే వాళ్లలేరు, వాళ్లకు తెలియజెప్పే వాళ్లలేరు. వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రయోగాల విషయంలో కళాశాల విద్యార్థుల్లాగా వాళ్లకు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం తెలియదు. ●

# కొత్త నేర చట్టాలు.. జులై నుంచి అమల్లోకి

## నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:**మూడు నేర చట్టాలు ఈఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు కేంద్రం అధికారికంగా ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి,నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం -1872ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగర్ సురక్షా సంహిత,భారతీయ సాక్ష్య చట్టాలను వర్తింపజేయనున్నారు. గతేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ మూడు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఉభయ సభల ఆమోదం అనంతరం డిసెంబర్ 25న రాష్ట్రపతి సంతకంతో అవి చట్టరూపం దాల్చాయి. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులతో నేర బిల్లులను కొత్తగా తెచ్చామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈబిల్లులు ఆమోదం సందర్భంగా పార్లమెంట్‌లో తెలిపారు. ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వడంతో పాటు రాజద్రోహం వంటి పదాలను తొలగించామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చామని వివరించారు. భారతీయ భావనతో న్యాయ వ్యవస్థ ఉండేలా బిల్లులను తెచ్చామని బానిసత్వ భావన నుంచి విముక్తి కల్పించామని చెప్పారు. పాతచట్టంలో అత్యాచారానికి 375,376 సెక్షన్లు ఉండేవి. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 63గా పేర్కొన్నారు. పాత చట్టంలో హత్యకు 302 సెక్షన్ ఉండగా.. కొత్త బిల్లులో దానిని 101 సెక్షన్‌గా పెట్టారు. కిడ్నాప్‌నకు పాత చట్టంలో 359వ సెక్షన్ ఉండేది. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 136 కిందచేర్చారు. ఏయే బిల్లులో ఏముందంటే.. న్యాయ సంహిత బిల్లులో కొత్తగా 20 నేరాల చేర్పు, ఐపీసీలోని 19 నిబంధనల తొలగింపు, 33నేరాల్లో జైలు శిక్ష పెంపు, 83 నేరాల్లో జరిమానా పెంపు, 23నేరాల్లో తప్పనిసరి కనీస శిక్ష విధింపు, కొత్తగా 6 నేరాల్లో సమాజ సేవా శిక్ష, పిల్లలకు నిర్వచనం, జెండర్‌లో ట్రాన్స్ జెండర్ల చేర్పు,దస్త్రాలుగా ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డుల పరిగణన, చరాస్తికి విస్తృత నిర్వచనం, మహిళలు, పిల్లలపై నేరాలకు కొత్త అధ్యాయం, నేరప్రయత్నం, ప్రేరణ, కుట్రకు ప్రత్యేక అధ్యాయం. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద చర్యలు, హిట్ అండ్ నర్,మూక దాడి పిల్లలను నేరాలకు వినియోగించడం, మహిళలను వ్యభిచార వృత్తిలో దింపడం గొలుసు దొంగతనం విదేశాల్లో నేరాలను ప్రోత్సహించడం, భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ఐక్యతను దెబ్బ తీయడం,ఫేక్ వార్తలను ప్రచురించడం వంటి నేరాలకు నిర్వచనం, ఆత్మహత్యకు ప్రయత్నించడం నేర జాబితానుంచి తొలగింపు, 44చోట్ల కోర్ట్ ఆఫ్ జస్టిస్ స్థానంలో కోర్టు అని వాడుక. పిల్లలు అనే పదానికి బిల్లు మొత్తంలో ఏకీకృత నిర్వచనం, 12చోట్ల డీనోట్స్ స్థానంలో మీన్స్ వాడుక దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీ వాడుక. దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీవాడుక, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలో మేజిస్ట్రేట్ విధించే జరిమానా పరిమిత పెంపు, నేరాంగీక పరిధి విస్తరణ. గతంలో 19 నేరాలుండగా ప్రస్తుతం 10 ఏళ్ల అంతకంటే అధిక శిక్షల కేసులన్నింటికీ వర్తింపు. కొత్తబిల్లులో అత్యాచార కేసు చేర్పు మూడేళ్లలోపు శిక్షలుపడే కేసుల్లో అరెస్టుకు సీనియర్ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి, మొదటి 40 నుంచి 60 రోజులు రిమాండ్‌లో 15 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి. అయితే బెయిలు ఇవ్వడానికి ఇది అడ్డంకికాదు, జప్తు, స్వాధీనం వంటి చర్యలకు విధివిధానాలు, తీర్పు వచ్చేవరకూ స్వయంగా హాజరు కాకపోయినా విచారణకు అవకాశం, దేశమంతా జీరో ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఎఫ్ఐఆర్ నమోదు, మూడు నుంచి ఏడేళ్ల లోపు శిక్షలు పడే కేసుల్లో ప్రాథమిక విచారణకు అనుమతి, దర్యాప్తుల్లో ఫోరెన్సిక్ సాయానికి అనుమతి, తీవ్రమైన నేరాల్లో డీఎస్పీస్థాయి అధికారి దర్యాప్తు, బెయిలుకు అర్థం సరళీకరణ, మొదటి కేసు నిందితుల సత్వర బెయిలుకు అవకాశం, నిర్దోషిగా విడుదల చేయాలని కోరుతూ వేసే కేసుల్లో బెయిలు సరళీకరణ, తొలిసారి నేరంచేసిన వారికివిధించే శిక్షల్లో మినహాయింపు నాలుగోవంతుగానీ, ఆరోవంతుగానీ విధింపు, కేసుల్లో పారదర్శకత, జవాబు దారీతనం, వేగంగా న్యాయంకోసం ఆడియో రికార్డుల పరిగణన, సాక్షులు, నిందుతుల వాంగ్మూలాల ఆడియో, వీడియో రికార్డులకు అవకాశం. ప్రజా ప్రతినిధులు, శాస్త్రీయ నిపుణులు, వైద్యాధికారి సాక్ష్యాలను రికార్డు చేయడానికి అవకాశం. శోధన,సీజ్ చేయడాన్ని విడియోతీసే అవకాశం. క్షమాభిక్ష పిటిషన్ విధి విధానాలు, సాక్షుల రక్షణకు ప్రత్యేక పథకం, మొదలైనవి ఉన్నాయి.



## గిర్ ఆవుల పెంపకంతో మేం ఆర్థికంగా బాగుపడ్డాం

### వారణాసిలో ప్రధానిమోడీతో మహిళా పాడిరైతులు

**వారణాసి, ఫిబ్రవరి 24:** ప్రధాని మోడీ తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా నిర్మించిన అమూల్ బనస్ డైరీ ప్లాంట్‌నుప్రారంభించిన ఆయన స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న కొంతమంది మహిళలతో ముచ్చటించారు. పశువుల పోషణ, దానివల్ల ఆర్థికంగా వారికి చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో సరదా వ్యాఖ్యలుచేసారు. గిర్ ఆవుల పెంపకంతో మా కుటుంబ ఆదాయం పెరిగింది. మేం ఆర్థికంగా ఎదిగాం. ఈ ఆవులు మా కుటుంబంలో భాగం అయ్యాయి. పాలద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళల ఖాతాలోనే జమచేయాలనేది మా ఆలోచన. మీకు ఇపుడు ఆదాయం వస్తోంది కదా ఇంట్లో మీరు దాదాగిరి చేస్తున్నారా, అయితే దీనివల్ల మీ ఇంట్లో ఏదైనా గొడవ జరిగితే మాత్రం మోడీ వల్లే అని అనకూడదు అంటూ సరదాగా అన్నారు. ఆవులతో సెల్ఫీ తీసుకున్నారా అని మోడీ అడిగితే ఆపని ఎప్పుడో చేసామని మహిళలు జవాబిచ్చారు. తన సోషల్‌మీడియా అకౌంట్‌లో వీటిని పోస్టుచేస్తూ మహిళా సాధికారతకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, గిర్ ఆవులు వచ్చిన తర్వాత వారణాసి తల్లులు సోదరీమణుల జీవితాలు మారాయని తెలిసి ఎంతో సంతృప్తిగా ఉందని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాద్యమాల్లో వైరల్ అయ్యాయి. గుజరాత్‌కు చెందిన మేలుజాతి రకమైన గిర్ ఆవులు భారత్‌తోపాటు అమెరికా,మెక్సికో వంటి దేశాల్లో కూడా చాలా పాపులర్, రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కింద కేంద్రం వీటిని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొంతమంది మహిళలకు అందిస్తోంది. తాజాగాప్రధాని ముచ్చటించిన మహిళలు ఈ పథకం కింద గిర్ ఆవులను పోషిస్తున్నవారే.



## బాలరామునికి నేపాల్ నుంచి కానుకలు!

**కట్మాండు,ఫిబ్రవరి 24:** అయోధ్యలో నూతన రామాలయం ప్రారంభమైంది. మొదట బాల రాముని దర్శనం కోసం భక్తులు బారులు తీరుతున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా బాలరాముని దర్శనం కోసం జనం తరలివస్తున్నారు. తాజాగా నేపాల్ విదేశాంగ మంత్రి ఎన్.పి.సౌద్ అయోధ్యలో బాలరాముణ్ణి దర్శించుకునేందుకు వచ్చారు. ఆయన తనతో పాటు బాలరామునికి ఐదు కానుకలు తీసుకువచ్చారు. అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయంలో నేపాల్ విదేశాంగ మంత్రికి యూపీకి చెందని సీనియర్ అధికారులు స్వాగతం పలికారు. నేపాల్ విదేశాంగ మంత్రితో పాటు ఆయన భార్య జ్యోత్స్నా సౌద్ కూడా అయోధ్యకు వచ్చారు. ఈ దంపతులు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేపాల్ విదేశాంగ మంత్రి రామ్‌లల్లాకు ఐదు రకాల వెండి ఆభరణాలను సమర్పించారు. వీటిలో విల్లు,గద, కంఠహారం,చేతులు,కాళ్లకు ధరించే కంకణాలు మొదలైనవి ఉన్నాయి. విదేశాంగ మంత్రి సౌద్ అయోధ్యను సందర్శించడానికి వచ్చిన నేపాల్ ప్రభుత్వ తొలి మంత్రి. ఆయన సరయూనది ఒడ్డున సాయంత్రం జరిగే హారతిలో కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే హనుమాన్ గరి ఆలయాన్ని సందర్శిస్తారు.

## యుపి జోడోన్యాయ్‌యాత్రలో పాల్గొన్న ప్రియాంక



**లక్నో, ఫిబ్రవరి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర శనివారం రాష్ట్రంలోని మొరాదాబాద్‌నుంచే మళ్లీ ప్రారంభించారు. ఈసారి యాత్రలో యుపి ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొనడంతో యాత్రకు ప్రాధాన్యత పెరిగింది. అమ్రోహా, సంభల్, బులంద్‌శహర్, ఆలిఘర్, హత్రాస్, ఆగ్రాలమీదుగా వెళ్లే యాత్ర పొడవునా ఆమె పాల్గొంటున్నట్లు ప్రకటించారు. జోడోన్యాయ్ యాత్ర ఫతేపూర్‌సిక్రీవద్ద ఆదివారం ముగుస్తుంది. రాహుల్ జిందాబాద్; ప్రియాంక జిందాబాద్ అంటూ కార్యకర్తలు, ప్రజలనుంచి పెద్ద ఎత్తున ప్రశంసలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ యాత్రపొడవునా కేడర్ నినాదాలతో ఆప్రాంతాలన్ని దద్దరిల్లిపోయాయి. మొరాదాబాద్‌నుంచి విభిన్నప్రాంతాల మీదుగా రాహుల్‌యాత్ర విజయవంతంగా సాగింది.

సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కూడా ఆగ్రానుంచి రాహుల్ యాత్రలో పాల్గొంటానని ప్రకటించారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల కోసం యుపిలో సీట్ల పంపకాలను కూడా చేపట్టాల్సి ఉంది. ఆదివారం రోజున యాత్ర రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో బ్రేక్ ఇస్తుంది. అలాగే ఈనెల 26నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ యాత్రకు బ్రేక్‌ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈలోపు కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఈనెల 27, 28 తేదీల్లో రాహుల్ ప్రసంగించాల్సి ఉంది. తిరిగి ధోల్‌పూర్‌నుంచి మార్చి 2వ తేదీ బయలుదేరుతుంది. మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశించి మోరేనా, గ్వాలియర్, శివ్‌పురి, గుణ, షాజాపూర్; ఉజ్జయిన్ జిల్లాల్లో పర్యటిస్తుంది. మార్చి 5వ తేదీ ఉజ్జయిన్‌లోని మహాకాళేశ్వర్ దేవాలయంలో రాహుల్ ప్రార్థనలు నిర్వహిస్తారు. గతంలో భారత్‌జోడో యాత్రలో కూడా రాహుల్ మహాకాళేశ్వర్ దేవాలయంలో పూజలునిర్వహించారు.



## గాజాను డీమిలిటరైజేషన్ చేస్తాం

### ఇజ్రాయెల్ ప్రధాని సంచలన నిర్ణయం

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 24:** 2023 అక్టోబర్ 7వ తేదీ నుంచి హమాస్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం అందరికీ తెలుసు. ఉగ్రవాద సంస్థ అయిన హమాస్ అంతం చేయడమే లక్ష్యంగా.. గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ యుద్ధం తర్వాత గాజా పరిస్థితి ఏమిటి? ఇన్నాళ్లూ హమాస్ పాలించిన ఆ ప్రాంతాన్ని యుద్ధం తర్వాత ఎవరుపాలిస్తారు? అనే ప్రశ్నలు తలెత్తాయి. మొదట్లో ఇజ్రాయెల్ తీరు చూసి, ఆ దేశమే గాజాను తన అధీనంలోకి తీసుకోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు అదే నిజమైంది. యుద్ధం ముగిశాక గాజాను ఎలా నియంత్రించాలన్న ప్రణాళికకు సంబంధించి .. ఓ కీలక పత్రాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు 'వార్ కేబినెట్' ముందు ఉంచారు. ఆ పత్రంలో.. గాజాను డీమిలిటరైజేషన్ చేస్తామని బెంజిమిన్ కుండబద్ధలు కొట్టారు. అంతేకాదు.. భద్రతతోపాటు పాలనా వ్యవహారాలను పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌తో పాటు గాజా, జోర్డాన్ పశ్చిమాన ఉన్న భూభాగాలపై భద్రతా నియంత్రణను ఇజ్రాయెల్ నిర్వహిస్తుందని చెప్పారు. అలాగే.. పాలస్తీనాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించడాన్ని ఆయన తిరస్కరించారు. గాజాలో శాంతిభద్రతలను కాపాడుతూ హమాస్ పాలనను భర్తీ చేసేందుకు స్థానిక ప్రతినిధులతో కలిసి చేస్తామని తెలిపిన నెతన్యాహు.. ఉగ్రవాద గ్రూపులతో సంబంధం లేనివారితో కలిసి నడు స్తామని స్పష్టం చేశారు. గాజా-ఈజిప్ట్ సరిహ ద్దులో ఇజ్రాయెల్ తన ఉనికిని కలిగి ఉందని.. రాఫా క్రాసింగ్‌తోపాటు స్థానికంగా స్మగ్లింగ్ ప్రయత్నాలను నిరోధించేందుకు తాము ఈజిప్టు, అమెరికా దేశాలకు సహకరిస్తామని వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని మూసివేయాలని ప్రతిపాదించారు. దానిస్థానంలో ఇతర అంతర్జాతీయ సహాయ బృందాలను కొనసాగించాలని చెప్పుకొచ్చారు.

## బడ్జెట్ జాప్యానికి కారణాలు తెలపాలి



### 19న కేంద్రం ఆమోదిస్తే ఎందుకు జాప్యం జరిగింది?

### ఢిల్లీ సిఎం కేజ్రివాల్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ ఘాటులేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** మద్యం కుంభకోణంతో ఇరుకున పడిన ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్‌నుంచి మరో చిక్కు వచ్చిపడింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో గల జాప్యానికి కారణం తెలియజేయాలంటూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు లేఖరాసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా తనలేఖలో కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా అకారణంగా బడ్జెట్‌ను జాప్యంచేసారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ నిధులపై వివరణ కోరే హక్కు ఉంటుందని ఆయన అన్నారు. కాగ్ ఐదు నివేదికలను అనుసరించి కూడా ఆయన ప్రస్తావిస్తూ ఢిల్లీ ఆర్థికమంత్రి అతిషి వద్ద 2023 ఆగస్టు నుంచి పెండింగ్‌లో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీనే బడ్జెట్ సమావేశాలను మార్చి మొదటి వారం వరకూ పొడిగించామని, ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆర్థిక నివేదికలు ఖరారుచేయడంలో కొంత జాప్యం జరగడంవల్లనే బడ్జెట్ సమావేశాలు పొడిగించినట్లు తెలిపారు. గవర్నర్ తన లేఖలో బడ్జెట్ అంశాలనుప్రస్తావిస్తూ కేంద్రం నుంచి 19వ తేదీనే క్లియరెన్స్ వచ్చినట్లు తనవద్ద సమాచారంఉందని అయితే ఎందుకు బడ్జెట్ ప్రవేశపెట్టడం జాప్యం జరిగిందని వివరణ ఇవ్వాలనికోరారు. 19వ తేదీనే కేంద్రం బడ్జెట్‌ను ఆమోదించిందని, మూడు రోజుల తర్వాత ఢిల్లీప్రభుత్వం ఆ సమాచారం చెప్పిందని, ఆతర్వాతకూడా ఎలాంటి కారణం లేకుండానే బడ్జెట్‌ను స్తంభింపచేసారని తెలిపారు. ఢిల్లీప్రజల ప్రయోజనాలకోసం వార్షిక ఆర్థిక నివేదికను సాధ్యమైనంత త్వరగా ఆమోదించి అమలుకు తీసుకురావాల్సి ఉందని సక్సేనా అన్నారు. అలాగే కాగ్ ఇచ్చిన ఐదు నివేదికలను కూడా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చర్చకు ప్రవేశపెట్టాలని కోరారు. ప్రభుత్వ పనితీరును అంచనావేసే రాజ్యాంగబద్ధమైన కాగ్ సంస్థ నివేదికలను పెండింగ్‌లో ఉంచడం చట్టవ్యతిరేకమని ఢిల్లీ ఎల్జీ తెలిపారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం 24 మంది దుర్మరణం

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 24:** ఉత్తర ప్రదేశ్‌లోని కస్‌గంజ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నేటి ఉదయం 10గం.భక్తులతో నిండిన ఒక ట్రాక్టర్‌ట్రాలీ అదుపు తప్పి పటియాలీ- దరియావ్ గంజ్ రహదారిలోని చెరువులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇప్పటికి 24 మంది మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, పలువురు చిన్నారుల ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## ఛత్తీస్‌గఢ్ నటుడు రాజ్‌పుత్ అరెస్టు

**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** తన సమీప బంధువుని గడచిన 13 ఏళ్లుగా అత్యాచారంచేస్తున్నాడన్న అభియోగాలపై ఛత్తీస్‌ఘర్ నటుడు డైరెక్టర్ నిర్మాత మనోజ్ రాజ్‌పుత్‌ను పోలీసులు అరెస్టుచేసారు. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి 13 ఏళ్లుగా తనను శారీరకంగా వాడుకున్నా డని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. దీనితో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేసారు. దుర్గ్‌జిల్లాలోని ఆయన కార్యాలయంలో ఉండగానే పోలీసులు మనోజ్ రాజ్‌పుత్‌ను అరెస్టుచేసారు. ఈనెల 22వ తేదీనే ఆమె రాజ్‌పుత్ సమీపబంధువు తన ఫిర్యాదులో రాజ్‌పుత్ 2011నుంచి తననున లైంగికంగా వేధించాడని, పెళ్లిచేసుకుంటానని నమ్మించి మరీ తనను శారీరకంగా వాడుకున్నాడని, ఆతర్వాత తాను ముఖం చాటేసాడని ఆరోపించింది. ఆమెచేసిన ఫిర్యాదును తీసుకున్నామని ఎస్‌హెచ్‌ఒ రాజ్‌కుమార్ బోర్జా తెలిపారు. పాతభిలాయి రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఆమెచేసిన ఫిర్యాదుపై కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని, ముందుగా ప్రాథమికంగా రాజ్‌పుత్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఐపిసిలోని రేప్, అసహజ శృంగారం, భయకంపితులను చేయడం వంటి నేరాలతోపాటు పోక్సో చట్టాన్ని కూడాప్రయోగించినట్లు తెలిపారు.

## 100 సీట్లతో బిజెపి తొలిజాబితా సిద్ధం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** లోక్‌సభ ఎన్నికలకోసం మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వచ్చేస్తుందన్న ప్రచారంతోను రాజకీయ పార్టీల ముందస్తు అంచనాలతో తల్లకిందు లవుతుండగా కేంద్రంలోని ఎన్డీయే ప్రధాన పక్షం బిజెపి తొలివిడతగా 100 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తుందని వినిపిస్తోంది. ఈ జాబితాలోనేన ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వంటివారిపేర్లు ఉంటాయని తెలుస్తోంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ వచ్చే గురువారం ఇదే విషయమై సమావేశం అవుతుంది. ఆ తర్వాతనే మొదటి జాబితాను ఆరోజే ప్రకటిస్తారని అంచనావేస్తున్నారు. అధికారపార్టీకి ఈ సారి ఎన్నికల్లో మొత్తం 543 సీట్లలో 370స్థానాలుగెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉంది. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయేకు 400 స్థానాలవరకూ రావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. పార్లమెంటు ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యనక్రమంలోకూడా ప్రధానిమోడీ మాట్లాడుతూ దేశం మూడ్ ఎలా ఉందో తెలుస్తోందని, ఎన్డీయే పరంగా 400 స్థానాలు గెలుస్తుందని, బిజెపి ఒక్కపార్టీకే 370 స్థానాలు లభిస్తాయని ప్రకటిం చారు. అంతేకాకుండా పదేపదే ప్రస్తావిస్తూ అబ్‌కీబార్ 400 పార్ అన్న



## పాకిస్థాన్‌పై ఇరాన్ సర్జికల్ స్ట్రైక్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** బలూచిస్థాన్‌లోని ఉగ్రవాద గ్రూప్‌పై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా పాక్ జరిపిన దాడితో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి మిలిటరీ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఉగ్ర సంస్థ 'జైష్ అల్ అదిల్' కమాండర్ ఇస్మాయిల్ షాభక్ష్ హతమైనట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. అతడి అనుచరులు కొందరిని కూడా అంతమొందించినట్లు పేర్కొంది. గత నెల కూడా ఇరాన్ ఈ తరహా దాడులు చేసింది. బలూచిస్థాన్ ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా 'జైష్ అల్ అదిల్' ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యాలయాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఆ మరుసటిరోజే పాక్ ప్రతీకార దాడులుచేపట్టింది. ఇరాన్‌లోని సిస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. 'జైష్ అల్ అదిల్' సున్నీ మిలిటెంట్ గ్రూపు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తూ ఇరాన్‌లోని సిస్థాన్-బలూచిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పశ్చిమాసియాలో హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## సింగిల్‌పంచ్ పద్ధతివల్లనే నవాల్ని మృతి

### రష్యాలో హక్కుల సంస్థ వెల్లడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నిని ఆతని గుండెపై వేసిన సింగిల్‌పంచ్‌తోనే అంతమొందించారని, ఈ విధానాన్ని కెజిపి చిరకాలంగా వినియోగిస్తోందని హక్కుల కార్యకర్త ఒకరు ఆరోపించారు. రష్యా అధికారులు ఇప్పటికీ నవాల్ని మృతదేహాన్ని బంధువులకు అప్పగించలేదు. వారం రోజుల నరకితం ఆర్కిడిక్ పీనల్ కాలనీలో నవాల్ని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినప్పటికీ అధికారులు వారి కుటుంబసభ్యులకు అందచేయలేదు. సమాచారంకూడా ఇవ్వలేదన్న ఆరోపణలున్నాయి. నవాల్నిపై వివిధ కేసులు నమోదుచేసి ఆయనకు 30 ఏళ్లపాటు జైలులోనే ఉండేవిధంగా రష్యా అధికారులు అక్రమ కేసులు బనాయించారని హక్కుల సంఘం కార్యకర్త ఆరోపించారు. కెజిబిలోని స్పెషల్ ఫోర్స్ డివిజన్ సిబ్బంది ఈ పాతపద్ధతిని ఎప్పటినుంచో వాడుతున్నారని హక్కుల గ్రూప్ గులాగు డాట్‌నెట్ ఆరోపించింది. తమకు పీనల్‌కాలనీనుంచే సమాచారం అందిందని పేర్కొంది. ఛాతిపై బలంగా వేసే ఒక్కగుద్దుతోనే ప్రాణం పోయే విధంగా వారుప్రత్యేక గ్రూప్‌కు శిక్షణ ఇస్తారని, కెజిబికి ఈ శిక్షణ హాల్‌మార్క్‌గా ఉంటుందని గులాగుడాట్‌నెట్ ప్రతినిధి ఓసెచ్‌కిన్ తెలిపారు. పాత సోవియట్ కాలంనాటి కెజిబి విధానాలు అత్యంత భయకంపితులను చేసేవిధంగా ఉంటాయి. 1991 డిసెంబరులో అధికారికంగానే కెజిబిని రద్దుచేసారు. ఆ తర్వాత రష్యా ఈ వ్యవస్థకు ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌గా అమలుకు తెచ్చింది. ఆ తర్వాత ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఎఫ్ఎస్‌బిగా నామకరణంచేసింది. 47 ఏళ్ల నవాల్ని తలను బహిరంగప్రదేశంలో ఉంచారని, అత్యంత శీతల ఉష్ణోగ్రతల్లో ఉంచుతూ ఆతని మృతదేహాన్ని మరింత క్షీణించేవిధంగా చర్యలుచేపట్టారని ఆరోపించారు.

శీతల వ్యవస్థలో ఉంచడంద్వారానే ఆతని మృతదేహాన్ని ధ్వంసంచేయాలనిచూసారని, దీర్ఘకాలం ఉంచితే రక్తకప్రసరణ అత్యంత కనిష్టస్థాయికి చేరిపోతుందని ఓసెచికిన్ తెలిపారు. ఆ తర్వాత సెకన్లలోనే ఆ వ్యక్తిని చంపివేయవచ్చని జైలు నుంచే తమకు సమాచారం అందించారన్నారు. జైలులో చనిపోయినవారి మృతదేహాలను సహజంగా విదేశీ మెడిసిన్‌బ్యూరోకు తీసుకెళతారని, కానీ నవాల్ని మృతదేహాన్ని క్లినికల్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆతని మృతదేహంపై ఉన్న మచ్చలను తుడిచివేసేందుకే ఈ చర్యలు చేపట్టారని ఆరోపణలున్నాయి. ఆర్కిటిక్‌జైలులోనే నవాల్నిని ఖననంచేస్తామని నవాల్ని తల్లికి తెలిపారని కూడా హక్కులసంస్థ ప్రతినిధి తెలిపారు. నవాల్ని భార్య యూలియా ఒక విడియో విడుదలచేస్తూ తన భర్తమృతదేహం వెంటనే అప్పగించాలని, ఖననంచేసుకునేందుకు తమకు అందించాలని, పుతిన్ రాక్షసవైఖరితో కనీసం శవాన్ని కూడా మాయంచేస్తున్నారని ఆరోపించింది.

## 36 శాతం అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24:** రాజ్యసభ ఎన్నికల్లో పోటీ పడుతున్న 58 మంది అభ్యర్థుల్లోన 21మంది (36శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ ఎన్నిలకు సంఘం సిద్ధమైంది. ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. 15 రాష్ట్రాల నుంచి పోటీలో ఉన్న మొత్తం 59 మంది అభ్యర్థుల్లో ఒకరి వివరాలు మినహా, మిగిలినవారిలో 21 మంది (36శాతం) పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.

'అసోసియేషన్ ఫర్ డెమెక్రటిక్ ఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్‌లు.. అభ్యర్థుల స్వీయ ప్రమాణ పత్రాలను విశ్లేషించి ఈ వివరాలు వెల్లడించాయి. పోటీదారుల సగటు ఆస్తులు రూ.127.81కోట్లుగా ఉన్నట్లు తెలిపాయి. డాక్యుమెంట్స్ సరిగా స్కాన్ చేయనందున కర్ణాటక నుంచి పోటీ చేస్తున్న జీసీ చంద్రశేఖర్ వివరాలను పరిగణలోకి తీసుకోలేదు. తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించిన 36శాతం మంది 17 శాతం అభ్యర్థులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఒకరిపై హత్యాయత్నానికి సంబంధించిన కేసు కూడా ఉంది,

### సగటు ఆస్తులు రూ.127కోట్లు

మొత్తం 58మందిలో 12 మంది (21శాతం) కోటీశ్వరులు, వారు రూ.100కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నవారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి (రూ.1,872కోట్లు),సమాజ్ వాదీ పార్టీ నేత జయా బచ్చన్(రూ.1,578కోట్లు),కర్ణాటక జేడీఎస్‌కు చెందిన కుపేంద్ర రెడ్డి (రూ.871కోట్లు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు.మధ్యప్రదేశ్ నుంచి బీజేపీ అభ్యర్థి బాలయోగి ఉమేశ్‌నాథ్ (రూ.47 లక్షలు) పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్న అదే పార్టీనేతలు సమిక్ భట్టాచార్య, సంగీతలు (రూ.కోటి) తక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు.17శాతం మంది 5వ తరగతి నుంచి 12 వరకు విద్యార్హత కలిగినవారు, 79శాతం మంది గ్రాడ్యుయేట్, ఆపై డిగ్రీలు పూర్తిచేశారు.మెజార్టీ పోటీదారులు (76శాతం) ..51-70 ఏళ్ల మధ్యవయస్కులే. 31-50 ఏళ్లలోపు వారు 16శాతం మంది ఉన్నారు. ఐదుగురు 70ఏళ్ల పై బడినవారు. మొత్తం 11 మంది మహిళా అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

# టిడిపి-జనసేన పొత్తులో ఇంకా తేలని గూడెం సీటు



తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి-జనసేన పొత్తులో ఏ పార్టీ అభ్యర్థి బరిలోకి దిగుతారనేది ఇంకా తేలలేదు. ఈ రెండు పార్టీల తరపున టికెట్లు ఆశిస్తున్న ఆశావహులు ఇద్దరు కూడా సీటు నాదంటే నాదని... ఖరారు అయిపోయింది.... అంటూ గత కొంతకాలంగా ప్రచారం చేసుకుంటున్నారు. అయితే తాజాగా శనివారం తెలుగుదేశం-జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు సంయుక్తంగా ఉండవల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రకటించిన జాబితాలలో తాడేపల్లిగూడెం లేదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 24 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తామంటూ ఐదు స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. అందులో తాడేపల్లిగూడెం లేదు. అలాగే 95 స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించారు. ఇందులోనూ తాడేపల్లిగూడెం లేదు. ఈ రెండు పార్టీల నుంచి టిక్కెట్ కోసం ఆశావహుల నుంచి గట్టి పోటీ ఉండడం, అధినాయకుల నుంచి కూడా హామీలు ఉండడం, మరోవైపు బిజెపి కూడా తాడేపల్లిగూడెం సీటు ఆశిస్తూ ఉండడంతో టిడిపి-జనసేన పార్టీలు ఎటు తేల్చుకోలేక ప్రస్తుతానికి ఉమ్మడి తొలి జాబితాలో తాడేపల్లిగూడెం సీటుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయారని పరిశీలకులు భావిస్తున్నారు. టిడిపి-జనసేన తో పాటు బిజెపి కూడా పొత్తులో భాగస్వామి అయితే తాడేపల్లిగూడెం నుంచి బిజెపి పోటీలోకి దిగే అవకాశం



లేకపోలేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి తాడేపల్లిగూడెం సీటుపై టిడిపి-జనసేన కూడా ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు

వార్త

## పంచారామ క్షేత్రంలో విప్ గ్రంధి శ్రీనివాస్ దంపతుల ప్రత్యేక పూజలు.



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :మాఘమాసం శుక్లపక్షం పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పంచారామ క్షేత్రం లో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం ఐదు గంటల నుండి పంచారామ క్షేత్రమైన సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో పాటుగా అన్నాభిషేకం, రుద్ర పాశుపత హెూమం నిర్వహించారు. 11 మంది రుత్వికలతో రుద్ర పాశుపత హెూమం, పాశుపత పూర్వక మహాభిషేకం, ఏకాదశ పూర్వక అభిషేకం జరిగాయి. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ మహాదేవుడిని, పార్వతి, అన్నపూర్ణమ్మ అమ్మవార్ల ను ప్రత్యేకంగా పూజించినట్లు ఆయన వెల్లడించారు.

## 29 లోగా వ్యాపార, వాణిజ్య సంస్థలు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి : కార్మిక శాఖ డిసిఎల్ వెల్లడి

ప్రభాతవార్త–ఏలూరు :ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని దుకాణం, వాణిజ్య సంస్థల యజమానులు ఈ నెల 29వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏలూరు కార్మికశాఖ ఉప కార్మిక కమీషనర్ పి.శ్రీనివాస్, శనివారం తెలిపారు. ఉద్యోగులు కలిగిన, ఉద్యోగులు లేని సొంత వ్యాపార దుకాణాలు, సంస్థలు కూడా ఈ లైసెన్స్ పొందాలన్నారు. సమీప గ్రామ సచివాలయంలో, మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికులను నియమించుకొనే సంస్థలు, పరిశ్రమలు కూడా తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇంటిగ్రేషన్ రిజిస్ట్రేషన్ చట్టం, 2015 క్రింద ఒకే రిజిస్ట్రేషన్ సెర్తిఫికెట్ ను పొందే వెసులుబాటు ఉందని డిసిఎల్ శ్రీనివాస్ చెప్పారు.



## ఈనెల 26న పోలీసు స్పందన తణుకులో

భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆలోచనతో, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఈనెల 26వ తేదీన జరగనున్న స్పందన కార్యక్రమమును తణుకు లోని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కావున పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు ఈ స్పందన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఏలూరులో టిడిపి-జనసేన అభ్యర్థిత్వంపై ఉత్కంఠకు తెర..!

-పొత్తులో భాగంగా ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా బడేటి చంటిని బరిలో నిలిపిన అధిష్టానం

-చింతలపూడి సొంగా రోషన్ కుమార్, నూజివీడు పార్థసారథికి కేటాయింపు

-ఆశావహుల ఊహాగానాలకు తెరదింపిన ఉమ్మడి పార్టీల నేతలు



ప్రభాతవార్త–ఏలూరు :ఎట్టకేలకు పొత్తుల్లో భాగంగా టిడిపి–జనసేన పార్టీలు తమ అభ్యర్థుల ఉమ్మడి మొదటి జాబితాను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి ప్రకటించడంతో కొంతమేర ఆశావహుల ఊహాగానాలకు తెరదించి నట్లయింది. మొదటి విడతలో ఏలూరు జిల్లాలోని ఏలూరు, చింతలపూడి, నూజివీడు నియోజకవర్గాలకు టిడిపి అధిష్టానం తమ అభ్యర్థులను ప్రకటించింది. మలి విడతలో కైకలూరు, దెందులూరు, పోలవరం, ఉంగుటూరు నియోజవర్గాలు ప్రకటించనున్నారు. అయితే ముందుగానే అనుకున్నట్లు చింతలపూడికి సొంగా రోషన్ కుమార్, నూజివీడు నియోజకవర్గానికి కొలుసు పార్థసారథిలను కేటాయించినప్పటికీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంపై మాత్రం ఆద్యంతం ఉత్కంఠ నెలకొంది. గత కొంతకాలంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ సీటును పొత్తుల్లో భాగంగా జనసేనకు కేటాయిస్తారనే ప్రచారాన్ని జనసేన నేతలు తీసుకువెళ్లడంతో ప్రజల్లో కొంత గందరగోళానికి దారితీసింది. అదే సమయంలో గత ఏడాది నుండి ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటూ టిడిపి పార్టీ బలోపేతానికి బడేటి చంటి తన కార్యకర్తలతో శక్తివంచన లేకుండా కృషి చేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రతినిత్యం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రాంతాలన్నీ కలియ తిరుగుతూ తనదైన శైలిలో ప్రచార కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చారు. పొత్తుల భాగంగా టిడిపి–జనసేన తరఫున ఏ అభ్యర్థిని ప్రకటించినా రెండు పార్టీలు సంయుక్తంగా ఆ యొక్క అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించే బాధ్యత చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగానే గతంలో సైతం ఏలూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని టిడిపి ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్

7వ పేజీలో

## జంగారెడ్డిగూడెం డీఎస్పీగా రవిచంద్ర



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపడానికి జిల్లా ఎస్పీ, డీఐజీల సహకారం, సూచనలు, ఆదేశాల ప్రకారం కృషి చేస్తానని జంగారెడ్డిగూడెం డీఎస్పీ ఉప్పులూరి రవిచంద్ర తెలిపారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీగా ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను పల్నాడు దిశా డిఎస్పీగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చానన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌లోని సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గంజాయి అక్రమ రవాణాకు అరికట్టడానికి, గంజాయి అమ్మకాలపై తగు చర్యలు చేపడతానని తెలిపారు. పోలీసు వారికి మీడియా సహకారం అందించాలని, తాను కూడా మీడియాకు సహకరిస్తానని డీఎస్పీ రవిచంద్ర తెలిపారు.

# ఉద్దండులైన సీనియర్లే మార్గదర్శకులు

- న్యాయవాదిగా అందే బాపన్న ఆదర్శప్రాయులు

- వృత్తి నైపుణ్యతే ముందడుగు మార్గం - జస్టిస్ శేష సాయి





ప్రభాతవార్త.. నరసాపురం : న్యాయవాద వృత్తి నైపుణ్యం లో సీనియర్ న్యాయవాదులు అవలంభించిన క్రమశిక్షణ, సాంప్రదాయాలను నేటి న్యాయవాదులు పాటిస్తూ ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు కోరారు... శనివారం నరసాపురం లోని న్యాయస్థానాల ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది, స్వర్గీయ అందే బాపన్న చిత్ర పటాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి ఆవిష్కరించారు... ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఉద్దండులైన న్యాయమూర్తులను,న్యాయవాదులను అందించిన ఘన చరిత్ర నరసాపురం బార్ అసోసియేషన్ కు ఉందని తెలిపారు. నరసాపురం న్యాయస్థానం లో అందే బాపన్న అందించిన సేవలు స్ఫూర్తి దాయకమైనవని ఆయన అన్నారు. సీనియర్ న్యాయవాదులు ఓపిక ఉన్నంతవరకూ న్యాయస్థానాలకు వచ్చి సేవలు అందించాలన్నారు.. దీనివల్ల క్రమశిక్షణ, పట్టుదల, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలు కొత్త తరం న్యాయవాదులకు అలవడతాయన్నారు. దానికి జూనియర్ న్యాయవాదులు కూడా సహకారం అందించాలన్నారు.. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య మాట్లాడుతూ నరసాపురంలో న్యాయవాదిగా పనిచేసిన అందే బాపన్న తన తండ్రి కి సమకాలీకురని





గుర్తు చేసారు. న్యాయవాదులు క్రమశిక్షణ తో పనిచేస్తే న్యాయవాద వృత్తి లో రాణించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా అందే బాపన్న జీవిత విశేషాలను వివరిస్తూ రూపొందించిన మాలికను విడుదల చేసిన హైకోర్టు న్యాయమూర్తి మరియు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ బాపన్న గారి జీవన ప్రస్థానాన్ని పరిశీలిస్తే న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు ఎలా గడించవచ్చో అర్థం అవుతుందన్నారు. న్యాయవాదిగా సమాజంపట్ల బాపన్న గౌరవ భావంతో దృష్టి పెట్టారన్నారు.. ప్రజలకు న్యాయసహాయాన్ని అందించడం ద్వారా ఆయన తన పాత్రను సార్థకం చేసుకున్నారని తెలిపారు... హైకోర్టు మరో న్యాయమూర్తి నూనెపల్లి హరనాథ్ మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సభలో ఇంకా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సి.వై.సోమయాజులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు బి.వి.కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, వంగల వెంకటాచార్యులు, చదలవాడ జ్ఞాన ప్రకాష్, అడబాల సుబ్రహ్మణ్యం, చెరుకూరి మురళీ ధర రావు, ఎం.వి.రామారెడ్డి, పోలిశెట్టి రఘురామారావు,పోలిశెట్టి సూరిబాబు,పూరిళ్ళ శ్రీనివాస్ పుప్పాల వెంకట కృష్ణా రావు తదితరులు మాట్లాడారు...సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి పి.విజయదుర్గ, సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆహ్వానితులను బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. జి.కుమార్ వేదికపైకి ఆహ్వానించగా అందే బాపన్న కుమారుడు సీనియర్ న్యాయవాది అందే రాజా వందన సమర్పణ చేసారు... ఈ సందర్భంగా న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ సభ్యులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.


## ఆంజనేయ స్వామి అందరికీ అండ



చాట్రాయి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఆంజనేయ స్వామి అందరికీ అండగా ఉంటారని ఆయన అండదండలతోనే ఈ భూ ప్రపంచంలో అందరూ సుఖశాంతులతో జీవనం సాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి అన్నారు. శనివారం చనుబండ శివారు సూరంపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గ్రామానికి చెందిన జుజ్జురు గురువారెడ్డి నిర్వహించిన హనుమాన్ చాలీసా అన్నదాన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామిని నమ్ముకుంటే ఎటువంటి కష్టాలు దరి చేరవని తెలిపారు. పురాతన ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని ప్రజలు ఆంజనేయస్వామిని నమ్ముకుని నిత్యం స్మరిస్తే సకల పాపాలు హరిస్తాయని అంతేకాకుండా భూత పీడలు దరి చేరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి సి రెడ్డి హైమావతి, చిన్నంపేట సహకార సంఘ అధ్యక్షులు పర్సా చెన్నారావు , గురువారెడ్డి దంపతులు ఆయన కుమారుడు, కోడలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న గ్రూప్-2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్షల నిర్వహణలో భాగంగా ఏలూరు జిల్లాలో పరీక్షలు ప్రశాంతముగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ పరీక్షల సక్రమ నిర్వహణకు వివిధ కార్యక్రమాలను సమన్వయ పరచడానికి జెసిని జిల్లా సమన్వయ అధికారిగా నియమించుట జరిగిందన్నారు. జిల్లాలో గ్రూప్–2 సర్వీస్ పరీక్షకు హాజరు కానున్న 13,977 మంది అభ్యర్థులకు గాను 39 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక్కొక్క చీఫ్ సూపరింటెన్డెంట్, ఒక్కొక్క లైజన్ ఆఫీసర్ చొప్పున 39 మంది చీఫ్ సూపరింటెన్డెంట్లను, 39 మంది లైజన్ ఆఫీసర్లను నియమించుట జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నుండి ఇద్దరు సెక్షన్ అధికారులను కూడా కమీషన్ నియమించిందన్నారు. పరీక్షల మెటీరియల్ పంపిణీ నిమిత్తము 39 పరీక్షా కేంద్రములను 19 రూట్లుగా విభజించి 19 మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గ్రూప్–2 సర్వీస్ పరీక్షకు హాజరు కానున్న అభ్యర్థుల సౌకర్యానికి హెల్ప్ డెస్క్ ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికార్లు కలెక్టరేట్ సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కంట్రోల్ రూమ్ నెం. 9491041436 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికార్లు మరియు వారి మొబైల్ నంబర్లు ఎం. మాధవీలత, సెక్షన్ ఆఫీసర్, ఎపిపిఎస్సి– 9014550897, పి.గిరిజారాణి, సెక్షన్ ఆఫీసర్, ఎపిపిఎస్సి – 9912107709 లకు గ్రూప్–2 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు సహాయం కోసం పై నెంబర్లను సంప్రతించవచ్చున్నారు.



# మద్దిని దర్శించుకున్న డీఎస్పీ రవిచంద్ర




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానానికి శనివారం జంగారెడ్డిగూడెం నూతన సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) నియమితులైన రవిచంద్ర విచ్చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. డీఎస్పీరవిచంద్రకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆ లయ ధర్మకర్తల మల్లిడి బాబి, మానికల బ్రహ్మానందరావు, చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పర్యవేక్షకులు కురగంటి రంగారావుల పర్యవేక్షణలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# కేంద్ర మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ సభను జయప్రదం చేయండి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఈ నెల 27వ తేదిన జరగనున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ సమావేశం కోరింది. శనివారంజంగారెడ్డిగూడెం పట్టణ, రూరల్ బీజేపీ సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. పట్టణ పార్టీ ఇన్‌ఛార్జ్ ఎస్‌ఆర్‌కె.రాజు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మెరియం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ అతిథులుగా పాల్గొని శక్తికేంద్ర ఇన్‌ఛార్జీలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతీ పోలింగ్ బూత్ నుంచి కనీసం పద్నాలుగైనా సభలో పాల్గొనేటట్లు చూడాలని కోరారు. సమావేశంలో కొనకళ్ళ వెంకటేశ్వరరావు, సుధాకర్,శ్రీధర్, బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమ పాలనకు తిరిగి సీఎం జగన్‌ను గెలిపించుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజాసంక్షేమ పరిపాలనకు సీఎం జగన్మోహన్‌రెడ్డిని మనమంతా గెలిపించుకోవాలని వైసీపీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, కంభం విజయరాజులు విచ్చేశారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. కారుమూరి సునీల్ మాట్లాడుతూ తానుఎం.పీ అయిన తర్వాత ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కేంద్రం నుంచి గ్రాంట్లు మంజూరు చేయించడంలో కృషి చేస్తానన్నారు. వైసీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు మాట్లాడుతూ నీతికి, అవినీతికి, ధర్మానికి – అధర్మానికి జాబోయే రోజుల్లో యుద్ధం జరగబోతుందన్నారు. జగన్‌ను మనమంతా గెలిపించుకోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పదమటి గిరిబాబు గౌడ్, కౌన్సిలర్లు మానవత రమణమూర్తి తదితరులు ప్రసంగించారు. సమావేశంలో వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, మండవల్లి సోంబాబు, కౌన్సిలర్లు నేట్రు నబ్బులక్ష్మి, కనమూరి లావణ్య, ఎల్‌వీ ఆర్, పీపీఎన్.చంద్రరావు, కాసర తులసిరెడ్డి, బత్తిన చిన్న, కాసర బన్నీరెడ్డి, షేక్ అక్బర్, గుడాల పార్థసారథి, షేక్ జలాని, గూడపాటి రాధాకృష్ణ చిప్పాడ వెంకన్న, భావన రుషి, తాతకుంట్ల రవికుమార్ తదితరులు ప్రసంగించారు. మెప్మా మహిళలకు చెక్కులను అందజేశారు.

# ఆకివీడు రవీంద్ర భారతిలో సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం



ఆకివీడు. ఫిబ్రవరి 24 .ప్రభాత వార్త : ఆకివీడు లోని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ లో సైన్స్ ఎక్స్పో కార్యక్రమాన్ని ఆకివీడు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ , ప్రిన్సిపల్ సి.హెచ్ .వరదరాజు , డీన్. శ్రీకాంత్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన శనివారం చేసిప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎక్స్ పో ను సందర్శించి విద్యార్థులను అభినందించారు. సత్యనారాయణ విద్యార్థుల కు పలు సూచనలు, సలహాలు, ఇచ్చారు. సందర్శంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా రవీంద్ర భారతి పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల సైన్స్ కు సంబంధించిన 200 ప్రదర్శనలను ప్రదర్శించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ సి.హెచ్. వరదరాజు , డీన్ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉ ద్దేశంతో ఈ కార్యక్రమంలో ఆకివీడు మున్సిపల్ కార్పొరేషన్ ఎం.విశ్వేశ్వరరావు , పాఠశాల జోనల్ ఇంచార్జ్ శివారెడ్డి, ఏఈఓ కేశవరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# తణుకు టిడిపి -జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ ..

## విడివాడకు నిరుత్సాహం... ఉత్సాహంలో టిడిపి -నైరాస్యంలో జనసేన



ఉండ్రాజవరం...,ప్రభాతవార్త : నిన్నటి వరకు టిడిపి జనసే ఉమ్మడి అభ్యర్థిగా విడివాడ రామచంద్రరావు ఉంటారని వస్తున్న ఊహగానాలకు శనివారం ప్రకటించిన టిడిపి జనసేన ఉమ్మడి జాబితాతో తెరపడింది.వారాహి యాత్రలో భాగంగా తణుకు సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ముందుగా సభాముఖంగా విడివాడ రామచంద్రరావు కు క్షమాపణలు చెబుతున్న,పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న విడివాడకు 2019 ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేకపోయాను. టికెట్ ఇచ్చిన వ్యక్తి ఎన్నికలు అవ్వగానే పత్తలేకుండా పోయాడు. టికెట్ రాకపోయినా పార్టీ కోసమే పనిచేస్తున్న విడివాడకు మీ అందరి ముందు క్షమాపణలు తెలియచేస్తున్నాను.అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.వచ్చే ఎన్నికల్లో విడివాడ రామచంద్రరావును గెలిపించాలని తణుకు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ సారి తణుకు నుండి జనసేన తప్పక పోటి చేస్తుందనే నమ్మకంతో జనసేన నేతలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆశలు పెంచుకున్నారు.అనూహ్యంగా శనివారం ప్రకటించిన జాబితాలో తణుకు టికెట్ టిడిపికు కేటాయించడం,విడివాడ రామచంద్రరావు పేరు లేకపోవడంతో జనసేన క్యాడర్ తీవ్ర నిరుత్సాహనికి లోనయ్యారు.

**టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆరిమిల్లి :**

శనివారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలిజాబితాలో తణుకు నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ పేరు ప్రకటించడంతో టిడిపి శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం కలిగించింది. నిన్న మొన్నటి వరకు తమనేతకు టికెట్ వస్తుందో రాదో అన్న సంధిగ్ధం లో ఉన్న క్యాడర్కు తొలిజాబితా లోనే తణుకు టిడిపి అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు ప్రకటించడంతో టిడిపి శ్రేణులు ఆనందోత్సవాలతో సంబరాల్లో మునిగారు.

**మూడవసారి తణుకు బరిలో ఆరిమిల్లి :**

తణుకు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ 2024 ఎన్నికల్లో మూడోసారి బరిలో దిగనున్నారు. 2014 లో తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రత్యర్థి వైసీపీ నేత చీర్ల రాధాకృష్ణపై 30948 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు పొందారు. 2014 ఎన్నికల్లో 2,19,225 మంది ఓటర్లు ఉండగా 1,79,400 (81.83%) ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరిమిల్లి రాధాకృష్ణ1,01,015 (56.31%) ఓట్లు సాధించారు. చీర్ల రాధాకృష్ణ 70,067(39.06%)సాధించారు.

2019 త్రిముఖ పోరులో వైసిపి అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరావు పై 2195 స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచుసారు.

2019 ఎన్నికల్లో తణుకు నియోజకవర్గం లో 2,32,219 ఓట్లకు 1,88,494 (81.17%) పోలయ్యాయు. పోలైన ఓట్లలో వైస్సార్ పార్టీ అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరావు 75,975 (40.31%)ఓట్లు, టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ 73,780 (39.14%), జనసేన అభ్యర్థి పి.వి. రామారావు 31,961(16.96%) ఓట్లు సాధించారు.

**తణుకులో టిడిపి దే హవా :**

టిడిపి ఆవిర్భావం నుండి 1983,1985,1989,1994,1999,2014 ఎన్నికల్లో 6సార్లు టిడిపి విజయం సాధించింది. 2004, 2009లో కాంగ్రెస్, 2019లో వైస్సార్ పార్టీ విజయం సాధించారు.

2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం, టిడిపి, కాంగ్రెస్ త్రిముఖ పోరులో టిడిపి అభ్యర్థి వై. టి రాజా (53211) కాంగ్రెస్ అభ్యర్థి కారుమూరి (51760) పై 1451 స్వల్ప తేడాతో ఓటమి చెందారు. ప్రజారాజ్యం అభ్యర్థి ఆకుల శ్రీరాములు 47,798 ఓట్లు సాధించడం గమనార్హం.

2019 ఎన్నికల్లో టిడిపి, జనసేన, వైస్సార్ త్రిముఖ పోరులో వైసీపీ అభ్యర్థి కారుమూరి పై 2195 స్వల్ప తేడాతో టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి ఓటమి చెందారు.

ఈ ఎన్నికల్లో వైస్సార్ పార్టీ అభ్యర్థి కారుమూరి 75,975 ఓట్లు, టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి 73,780 ఓట్లు సాధించగా జనసేన అభ్యర్థి పి. వి. రామారావు 31,961ఓట్లు సాధించారు.

# ఆరుమిల్లి అభ్యర్థిత్వం పట్ల హర్షం

అత్తిలి – ఫిబ్రవరి 24( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆరిమిల్లి రాధాకృష్ణ ని చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ప్రకటించడం హర్షణీయమని అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు అన్నారు.2014 నుండి 2019 వరకు ఎమ్మెల్యేగా నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఉత్తమ ఎమ్మెల్యేగా అభినందనలు పొందినట్లు చెప్పారు. ఆరిమిల్లి రాధాకృష్ణ గడిచిన 5 సం.రాలు ప్రతిపక్షంలో ఉన్నా నియోజకవర్గాన్ని వదిలిపెట్టకుండా ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజాభిమానాన్ని పొందారని సర్వేల రిపోర్టులను అనుసరించి ఆరిమిల్లి బలమైన అభ్యర్థి భావించి వారు ఈ రోజున ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించడాన్ని స్వాగతిస్తూ భారీ మెజార్టీతో ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు ఎమ్మెల్యేగా గెలుపొందుతారని అన్నారు.

# మండల పరిషత్ సమావేశం




అత్తిలి – ఫిబ్రవరి 24( ప్రభాత వార్త ): ఇరగవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కొప్పుశెట్టి అలివేలు మంగతాయారు అధ్యక్షతన జరిగింది . వివిధ శాఖల పనితీరుపై సమీక్ష చేసారు. డిసిఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు , ఎంపిటిసి సభ్యులు ఎంపిడిఓ కె . పద్మజ్యోతి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .

# దాసరి రిలాక్సింగ్ సెంటర్ ప్రారంభం




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం అశ్వారావుపేట రోడ్డులో ఏర్పాటు చేసిన దాసరి రిలాక్సింగ్ పాయింట్‌ను డాక్టర్ దాసరి సువర్ణ సుజాత, దాసరి ఇందిరలు ప్రారంభించారు. తమ తల్లిదండ్రులు దాసరి రాజారత్నం -జ్ఞాన రత్నం జ్ఞాపకార్థం కోనేరు శివతో ఉపాధి నిమిత్తం ఈ రిలాక్సింగ్ పాయింట్ ఏర్పాటు చేయించామన్నారు. 650 గజాల ఈ సైట్‌ను తమ తండ్రి 1967లో సుంకవల్లి లక్ష్మీనర్సమ్మ వద్ద క్రయం పొంది రిజిస్ట్రేషన్ చేయించినట్లు గుర్తు చేశారు. అయితే, ఇటీవల కొందరు తప్పుడు రికార్డు సృష్టించి కాజేయాలని ప్రయత్నాలు చేయగా, పోలీసుల సహకారంతో తాము స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అందులో భవన నిర్మాణం కోసం మున్సిపాల్టీకి దరఖాస్తు చేశామన్నారు. తమస్థలం తమకు దక్కిందని, ఈ విషయంలో సహకారం అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.


# తణుకు లో ప్రజా పోరు యాత్ర .



అత్తిలి – ఫిబ్రవరి 24( ప్రభాత వార్త ):రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా పోరు యాత్ర తణుకు పట్టణంలో పట్టణ బిజెపి అధ్యక్షులు పెదమల్లు అవినాష్ కాంత్ ఆధ్వర్యంలో జరిగింది . జిల్లా బిజెపి అధ్యక్షులు నారిన్న తాతాజీ మాట్లాడుతూ దేశంలో మోడీ చేపట్టి న కేంద్ర సంక్షేమ పథకాలు గురించి ప్రజలో అవగాహన కల్పిస్తూ నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ పథకాలు పేరు తొ ప్రజలను ఏ విధం గా ప్రలోభా పెడు తుంది తదితర విషయాలపై ప్రజా పోరు యాత్ర వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిపాటి రాజశేఖర్, కో కన్వీనర్ పొలిశెట్టి బాలాజీ, పట్టణ బిజెపి ప్రధాన కార్య దర్శిలు,బి.నాగరాజు, రేపాక రామారావు, బుద్దాల రాజ్యలక్ష్మి,, కొసిరెడ్డి మణిదీప్, విస్తారక్ సూర్యనారాయణ. పాల్గొన్నారు.

# వరిలో జింక్ దాతు లోపము నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు





పెనుమంట్ర, ఫిబ్రవరి–24, ప్రభాతవార్త: వరిలో జింక్ దాతు లోపము నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండలంలోని మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ భరత లక్ష్మి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అవి క్రింది విధంగా ఉ న్నాయి. జింక్ లోపం రావడానికి ప్రధాన కారణాలు సార్వా కంటే దాళ్వా వరిలో నాటిన రెండు నుండి 4 వారాలలో జింక్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. మెరక తీసిన పొలాలలో జింక్ లోపం ఆశిస్తుందని తెలిపారు.

**లోప లక్షణాలు:**

జింక్ మూలకం మొక్క జీవనక్రియలలో అనేక ఎంజైమ్ లను ఉత్తేజపరచడం లోనూ, అక్సిన్ వంటి వృద్ధి నియంత్రకాల ఉత్పత్తిలో, నత్రజని ఉపక్రియలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. అందువలన జింక్ లోపించినప్పుడు మొక్కల పెరుగుదల కుంటుపడి నత్రజని వినియోగం తగ్గడం వలన ఆకులు చిన్నవిగా వచ్చి కొన్ని సార్లు నత్రజని లోపాన్ని పోలీ ఉంటాయన్నారు. జింక్ లోపం వలన నాటిన తరువాత మొక్క పైనుండి 3 లేదా 4 ఆకు మధ్య శని తెల్లగా పాలిపోతుంది. మధ్య ఈనె ముందుగా ఆకుపచ్చ నుండి పసుపు రంగుకు తరవాత తెలుపు రంగుకు మారుతుంది. మిగిలిన ఆకంతా, ముఖ్యంగా కొనభాగం మామూలుగా ఆకుపచ్చ రంగులో ఉంటుందన్నారు

**లోప నవరణ చర్యలు :**

నాట్లు వేసిన 2–5 వారల మధ్య పైరు మీద లోప లక్షణాలు గమనిస్తే పాత నీటిని తీసివేసి కొత్త నీటిని పెట్టాలన్నారు. తరువాత లీటరు నీటికి 2.0గ్రా. జింక్ సల్ఫేట్ (0.2%) కలిపి వైరంతా తదిచలా పిచికారీ చేయాలి. ఒక ఎకరాకు చేతి పంపుతో 200 లీటర్ల వీటిని పిచికారీ చేయాలి.

# చదువుకుంటే బంగారు భవిష్యత్తు

## - వికాస్ విద్యాసంస్థల అధినేత నర్సిరెడ్డి



చాట్రాయి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : విద్యార్థి దశలో బాగా చదువులో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని వికాస్ విద్యా సంస్థల అధినేత ఎన్.నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయి వికాస్ కళాశాలలో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఉన్నత చదువులు చదువుకుంటే భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుందని చెప్పారు. గతంలో కుటుంబంలో ఒకరు మాత్రమే చదువుకునేవారని నేడు ఆడ మగ తేడా లేకుండా అందరూ చదువుపై శ్రద్ధ చూపిస్తున్నారని ఇది గొప్ప శుభ పరిణామం అని చెప్పారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఏదో ఒక అవకాశం లభిస్తుందని ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఉపాధి లభిస్తోందని చెప్పారు. విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలలోను అధిరోహిస్తే తల్లిదండ్రులతో పాటు విద్య చెప్పిన ఉపాధ్యాయులు కూడా ఎంతగానో ఆనందపడతారని ఆయన వివరించారు. తల్లిదండ్రులు ఎంతగానో కష్టపడి పిల్లల్ని చదివిస్తున్నారని అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు అండగా నిలవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు నేటికి ఉన్నాయని పేదరికాన్ని పారద్రోలాలంటే చదువుతూనే సాధ్యమవుతుందని ఆయన ఉద్బోధించారు. చదువుకున్న కుటుంబాలలో ఆర్థిక పరిస్థితి చదువుకోని వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని బేరీజు వేసుకోవాలని చెప్పారు. పిల్లల మీద తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని అందువల్ల ప్రతి ఒక్కరు బాగా చదవాలని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వృద్ధిలోకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి వికాస్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, లెక్చరర్స్ పాల్గొనగా విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరింపజేశారు.

# పార్థసారథి పేరును ఖరారు చేసిన అధిష్టానం

- మొదటి జాబితాలోనే టిక్కెట్ సాధించిన కొలుసు
- సారథి విజయానికి అడ్డంకిగా ముద్రబోయిన



చాట్రాయి/నూజివీడు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొలుసు పార్థసారథిని రంగంలోకి దింపేందుకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ అధికారికంగా నేడు ప్రకటించింది. పార్థసారథికి టికెట్ వస్తుందనితెలుగుదేశం పార్టీ నిర్ణయించినట్లు ప్రభాతవార్త నెల రోజుల క్రితమే చెప్పగా అదే వాస్తవమైంది. ఇప్పుటి వరకు నూజివీడు తెలుగుదేశం పార్టీకి ఇంచార్జిగా వ్యవహరించిన ముద్రబోయిన ఇప్పటికే రంగంలోకి దిగి తన అనుచరులను తన వైపు తిప్పుకొని పార్థసారథిని ఏదో విధంగా ఓడించేందుకు విశ్వప్రయత్నాలు మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పెనమలూరు నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో విజయం సాధించిన పార్థసారథి గత కొంతకాలంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని కలిసిన పార్థసారథి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సుముకుత చూపటంతో పార్టీ అధిష్టానం సారథికే టిక్కెట్టు కేటాయించింది.నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు ఎక్కువగా ఉండటంతో కొత్త అభ్యర్థి అయిన పార్థసారథిని బరిలోకి దింపేందుకు తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్థసారథి కూడా నూజివీడు టికెట్ ఇస్తేనే తెలుగుదేశం పార్టీలో చేరతానని పట్టు పట్టడంతో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుటికెట్ కేటాయించినట్టు అనివార్యం అయిందని తెలుస్తోంది. నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో విభేదాలు కారణంగా పార్టీ మరింత బలహీనంగా తయారైంది. పార్టీకి మరింత ఊపు తీసుకొచ్చి వర్గాలను సరిచేయాలని అదినేత చంద్రబాబు నిర్ణయించినట్టు తెలుస్తోంది.నూజివీడు నియోజకవర్గం లో ఉన్న గ్రూపులను ఏకం చేసేందుకు శత విధాలుగా ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఖాతాలో వేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు పార్థసారథి సరైన అభ్యర్థి అని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గ్రూపులు ఏకమై సారథి గెలుపుకు ఏ విధంగా కృషి చేస్తారనేది పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# 3300కోట్లు తో తణుకు నియోజకవర్గ సంక్షేమం, అభివృద్ధి.



అత్తిలి – ఫిబ్రవరి 24( ప్రభాత వార్త ): కులం, మతం, ప్రాంత భేదాల్లేకుండా అందరికీ సంక్షేమం, అన్ని ప్రాంతాల్లోను అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తణుకు మునిసిపాలిటీ పరిధిలో పూర్తిచేసిన సీసీరోడ్లు, ఎస్సీ, యాదవ సంఘ కమ్యూనిటీ హాల్సు, డ్రెయినేజీల అభివృద్ధి పనులను మంత్రి కారుమూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు స్పష్టం చేశారు. 14వ వార్షిక నిధులు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిధులు కలిపి సుమారుగా రూ.3 కోట్లు పనులను ప్రారంభించామని, నియోజకవర్గంలో తమ ప్రభుత్వం ఏర్పడిన 4ఏళ్ల తొమ్మిది మాసాల్లో ఇప్పటివరకు రూ.3,300 కోట్లుతో సంక్షేమ, అభివృద్ధి అందించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. జగన్ ప్రభుత్వం ప్రజాసౌకర్యార్ధం ఖర్చుచేసిన ప్రతి రూపాయికి లెక్క ఉందని, వివిధ పథకాల రూపంలో అంతా పారదర్శకంగానే మహిళల బ్యాంకు ఖాతాలకే చేరిందని అన్నారు. ఇరగవరం రోడ్డులో రూ. 75 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు భవనాన్ని నిర్మాణం చేసి ప్రారంభించామని, ప్రస్తుతం పైఅంతస్తు భవనం కూడా నిర్మాణంలో ఉందని రూ. 2కోట్లు మునిసిపల్ నిధులు వెచ్చించినట్లు చెప్పారు. రూ. 75 లక్షల మునిసిపల్ నిధులతో యాదవ సంఘ కమ్యూనిటీ హాలును కూడా ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే అవినీతికి తావులేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజలంతా గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు. వైఎస్సార్సీపీ పట్టణ



అధ్యక్షుడు మంగెన సూర్య, ఏఎంసీ చైర్మన్ సత్తా కృష్ణవేణి, వైసీపీ నాయకులు మారిశెట్టి శివశంకర్, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, సప్పా బలరామకృష్ణ, డీజే అమూల్యారావు, కొత్తపల్లి రామచంద్రరావు, గెద్దాడ శ్రీకాంత్, సామంతుల అప్పారావు, గుబ్బల సూర్యచంద్రరావు, గారపాటి సత్యనారాయణ, పోట్ల సురేష్, కుడుపూడి చంద్రరావు, బొల్లాడ శ్రీ నివాస్. వై. రామకృష్ణ. యడ్లపల్లి సురేంద్ర, ఎస్వీ జాకబ్‌బాబు, కర్రి గంగా ధర అప్పారావు, పొడుగు రామాచారి, వన్నెంరెడ్డి మురళికృష్ణ, షేక్ సలీం, గోడి నాగబాబు, షేక్ బాజీ, డోలా సింహాద్రి పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రజల నిర్ణయమే కీలకం... ధర్మరాజు చేబ్రోలు గ్రామంలో జనంలోకి జనసేన



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఉ ంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పచ్చిమట్ల ధర్మరాజు మూడవరోజు ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో ఇంటింటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో జనసేన – తెలుగుదేశం పార్టీ లను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తొడ్పడాలని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో రాత్రి అయినా గడపగడప తిరిగారు పత్సమట్ల ధర్మరాజు 3వ రోజు పర్యటించారు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మహిళలు హారతులతో, యువకులు పూలతో ధర్మరాజు కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన – టీడీపీల ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు జనసేన – టీడీపీల ఉమ్మడి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉ ద్యోగాలు వస్తాయని,రాష్ట్రానికి రెండు కళ్ళు అయినా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతాయాని తెలిపారు జనసేన –తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించి వైసీపీని భూ స్థాపితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు,మండల అధ్యక్షులు, గ్రామ జనసైనికులు మరియు నియోజకవర్గం జనసేన,టీడీపీ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు ఆయన వెంట జన సైనికులు కార్యకర్తలు ఉన్నారు

# విలేకరులకు పట్టాలు ఇవ్వండి, లేదంటారా తప్పుకోండి..!
## ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు పితాని సవాల్




పెనుమంట్ర, ఫిబ్రవరి-24, ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ రాకముందే విలేకరుల ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, లేదంటారా ఇదే మీకు ఆఖరి అవకాశం అని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజును ఉద్దేశించి అన్నారు. శనివారం పితాని తన ఎన్నికల పాదయాత్రలో భాగంగా మండలంలోని మార్టేరు పుంత వీధిలో నివాసం ఉంటున్న వార్త విలేఖరి ఉండపల్లి భూషణం ఆరోగ్య పరిస్థితిపై ఆర తీసి, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ మేము విలేకరులకు ఇచ్చిన 13 పట్టాలు అన్ని అనుమతులతో మంజూరు చేసామని తెలిపారు. ఆ పట్టాలు నకిలీ పట్టాలనీ వైకాపా నాయకులు ప్రచారం చేయడం హేయమని అన్నారు. విలేకరులకు తక్షణం పట్టాలు ఇవ్వాలని, రంగనాథరాజు మీకు చేతకాకపోతే తప్పుకోండి అని పితాని సవాల్ విసిరారు. ఇటీవల క్యాన్సర్ ట్రీట్మెంట్ హైదరాబాద్ బసవతారకంలో ట్రీట్మెంట్ చేయించుకుని వచ్చిన వార్త విలేకరిని కలిసి ధైర్యం చెప్పారు. భూషణాన్ని ఆర్థికంగా అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈయన వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వాహనాలకు హెచ్ఎస్ఆర్పి నంబర్ ప్లేట్లు తప్పనిసరి
### డిటిసి శాంతకుమారి



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు కలిగి లేని కొత్త మరియు పాత వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంత కుమారి స్పష్టం చేశారు. దేశ అత్యున్నత న్యాస్థానం మరియు రాష్ట్ర రవాణా కమిషనరు ఆదేశాల మేరకు హెచ్ఎస్ఆర్పి నంబర్ ప్లేట్లు లేని రవాణా, రవాణేతర వాహనాలకు ఇకపై ఫిట్నెస్ మరియు రెన్యూవల్ చేయబడవన్నారు. కొత్త వాహనాలకు డీలర్ల వద్దనే నంబరు ప్లేట్లు బిగిస్తుండగా, పాత వాహనాలకు మార్చి ఒకటవ తేది నుంచి ఎస్ఐఏయం పోర్టల్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ విధానంలో రెండు వెసులుబాట్లు కలిపిస్తున్నామని, ఒకటి డీలర్ వద్ద కాగా, మరొకటి వాహన యజమాని ఇంటి వద్దనే నంబరు ప్లేట్లు బిగించే విధానం ఉందన్నారు. వాహనదారులు ఇంకను ఏదైన సమాచారం కొరకు సంబంధిత రవాణా శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని డిటిసి శాంతి కుమారి చెప్పారు.

# కవిటంలో ఘనంగా అతిరుద్ర మహాయోగ మహోత్సవం



పోడూరు, ఫిబ్రవరి-24, ప్రభాతవార్త: :మండలంలోని కవిటం గ్రామంలో శ్రీ సహస్ర చండీ సహిత మహాసౌర పూర్వక చతుర్వేద స్వాహాకార సహిత దశ మహావిద్య పూర్వక అతిరుద్ర మహాయోగం శనివారంతో ఘనంగా ముగిసింది. పెనుమంట్ర మండలం నెలమూరు కు చెందిన శ్రీ ఉమా రామలింగేశ్వర ట్రస్ట్, శర్వాణి స్కూల్ ఆధ్వర్యంలో దాతలు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో ఈ యాగ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు భక్తులు విచ్చేసి ఈ మహోత్సవంలో భాగస్వాములు అయ్యి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం రాత్రి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి పదివేల మంది భక్తులు హాజరయ్యారు. ఆధ్యాత్మికవేత్త జంధ్యాల శ్రీనివాస శర్మ (నెలమూరు శర్మ), కవిటం సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, గుడిమెట్ల రామ కనకారెడ్డి, సత్తి మురళీకృష్ణ రెడ్డి, సత్తి రామచంద్రారెడ్డి, గాదే శ్రీనివాసరావు, పడాల వెంకట సత్యనారాయణ రెడ్డి, కర్రి రామిరెడ్డి, కర్రి గంగాధర రెడ్డి, బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని, యాగం విజయవంతానికి కృషి చేశారు.

# జరిమాన లేదా బెయిల్ సొమ్ము చెల్లించలేని పేద ఖైదీల విడుదలకు ఆర్థిక సాయం : కలెక్టర్




ప్రభాతవార్త-ఏలూరు : సుప్రీం కోర్టు అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పూచీకత్తులు జరిమానాలు చెల్లించలేక జైళ్లలో మగ్గుతున్న విచారణ, ఇతర ఖైదీల విడుదలకు పథకం అమలు అయ్యేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జరిగిన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశం కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. 'పేద ఖైదీలకు మద్దతు' పథకం - సామాజికంగా వెనుకబడిన మరియు తక్కువ-ఆదాయ వర్గాలకు చెందిన ఖైదీలకు వారి బెయిల్ ష్యూరిటీ లేదా జరిమానా మొత్తాన్ని చెల్లించడానికి ఆర్థిక స్తోమత లేని వారి విడుదలకు సహాయం చేయడం లక్ష్యంగా మార్గదర్శకలు జారీ చేసిందన్నారు. ఆర్థిక సహాయం కోసం పేద ఖైదీలను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రతి పేద ఖైదీకి బెయిల్ని పొందడం లేదా జరిమానా చెల్లించడం మొదలైన వాటి కోసం ఆర్థిక సహాయం అవసరాన్ని అంచనా వేయడానికి ప్రతి జిల్లాలో సాధికార కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈ రోజు ఏలూరులో తొలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో సాధికార కమిటీ గౌరవ సభ్యులు 7వ అదనపు జిల్లా జడ్జి యం.రామకృష్ణ%శీ%రాజు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, సెక్రెటరీ కె.రత్న ప్రసాద్ జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జిల్లా జైళ్ల శాఖ అధికారి సిహెచ్ఆర్వి.స్వామి, జిల్లా ప్రొబేషన్ అధికారి గ్రేడ్-1, నోడల్ అధికారి జే. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరులో టిడిపి-జనసేన అభ్యర్థిత్వంపై ఉత్కంఠకు తెర..!

బడేటి చంటి, జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడుల ఆధ్వర్యంలో నిర్వహించి ఎవరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినా ఇరు పార్టీల సమిష్టి కృషితో గెలిపిస్తామని మీడియా ముందు ప్రకటించారు. అయినప్పటికీ అంతర్గతంగా ఎవరికి వారు తమ ప్రయత్నాలు ఆపలేదు. ప్రజల మద్దతు కూడగట్టుకునేందుకు తమదైన శైలిలో ముందుకెళ్లారు. ప్రజల సమస్యలపై అప్పలనాయుడు స్పందిస్తుండగా ప్రభుత్వ పరిపాలన, ప్రజల కష్టాలు, టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలపై బడేటి చంటి అనునిత్యం గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించేవారు. దీంతో ఏలూరులో టిడిపి-జనసేన అభ్యర్థిత్వంపై అనేక ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. అయితే ఆది నుండి టిడిపి నేతలు అనుకున్న ప్రకారం చివరకు ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని బడేటి చంటికి ఖరారు చేస్తూ శనివారం విజయవాడలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు సంయుక్తంగా ప్రకటించి తొలి జాబితా విడుదల చేయడంతో టిడిపి, జనసేన నేతల్లో ఉన్న ఊహాగానాలకు తెర పడినట్లు అయింది. దీంతో బడేటి చంటి కార్యాలయంలో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. స్వతహాగానే రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన బడేటి చంటికే టిడిపి సీటు ఖరారు అవుతుందని ఆది నుండి జోరుగానే ప్రచారం సాగింది. అదే విధంగా మరొక ప్రచారం కూడా చక్కర్లు కొట్టింది. దివంగత మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణికి ఏలూరు అసెంబ్లీ సీటు ఖరారు అవుతుందని కొందరు ప్రచారం చేసినప్పటికీ చివరకు అధిష్టానం ఆశీస్సులు బడేటి చంటికే ఉన్నాయని రుజువు చేస్తూ ఏలూరు టిడిపి-జనసేన పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా బడేటి చంటిని బరిలో నిలిపింది. ఈ సందర్భంగా బడేటి చంటికి తెలుగుదేశం పార్టీ నేతలు, జనసేన నేతలు అభినందనలు తెలిపారు.

# ఆఫ్ టెక్నాలజీ లో "ఇనిఫినిట్ త్రెడ్స్ అనే అంశం పై టెడ్స్ సీజన్-1 ఈవెంట్"



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : బి.వి.రాజు ఫౌండేషన్, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో శనివారం టెడ్స్ విష్ణుఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఇనిఫినిట్ త్రేడ్స్ అనే అంశం పై టెడ్స్ సీజన్-1 ఈవెంట్ విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టెడ్స్ అనేది టెడ్స్ -లాంటి అనుభవాన్ని పంచుకోవడానికి వ్యక్తులను ఒకచోట చేర్చే స్థానిక, స్వీయ-వ్యవస్థీకృత ఈవెంట్ల ప్రోగ్రామ్. ఈ టెడ్స్ ఈవెంట్లో, టెడటాక్స్ వీడియో, లైవ్ స్పీకర్లు ఒక చిన్న సమూహంలో లోతైన చర్చను, కనెక్షన్ని రేకెత్తిస్తాయి అని, ఈ స్థానిక, స్వీయ-వ్యవస్థీకృత ఈవెంట్లు టెడ్స్ బ్రాండెడ్, ఇక్కడ ఎక్స్ స్వతంత్రంగా నిర్వహించిన టెడ్స్ ఈవెంట్. టెడ్స్ కాన్ఫరెన్స్ టెడ్స్ ప్రోగ్రామ్ కోసం సాధారణ మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది అని, అయితే వ్యక్తిగత టెడ్స్ ఈవెంట్లు స్వీయ-వ్యవస్థీకృతం (కొన్ని నియమాలు మరియు నిబంధనలకు లోబడి) ఉంటాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ మాట్లాడుతూ టెడ్స్ ఈవెంట్ను నిర్వహించడం ద్వారా, మీరు మీ సంఘంలో కొత్త ఆలోచనలను ఆవిష్కరించే, స్ఫూర్తినిచ్చే మరియు తెలియజేసే ప్రత్యేకమైన సమావేశాన్ని సృష్టించవచ్చు అని ఈ టెడ్స్ ప్లాట్ఫారమ్ని ఉపయోగించడం ద్వారా విద్యార్థులు తమ కమ్యూనికేషన్, సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చన్నారు. టెడ్స్ ఈవెంట్ అనేది కమ్యూనిటీతో ప్రత్యక్ష టెడ్ -లాంటి చర్చలు, ప్రదర్శనలు పంచుకునే స్థానిక సమావేశం. టెడ్స్ ఈవెంట్లు కమ్యూనిటీ వారీగా స్వతంత్రంగా పూర్తిగా ప్లాన్ చేసి సమన్వయం చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం లో విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టెడ్స్ ఆర్గనైజర్ చివరి సంవత్సరం సి ఎస్ ఈ విద్యార్థిని దశిక వైష్ణవి టెడ్స్ ప్లాట్ఫారమ్ ప్రయోజనాలపై పి పి టి ద్వారా విపులంగా వివరించింది. ఈ సందర్భంగా ఆమె టెడ్స్ తో తనకున్నఅనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా టెడ్స్ స్పీకర్లు తెలుగు చిత్ర పరిశ్రమ దర్శకుడు ఆదిత్య హాసన్, డిట్టో సెక్యూరిటీ సిటి ఓ అజింక్యా లోహకరే, జిగ్నాస ఇంటర్ఫేస్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ భార్గవ్ యర్రాకుల, క్లారియో మైండ్స్ కన్సల్టింగ్ సీఈఓ దిలీప్ కుమార్ సొలసా, ఏ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దుర్గా జి ఎల్ కె, హెచ్ ఆర్ వ్యాపార భాగస్వామి డా. విశ్వానంద్ పత్తార్, ఫ్యాషన్ ప్రభావశీలి గణేష్ బుగత, ఐబీమ్ కన్సల్టింగ్ సప్లై చైన్ మరియు సస్టైనబిలిటీ లీడర్ సందీప్ ఛటర్జీ, ఫైనాన్స్ %ఁ% లీగల్ సీనియర్ లీడర్ వెంకట చక్రపాణి కె, ఫైనాన్స్ అండ్ లీగల్ సీనియర్ లీడర్ కె వెంకట చక్రపాణి మొదలగువారు వారి ప్రసంగాల ద్వారా వారి ఆలోచనలను, అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ లక్ష్మి సదస్సు వోట్ అఫ్ థాంక్స్ తెలియజేసారు. విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ లక్ష్మి, వివిధ విభాగాధిపతులు, టెడ్స్ గ్లోబల్ కోఆర్డినేటర్ శ్రీ ఆకాష్ మల్లారెడ్డి, విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ టెడ్స్ ఆర్గనైజర్ మరియు చివరి సంవత్సరం సి ఎస్ ఈ విద్యార్థిని దశిక వైష్ణవి, బోధన మరియు బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ సెలవుపై వెళ్ళనున్నారా... ?



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ సెలవుపై వెళ్లనున్నారని ప్రచారం జంగారెడ్డిగూడెంలో శనివారం జోరుగా సాగుతోంది. ఏడాది క్రితం భవానీప్రసాద్ కమిషనర్గా ఇక్కడ విధుల్లో చేరారు. ఇటీవల కాలంలో అధికార పార్టీకి చెందిన ఒక రాష్ట్ర నాయకుడికి చెందిన స్థలాలపై ఆస్తి పన్ను విధించి వసూలు చేయడంలో ఆయన కమిషనర్ను బదిలీ చేయించాని తీవ్రంగా ప్రయత్నించినట్లు తెలిసింది. గత కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నియామకం జరగకపోవడం, ఒక సచివాలయ ఉద్యోగితో పురపాలక సంఘం పరిధిలోని బిల్డింగ్ ప్లాన్లు మంజూరు చేయడంలో కమిషనర్ ప్రముఖపాత్ర వహిస్తున్నారనే ఆరోపణలు అధికార మున్సిపల్ పాలకవర్గంలో పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తిలో ఉన్నట్లు ప్రభాతవార్తకు అందిన సమాచారం. కమిషనర్ భవానీప్రసాద్కు ఒక రాజకీయ నాయకుడి సహకారం ఉంది. ఆయన ఇటీవల కాలం నుంచి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకుండా దూరంగా ఉండటం కమిషనర్కు సహకారం అంతంత మాత్రంగా ఉందని పార్టీ వర్గాల్లో నెలకొంది. ఇటీవల జరిగిన మున్సిపల్ కమిషనర్ల బదిలీల్లో ప్రస్తుత కమిషనర్ భవానీప్రసాద్ బదిలీ అవుతారని అధికార పార్టీలోని కొందరు నాయకులు భావించారు. ఆ బదిలీల్లో కమిషనర్ బదిలీ కాకపోవడంతో ఆ రాష్ట్ర నాయకుడు ఒక ఎం.పీ ద్వారా కమిషనర్ బదిలీకి చర్యలు చేపట్టినట్లు ప్రభాతవార్తకు తెలిసింది. రాబోయే రెండ్రోజుల్లో ఏమి జరగనున్నదో ఏ పరిణామాలు జరగనున్నాయో ?

# నేడు జరిగే గ్రూప్-2 ప్రీలిమినరి పరీక్షనుపారదర్శకంగానిర్వహించాలి.

- 3 వ విడత రీసెర్వే ను వేగంగా పూర్తి చెయ్యాలి:
- కరువు మండలాల్లో త్రాగునీటీ కరెంటు సమస్యలు లేకుండా చూడాలి.
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డి



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి శనివారం గ్రూప్-2 పరీక్షకు సన్నాహక ఏర్పాట్లు, రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ & అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ నమోదు, హౌసింగ్- గృహ నిర్మాణం, పీ & ఆర్డీ, ఎన్ఆర్ఈజిఏ - కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, ప్రాధాన్యత భవనాలు, ఆరోగ్యం, వైద్యం & కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షిస్తూ గ్రూప్-2 పరీక్షను అత్యంత పారదర్శకంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కరువు మండలాల్లో త్రాగు నీటి, కరెంటు సమస్య లేకుండా చూడాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పై సమీక్షా జరిపి గ్రామ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకూ ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములని తెలిపారు. అలాగే రోగులకు ఖరీదైన మందులు ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఉచితంగా అందిస్తామన్నారు. మొత్తంగా 5 దశల్లో జరిగే ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సీహెచ్ఓలు, ఇతర సిబ్బంది చురుగ్గా వ్యవహరించాలి అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న ఉచిత చికిత్సలు, అనుబంధ ఆసుపత్రుల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. అనారోగ్యంతో బాధపడేవారిని గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఆరోగ్యశ్రీ కొత్త కార్డులు త్వరతగాతినా పంపిణీ చెయ్యాలి. ఈ కార్డుల ద్వారా రూ.25 లక్షల వరకు వైద్యం ఉచితంగా అందుతుందని అన్నారు. మరిన్ని పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆరోగ్యశ్రీతో పాటు ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష. వెంటనే అందరికి అందేలా ఏర్పాట్లు చెయ్యాలన్నారు పేదలకు కట్టించిఇచ్చే ఇళ్ల నిర్మాణం లో ఎటువంటి అవంతరలు లేకుండా త్వరతగతిన పూర్తిచేయాలని అన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగు అధికారి శ్రీనివాసరావు, డ్వామా పిడి యం. ప్రభాకర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా ఆర్డబ్లుయస్ అధికారి ఏ.రామస్వామి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటరు డా.యస్ కీర్తి కిరణ్, జిల్లా గృహ నిర్మాణ శాఖ డిఇ జి పిచ్చియ్య, జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలనా అధికారి పిహెచ్ జిఆర్ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజల మన్నలతో గెలుపొందుతాం
## మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, ఫిబ్రవరి-24, ప్రభాతవార్త: :ప్రజాస్వామ్య ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో ప్రజల మన్ననులతో టిడిపి జనసేన కూటమి గెలుపొందడం ఖాయమని మాజీమంత్రి, టిడిపి జనసేన ఆచంట అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం పెనుమంట్ర మండలం మార్టేరులో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్రను 35వ రోజు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ 94 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన తొలి జాబితాలో ఆచంట నియోజకవర్గం అభ్యర్థిగా పితాని సత్యనారాయణ ఖరారు చేయడంతో తెలుగుదేశం జనసేన మార్టేరులో సంబరాలు నిర్వహించారు. ప్రత్యర్థి ఎవరైనా దేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయ దంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన కూటమిలో బిజెపి చేరితే స్వాగతిస్తామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అప్రజాస్వామికంగా అరాచకంగా సాగించిన జగన్మోహన్ రెడ్డిని సాగనంపెందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతిపక్ష పార్టీలను రాజ్యాంగాన్ని గౌరవించలేని వ్యక్తులు పాలకులుగా ఉండి దుర్మార్గమైన పాలన అందించారని మండిపడ్డారు. నా రాజకీయ 30 ఏళ్ల జీవితంలో ఇటువంటి దుర్మార్గపు పాలన చూడలేదని అన్నారు. తనను శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా తొలి జాబితాలో ప్రకటించటం పట్ల చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నియోజకవర్గ పరిశీలికులు రుద్రరాజు వెంకటరామరాజు, తెలుగు రైతు అధ్యక్షులు వెలగల బులిరామరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, గూడూరి మురళీమోహన్, జనసేన మండల అధ్యక్షులు కార్యదర్శులు కోయా వెంకట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# దిరుసుమర్రు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు.



భీమవరం టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మార్చి నెల 9 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ముఖ్య ప్రాధాన్యతను గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు భీమవరం మండల న్యాయ సేవాధికారా సంస్థ ఆధ్వర్యంలో శనివారం దిరుసుమర్రు గ్రామ సచివాలయం లో సర్పంచ్ బాల కృష్ణ అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ప్యానల్ లాయర్ లు ఎస్. సుధీర్ , డి . రవి కిరణ్ లు హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి చిన్న సమస్య కు పోలీస్ స్టేషన్ కు, కోర్ట్ లకు వెళ్లకుండా గ్రామ స్థాయిలో పెద్దల సమక్షంలో పరిష్కరించుకోడానికి ప్రయత్నించాలి. కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులను ప్రజా న్యాయ పీఠం ద్వారా రాజీ చేయడానికి ప్రతి రోజు ఆయా కోర్ట్ లలో మధ్యవర్తిత్వం, కౌన్సెలింగ్ లను నిర్వహిస్తున్నట్లు, మార్చి 9 న జరిగే లోక్ అదాలత్ లో భూ సరిహద్దు గొడవలు, కుటుంబ తగాదాలు, రాజీ పడతగిన అన్ని క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ఉభయ కక్షిదారుల సమక్షంలో సమ న్యాయం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో దిరుసుమర్రు గ్రామం సర్పంచ్ బాల కృష్ణ, కార్యదర్శి కృష్ణ మోహన్, న్యాయవాది డి . రవి కిరణ్, పారా లీగల్ వాలంటీర్ ఎం . కమల్ రాజు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత.




ఉండి. ఫిబ్రవరి24. ప్రభాత వార్త. :మండల పరిధిలోని ఎన్ఆర్పి అగ్రహారం లోని జగనన్న ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు సచివాలయ కార్యదర్శి జివిటి నాయుడు శనివారం అందించారు. గ్రామంలో మొత్తం 77 మంది లబ్ధిదారులు కాగా సచివాలయంలో ఓటీఎస్ కట్టిన 60 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కనకదుర్గ వెంకటాచార్యులు, నాయుడు మాట్లాడుతూ మిగిలిన లబ్ధిదారులు ఓటీఎస్ కట్టి రిజిస్ట్రేషన్ పత్రాలను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులకు పత్రాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వటం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# నూకాలమ్మ దేవస్థానంలో ఘనంగా 60వ చండీ హెూమం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీనూకాలమ్మ వారి దేవస్థానంలో ప్రతీ నెలా పౌర్ణమి రోజున ఆనవాయితీగా చేస్తున్న చండీ హెూమంలో భాగంగా మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం 60వ చండీ హెూమం వైభవంగా జరిగింది. తొలుత ఆలయ ముఖ మండపంలో నల్లూరి హృషీకేష్, అశ్వని దంపతులు, కరాటం సాయిబాబు, జయ శిరీష (బుట్టాయగూడెం), రావిపాటి రామకృష్ణ - యశోద రాణి, మందపాటి పార్థసారధి - కోమటి కోటేశ్వరి (అక్కంపేట), తమ్మినీడి శ్రీనివాస్ -నీలిమ, చిటికెన హరికృష్ణ - ఝాన్సీ దంపతులు ఉభయదారులుగా గణపతి పూజ, సంకల్పం అర్చక స్వాములు మనోజ్ శర్మ బృందం ప్రారంభించారు. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) కూడిన ఆలయ కమిటి సభ్యులు హెూమ కార్యక్రమాలు పర్యవేక్షించారు. తిప్పాభట్ల రామకృష్ణ, పీవీ.కృష్ణారావులు మాఘ పౌర్ణమి విశిష్టతను, చండీ హెూమం ఆవశ్యకతను భక్తులకు వివరించారు.

# పితాని సమక్షంలో దళితులు టిడిపిలో చేరిక




పెనుమంట్ర, ఫిబ్రవరి-24, ప్రభాతవార్త: :పెనుమంట్ర మండలం మార్టేరు పెద్ద పేటలోని 13మంది దళిత యువకులు మాజీ మంత్రి పితానిసత్యనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దళితుల మేనమామగా చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 27 సంక్షేమ పథకాల రద్దు చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. టిడిపి తీర్థం పుచ్చుకున్న వారిలో నాగుపెల్లి నాగరాజు, పిల్లి సుబ్బారావు, దుండి రమేష్, విప్పర్తి సురేష్ బాబు, వెన్నపు రవి, వెన్నపు రత్నరాజు, పిల్లి పెద్దిరాజు, రొక్కాల దుర్గారావు, దుండి సంతోష్ రాజు, నాగు పెల్లి రమేష్, చోడగిరి భీముడు, విప్పర్తి చిన్న, కోలాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పారిజాతగిరి పాలకవర్గ నియామకానికి నోటిఫికేషన్

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆలయ నూతన పాలకవర్గ నియామకానికి నోటిఫికేషన్ జారీ అయిందని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మార్చి 5వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఆలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# భక్తులతో కిటకిటలాడిన పారిజాతగిరి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఉదయం నుంచి భక్తులతో ఆలయం కిటకిటలాడింది. స్వామివారి దర్శనార్థం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. తణుకు, సిద్ధాంతం, దొంగరావిపాలెం, పాలకొల్లు నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన కొండపైకి వచ్చి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, అష్టోత్తర పూజలు జరిపించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు ప్రత్యేక పూజలు అన్నప్రసాద వితరణ భక్తులకు ఏర్పాటుచేశారు. ఆలయ అర్చకులు నల్లూరిరవికుమారాచార్యులు, అన్నదాతను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ మాజీ చైర్మన్ ఉప్పల గంగాధరం, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యుడు రెడ్డి రంగప్రసాద్, కంది బాలకృష్ణారెడ్డి, వాసవి సాయినగేష్ తదితరులు పాల్గొన్నారని ఆలయ ఈవో మానికల రాంబాబు తెలిపారు.

## బిజెపి పార్టీ ప్రభుత్వనికి యువ రైతు సుబ్ కరణ్ సింగ్ బలి



చింతలపూడి ప్రభాకర్ ఫిబ్రవరి 24.. క్రోరత్వ హర్యానాలో బిజెపి ప్రభుత్వ క్రోరత్వానికి యువరైతు సుబ్ కరణ్ సింగ్ బలి కావడం బాధాకరమని అఖిలపక్షరైతు సంఘాలు అన్నాయి సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా చింతలపూడి బోసు బొమ్మ సెంటర్లో అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు రైతాంగం అంతా నల్ల రిబ్బన్లు ధరించి నల్ల జెండాలతో నిరసన తెలిపారు ఈ బ్లాక్ డేని ఉద్దేశించి సిపిఐ సీనియర్ నాయకులు ఎం వసంతరావు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐ కె కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి రంగనాథ్ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి సోమశేఖర్ కౌల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణలు మాట్లాడుతూ యువరైతు మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండించాలని చలో ఢిల్లీ రక్తసిక్తం కావడానికి కేంద్రంతో పాటు హర్యానాలోని బిజెపి ప్రభుత్వమే ప్రధాన కారణమన్నారు నిరంకుశ బిజెపిని గద్దె దించి ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు కనీసం మద్దతు ధర చట్టం కోసం రైతులు పోరాడుతుంటే వారిపై బుల్లెట్లు బాష్ప వాయువు గోలాలతో విరుచుకుపడతారా అని నిలదీశారు బిజెపి ప్రభుత్వాలు తీరును ఖండించారు తక్షణం రైతులతో చర్చలు జరిపి కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ నిర్బంధాలు ఎన్ని చేసినా రైతాంగ హక్కుల కోసం స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు కోసం దేశవ్యాప్త రైతాంగ ఉద్యమంలో రైతాంగం అంతా పాల్గొనాలన్నారు చలో ఢిల్లీ రైతాంగ ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ధమాకాండపై ఈ రాష్ట్రంలో ఉన్న జగన్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ స్పందించాలన్నారు లేనిపక్షంలో బిజెపి కి కొమ్ముకాస్తున్న ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ బ్లాక్ డే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్ వి సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నత్త వెంకటేశ్వరరావు బాలరాజు ఏఐటీయూసీ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి బాబు రైతు సంఘం నాయకులు జంగా రామచంద్రారెడ్డి తక్కిలపాటి ప్రసాద్ ఎస్ కే జానీ తాడిగడప మాణిక్యాలరావు శ్రీరంగ నిలయం మాధవరావు చాపలమడుగు సత్యనారాయణ వంకాల పాడి ఆదినారాయణ ఉలవ రాఘవ నల్లి రామచంద్రరావు చింతలపూడి ఎత్తిపోతల పథకం నాయకులు చిట్లూరి అంజిబాబు రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు కృష్ణమూర్తిగారు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ ఆవరణలో వాలంటీర్లకు అభినందన సభ



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 24: పార్టీలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచారని చింతలపూడి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. మండల కేంద్రమైన లింగపాలెం మండల పరిషత్ ఆవరణంలో వాలంటీర్లకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా అమ్మలు పరిచిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మంచి సేవలు అందించే బాధ్యతను వాలంటీర్లకు జగన్మోహన్ రెడ్డి మీకు అందించారని అన్నారు. మంచిగా సేవ చేసిన వాలంటీర్లను గుర్తించి సేవా వజ్రం, సేవ రత్న ,సేవా మిత్ర లుగా మెమెంటోళ్లను ఇచ్చి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్ట సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల పరిషత్ వైసిపి ఉపా అధ్యక్షుడు మట్టా సురేష్ వైసిపి మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోటారు మోహన్రావు, ఇనుగంటి సతీష్ బాబు, వైసీపీ నాయకులు ముసునూరు వెంకటేశ్వరరావు రావి కొండయ్యసర్పంచ్ తగరం హేమలత ఓ బిల్లనేనిప్రభ పాల్గొన్నారు.

## వంతెన రామరాజుకు అభినందనలు...



ఉండి. ఫిబ్రవరి24. ప్రభాత వార్త: ఉండి నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు మంతెన రామరాజుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం 2024 తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రామరాజుకు పార్టీ కార్యాలయంలో శనివారం అభినందనలు తెలిపారు. రామరాజును దుస్సాలువ పుష్ప గుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా రామరాజు తనకు ఉండి సీటు కేటాయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి జన సైనికులు ఎన్నికల కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వృద్ధ గోశాల నిర్వహణకులను సత్కారం



భీమవరం టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :భీమవరం రూరల్ మండలం, దేగాపురం గ్రామంలో గోశాల నిర్వహిస్తున్న భీమవరం వాసి నరమామిడి గంగారామ్ సాయి వెంకట నాగమణిలను శనివారం స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సత్కారం నిర్వహించారు.గత 8 సంవత్సరాలుగా వృద్ధాప్యానికి చేరిన గోవులను సంరక్షిస్తున్న గోశాల నిర్వాహకులు గంగారామ్, ఎంతో వ్యయంతో కూడుకున్న కార్యక్రమం చేపట్టారని, భారతదేశ సంస్కృతిలో గోమాతకు ప్రత్యేకత ఉందని, హిందువులు గోమాతను ప్రత్యక్ష దైవంగా పూజిస్తూ వస్తున్నారని, గోసంరక్షణ చేసేవారిని, గోశాల నిర్వాహకులను స్ఫూర్తిగా తీసుకోవాలని విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాస్, గో సంరక్షణ సమితి అధ్యక్షులు సుంకర దాసులు అన్నారు. ఈ సందర్భంగా నరమామిడి గంగారామ్ మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి జంతువులంటే ఇష్టమని, వాటి మీద ఉన్న మమకారంతో ఈ గోవులను పెంచుకుంటూ వస్తున్నామని, ఈ పెంపకంలో నా భార్య సాయి వెంకట నాగమణి, కుమారుడు సూర్య తరుణ్ జి సంపూర్ణ సహకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభుదాస్, సుంకర దాసు మిత్రబృందం, మలిశెట్టి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి.





పాలకోడేరు(భీమవరం )ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : భీమవరం మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని విస్సాకోడేరు మాతా శిశు సంక్షేమ కార్యాలయం నందు ప్రాజెక్ట్ అధికారి టి. కె.వి లక్ష్మి కాంతం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిధులు గా న్యాయవాదులు డి. రాధ కిరణ్మయి, బి.వి. సూర్య స్వాతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసిడ్ అట్టాక్ , పోక్సో చట్టం క్రింద నమోదైన కేసులలో బాధితులకు చెల్లించే నష్టపరిహారం వివరించారు. అంగన్వాడీ పిల్లలకు గుడ్ టచ్ బడ్ టచ్ పై అవగాహన కల్పించాలి, స్కూల్ కి, కాలేజ్ కి వెళ్ళే పిల్లల ప్రవర్తన తల్లిదండ్రులు నిత్యం గమనించాలి. చిన్న పిల్లలకు మొబైల్ వాడకాన్ని తగ్గించే విధంగా అంగన్వాడీ సిబ్బంది తమ సెంటర్ లకు వస్తున్న పేరెంట్స్ కి చెప్పాలి. కుటుంబ ఆస్తిలో స్త్రీ హక్కు, గృహహించ, చట్టం పై అవగాహన కల్పించారు. పిల్లలు ఒక వరం దత్తత మరో వరం అని, ఒంటరి మహిళలు, అనాధ శిశువులను సంరక్షించుటకు నూతనంగా ఈ జిల్లాలో శిశు గృహం ఏర్పాటు చేయడం జరిగిందని , టోల్ ఫ్రీ నెం.181 అని శిశు గృహ మేనేజర్ పి. జయ లక్ష్మి అన్నారు. చిన్న బాలలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న పోషకాహారాన్ని అన్ని అంగన్వాడీ సెంటర్ లలో అందిస్తున్నట్లు భీమవరం సి. డి. పి. ఒ. లక్ష్మి కాంతం గారు తెలిపారు . డిస్ట్రిక్ట్ చిల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్ సిబ్బంది సి. హెచ్. విజయ, న్యాయవాది బి. శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్, సూపర్వైజర్ లు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో మహిళ సజీవ దహనం




పాలకోడేరు(భీమవరం)ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు లో శనివారం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల రేకుల షెడ్డు దహనం అయ్యింది. ఈ ప్రమాదంలో ఇంట్లో నివసిస్తున్న చేకూరి రామాదేవీ (45)కాలి బూడిదయ్యింది.. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు..సంఘటనా స్థలానికి చేరుకున్న పాలకోడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు..

## ఆర్యవైశ్యులంతా..గుడాలకే మద్దతు ఇవ్వాలి



పాలకొల్లు,(పోడూరు )ఫిబ్రవరి-24, ప్రభాతవార్త::పాలకొల్లు వైకాపా కార్యాలయంలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ గుడాల శ్రీహరి గోపాలరావుని శనివారం మర్యాదపూర్వంగా కలుసుకొని గుడాలను సన్మానించారు. కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులకు ఏ ప్రభుత్వం కూడా అందించలేని సంక్షేమ ఫలాలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అందించిందని తెలిపారు. వచ్చే ఎన్నికలలో మా ఆర్యవైశ్యులంతా గుడాల గోపికి యొక్క సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. గోపి లాంటి మంచి వ్యక్తి సమర్థవంతమైన నాయకుడు పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంక్షేమ సంఘం నాయకులు, వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన బాల రావమ్మ తిరునాళ్లు.



ఆగిరిపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలంలో తోటపల్లి , ఆగిరిపల్లి, జనసేన పల్లి గ్రామములలో శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ మాఘ పూర్ణిమ తిరునాళ్లు శనివారంతో ముగిశాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు విశేష అలంకరణలు నిర్వహించారు. మహిళలు పాలు పొంగళ్ళు మొక్కుబడులు తీర్చుకున్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాట భజనలు విశేషంగా ఆకర్షించాయి. ప్రభ బండ్లతో ట్రాక్టర్లతో ప్రభలు కట్టుకొని తెలుగు ఆలయానికి చేరుకున్నారు. రాత్రికి మూడు గ్రామాల లోని ఆలయాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆగిరిపల్లి కనసానపల్లిలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తోటపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈవో, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### షార్ట్ సర్క్యూట్ తో మహిళ సజీవ దహనం



పాలకోడేరు :ప్రభాత వార్త: ( ఫిబ్రవరి 24): పాలకోడేరు మండలం గొల్లల కోడేరు గ్రామంలో గోర సంఘటన జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రేకుల షెడ్డులో ఉంటున్న రమాదేవి(45) ఆ మంటల్లో కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పి వేసినారు. ఈ ఘటనపై పాలకోడేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరీక్షలు ప్రారంభం


చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 24 : చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (లెర్నర్ సపోర్ట్ సెంటర్) యొక్క ఐదవ సెమిస్టర్ పరీక్షలు సోమవారం (26/2/24) ప్రారంభమై 2/3/24 వరకు జరుగుతాయని, సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలియజేశారు . పరీక్షలు సాయంత్రం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులు కష్టపడి పరీక్షలు రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు.

### బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ కు శంకుస్థాపన.




ఉండి .ఫిబ్రవరి24. ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎండగండి గ్రామంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్కు ఉండి నియోజకవర్గం వైయస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ విద్య వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. రోగులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ఎండగండిలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యూనిట్ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోగులమండ చిన్న కృష్ణమూర్తి ,సచివాలయ కార్యదర్శి కాళీపట్నం పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎంపీపీ ఇందుకురి శ్రీహరి నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ ఆలయంలో పౌర్ణమి చండీ హెూమం



భీమవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో పౌర్ణమి సందర్భంగా శనివారం చండీహెూమం నిర్వహించారు. 88 మంది దంపతులు ఈ హెూమం లో పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ కార్యనిరార్వహణాధికారి మహాలక్ష్మి నగేష్,ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు సభ్యులు ముత్యాల రామారావు , మావూరి సుందరరావు, తాళ్లపూడి భాగ్యలక్ష్మి ఈ హెూమం లో పాల్గొన్నారు.

### మావుళ్ళమ్మ కు 8.గ్రాములుబంగారం



భీమవరం టౌన్ ఫిబ్రవరి 24ప్రభాతవార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి భీమవరం కి చెందిన అడ్డాల రంగారావు రావు కుమారుడు అడ్డాల నాని దంపతులు శనివారం 8 గ్రాముల బంగార%శ% అందచేసినారు. ఆలయ అర్చకులు కొప్పేస్వరరావు వీరికి పూజలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి సభ్యులు ముత్యాల రామారావు, సిహెచ్ శేషగిరి,తాళ్లపూడి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

## 30 లక్షలతో స్వామివారికి నూతన రదం నిర్మాణం




నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెద నింద్రకొలను గ్రామంలో వేంచేసి యున్న రాధా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయానికి 30 లక్షల రూపాయలతో నూతన రథాన్ని నిర్మించారు. ఈ రథాన్ని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభిస్తారని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోడె ఆంజనేయులు తెలిపారు. దేవస్థానం నిధుల నుండి రద నిర్మాణం జరిగింది. చాలా కాలం నుండి ఆలయానికి నూతన రథం నిర్మించాలని భక్తులు కోరుతూ వస్తున్నారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి 30 లక్షల రూపాయలు నిధులు విడుదల చేశారు. ఆ నిధుల నుండి స్వామివారికి రథం నిర్మించినట్టు చెప్పారు. ఆలయానికి ఆదాయం ఉన్న ప్రతి ఏడాది కల్యాణానికి ట్రాక్టర్ పై ఊరేగింపు నిర్వహించేవారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కోడే ఆంజనేయులు రథం నిర్మాణానికి కృషి చేశాను. ఏప్రిల్ లో జరిగే స్వామివారి కళ్యాణం అనంతరం నూతన రథంపై గ్రామంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు

## జనసేన తెలుగుదేశం ఉమ్మడి బహిరంగ సభ



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పచ్చమట్ల ధర్మరాజు తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రత్తిపాడులో 21 ఎకరాల స్థలంలో ఆరు లక్షల మందికి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతినిధులు మొత్తం 500 మందికి ఏర్పాటు చేస్తున్నామనీ జనసేన పార్టీకి 250 మంది తెలుగుదేశం పార్టీ 250 మంది కూర్చునేలా ఏర్పాటు చేస్తున్నామనఆయన తెలిపారు. జరగబోయే జనసేన తెలుగుదేశం పార్టీల తెలుగుదేశం జనసేన కార్యకర్తలు అభిమానులు ఉమ్మడి భారీ బహిరంగ సభకు సన్నహకంగా ఇరు పార్టీల ఉమ్మడి కృష్ణ మరియు ఉభయ గోదావరి జిల్లాల నాయకులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నిర్వాహక కమిటీ సభ్యులు పత్సమట్ల ధర్మరాజు మరియు జనసేన, టీడీపీల ముఖ్య నాయకులు పదిమంది ఇన్చార్జిలతో ఏర్పాట్లను చూస్తున్నామని ఇరు పార్టీలు సంబంధించి ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేస్తున్నామని ధర్మరాజు తెలియజేశారు.

## అలరించిన కూచిపూడి జానపద నృత్యం



అత్తిలి - ఫిబ్రవరి 24( ప్రభాత వార్త ):భీష్మ ఏకాదశి ఉత్సవాలు సందర్భముగా తణుకు పాతవూరు కేశవ స్వామి ఆలయంలో పట్టణమునకు చెందిన మహానట కళా మందిరం నృత్య పాఠశాల వ్యవస్థాపకులు నాట్యాచార్య కాకరపర్తి కామేష్ శిష్య బృందం చేసిన కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన విచ్చేసిన భక్త జనులను ఎంతగానో అలరించింది.గణనాయకాయ, భావములోన, పౌర్ణమి చక్ర నృత్యము, అన్నమయ కీర్తనలు, సంక్రాంతి సంబరాలు,దుర్గమ్మ తల్లి, మొదలగు కూచిపూడి జానపద నృత్యములును తిలకించిన ప్రేక్షకులు తమ కరతాళ ధ్వనులతో చిన్నారులకు అభినందనలు తెలిపారు. పద్మావతి శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. చిన్నారులు తమ హావ భావాలతో అందరినీ ఆకట్టుకున్నారు.. ఈ కార్యక్రమములో కేశవ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ముత్యాల సత్యనారాయణ, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన బిఎస్సార్



కైకలూరు ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) మండలంలోని దొడ్డిపట్ల గ్రామానికి చెందిన యువతకు ప్రజసేవకుడు, బీఎస్సార్ ఆక్వా ట్రేడర్స్ అధినేత బూరుబోయిన శ్రీనివాసరావు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. శనివారం మండవల్లి మండలంలోని లోకుముడి బి ఎస్ ఆర్ కార్యాలయం నందు ఆయన చేతుల మీదుగా యువతకు కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలన్నారు. మీ అందరికీ ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

### మౌలిక వసతుల కల్పనకు కోర్ ఇంజనీరింగ్ గ్రూపు లే ముఖ్య భూమిక!




భీమవరం టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ కోర్ గ్రూపులతోనే ప్రపంచంలో ఎక్కడైనా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోందని హైదరాబాదులోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డీన్ అకాడమిక్ అఫైర్స్ డాక్టర్ డి కొండయ్య పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సంకేతా 2కే 24 జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియం కు అయిన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ పి రామ్మూర్తి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు కోర్ గ్రూప్ కి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రపంచంలో మౌలిక సదుపాయాలు ఎక్కడ కల్పించాలన్న సివిల్ ఎలక్ట్రికల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ల ప్రాధాన్యత ఎంతో ఉందని దీనిని గమనించాలని ఆయన సూచన చేశారు. కంప్యూటర్ ప్రాధాన్యత పెరిగిన ఇంజన్ పనిచేసినప్పుడే కంప్యూటర్ అనుసంధానం అవుతుందన్న విషయాన్ని ప్రతి ఇంజనీరు గమనించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో కోర్ గ్రూప్ సబ్జెక్టు అయిన సివిల్ ఎలక్ట్రికల్ మెకానికల్ ఎలక్ట్రానిక్స్ గ్రూపులో చదివిన విద్యార్థులకు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగాలు కూడా సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. కోరు గ్రూప్ విద్యార్థులకు అన్ని రంగాల్లోని అవకాశాలు ఉంటాయని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు డ్రోన్స్ వర్క్ షాప్ కూడా జరుగుతుంది. దీనిలో కూడా పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో డీన్ ఐక్యూ ఏసి డాక్టర్ ఎస్ రాజేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇందుకూరి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయస్వామి ఆలయ అన్నసమారాధన



భీమవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 24 : భీమవరం మండలం రాయలం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవీరాంజనేయ స్వామి వారి ఆలయ ఆరవ వార్షిక మహెూత్సవం సందర్భంగా శనివారం నాడు స్వామివారి సన్నిధిలో అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ నిర్మాణ కర్త కోళ్ల రామచంద్రరావు(అబ్బులు) వెంకటేశ్వరి దంపతులు పూజా ధికాలు నిర్వహించి అన్న సమారాధన ప్రారంభించారు. గత ఆరు సంవత్సరాలుగా రాయలం గ్రామస్తులు, భీమవరం పరిసర ప్రాంతాల ప్రజల సహాయ సహకారాలతో వార్షిక మహెూత్సవం నాడు అన్న సమారాధన పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ,ఈ సమారాధనలో అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారని తెలిపారు. సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ మనకు శక్తిని, ఆయురారోగ్యాలు ప్రసాదించే ఆంజనేయుని అనుగ్రహం అందరికీ ఉండాలని, మాఘ మాసంలో వచ్చే పౌర్ణమి అత్యంత విశిష్టత కలిగి ఉందని, స్వామివారిని దర్శించుకోవడం మహాభాగ్యం అని, స్వామివారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి అంతర్వేది ,కోళ్ల సీతారామయ్య ,తోట నారాయణమూర్తి , గణేశ్న ఏడుకొండలు, గుబ్బల బాలకృష్ణ, చినిమిల్లి మామాజి, మలిశెట్టి సాయిబాబా, ఇందుకూరి శివాజీ వర్మ, బందుల హనుమంతరావు ,ఆలంపల్లి వాసు, కోళ్ల భరత్ ఫణి నరసింహమూర్తి, గీతాశ్రీ దంపతులు పాల్గొన్నారు.

## కవిటం లో ఘనంగా అతిరుద్ర మహాయోగ మహెూత్సవం



పోడూరు, ఫిబ్రవరి-24, ప్రభాతవార్త:: మండలంలోని కవిటం గ్రామంలో శ్రీ సహస్ర చండీ సహిత మహాసౌర పూర్వక చతుర్వేద స్వాహాకార సహిత దశ మహావిద్య పూర్వక అతిరుద్ర మహాయోగం శనివారంతో ఘనంగా ముగిసింది. పెనుమంట్ర మండలం నెలమూరు కు చెందిన శ్రీ ఉమా రామలింగేశ్వర ట్రస్ట్, శర్వాణి స్కూల్ ఆధ్వర్యంలో దాతలు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో ఈ యాగ మహెూత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు భక్తులు విచ్చేసి ఈ మహెూత్సవంలో భాగస్వాములు అయ్యి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.శుక్రవారం రాత్రి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహెూత్సవానికి పదివేల మంది భక్తులు హాజరయ్యారు. ఆధ్యాత్మికవేత్త జంధ్యాల శ్రీనివాస శర్మ (నెలమూరు శర్మ), కవిటం సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, గుడిమెట్ల రామ కనకారెడ్డి, సత్తి మురళీకృష్ణ రెడ్డి, సత్తి రామచంద్రారెడ్డి, గాదే శ్రీనివాసరావు, పడాల వెంకట సత్యనారాయణ రెడ్డి, కర్రి రామిరెడ్డి, కర్రి గంగాధర రెడ్డి, బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని, యాగం విజయవంతానికి కృషి చేశారు.



## పారాక్రికెటర్ అమీర్‌ను కలిసిన సచిన్

**శ్రీనగర్:** రెండుచేతులు లేకపోయినా క్రికెట్ ఆడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న జమ్ముకాశ్మీర్ పారాక్రికెటర్ అమీర్ హుస్సేన్‌లోనేను సచిన్ టెండూల్కర్ కలిసాడు. ప్రస్తుతం కశ్మీర్ పర్యటనలో ఉన్నసచిన్ పారాక్రికెటర్ ఇంటికి వెళ్లారు. ఆతడిని అభినందించి తాను సంతకంచేసిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ సోషల మీడియాలో పోస్టుచేస్తూ ఈ అమీర్‌రియల్‌హీరో. నిన్నుకలవడం చాలా అనందంగా ఉంది. నువ్వు ఇలాగే ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలి అని రాసారు. ప్రస్తుతం ఈవిడియో నెట్టింట వైరల్ అవుతోంది. అమీర్‌జీవితం ఎంతోమందికి ప్రేరణ ఇస్తుందని చెపుతున్నారు. ఎనిమిదేళ్ల వయసులోనే తండ్రి మిల్లులో జరిగిన ఓ ప్రమాదంలో ఆమీర్ తన రెండుచేతులూ కోల్పోయాడు. అయినాకుంగిపోలేదు. ఆతడిలోని ప్రతిభనున గుర్తించిన ఓ ఉపాధ్యాయుడు క్రికెట్ ఆటవైపుప్రోత్సహించారు. అలా పారా క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. మెడ, భుజం సాయంతో బ్యాట్ పట్టుకుని బ్యాటింగ్‌చేస్తున్నాడు. షాట్లూ కొడుతున్నాడు. చేతిని తిప్పి వేసినట్లుగానే కుడికాలివేళ్లమధ్య బంతిని ఇరికించుకుని కాలిని తిప్పి బౌలింగ్‌చేస్తున్నాడు. 2013నుంచి ప్రొఫెషనల్‌క్రికెట్ ఆడుతున్న 34 ఏళ్ల అమీర్ ఇపుడు జమ్ముకాశ్మీర్ పారా క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.



# పట్టుపెంచిన ఇంగ్లండ్

## రెండోరోజు 219పరుగులకే ముగించిన భారత్

## ఇంగ్లండ్‌తో 134 పరుగులు వెనుకంజ

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో రెండో రోజు టీమిండియా పోరాటం చేసింది. రెండోరోజు ఆటముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 219 పరుగులుచేసింది. క్రీజ్‌లో కుల్‌దీప్ యాదవ్ 17, ధ్రువ్‌జురెల్ 30 పరుగులతో ఉన్నారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు ఇప్పటికే 106 బంతుల్లో 42 పరుగులుజోడించారు. ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 పరుగులచేసి మరోసారి తన ఫామ్ చూపించాడు. శుభ్‌మన్‌గిల్ 38 పరుగులతో పర్వాలేదనిపించాడు. రోహిత్‌శర్మ రెండు, రజత్‌పటీదార్ 17, రవీంద్ర జడేజా12, సర్ఫరాజ్‌ఖాన్ 14, రవిచంద్రన్ అశ్విన్ ఒకే ఒక్క పరుగుచేసి విఫలం అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బషీర్ నాలుగు, టామ్ హర్ట్‌లీ రెండు ఆండర్సన్ ఒక వికెట్ తీసారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌట్‌అయింది. దీనితోభారత్ ఇంకా 134 పరుగులు వెనుకంజలో ఉంది. గత టెస్టులో తమ బ్యాటర్ జాక్‌క్రాలే అంపైర్స్ కాల్‌వల్ల ఔట్ కావడంపై అసహనం వ్యక్తంచేసిన ఇంగ్లండ్‌కు ఈమ్యాచ్ కలిసొచ్చింది. టీమిండియా ముగ్గురు బ్యాటర్లు ఇలాగే పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. స్పిన్నర్ రషీద్ ధాటికి భారత్‌ఒదశలో 177పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. 219వద్దనే ఆటను ముగించింది. దీనితో భారత్ ఇంగ్లండ్‌కంటే 134 పరుగులు వెనకబడింది. 302/7తో రెండో రోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ తొలిసెషన్‌లో మరో 51 పరుగులుజోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. తొలిరోజు ఆటలోసెంచరీచేసిన జోరూట్ 122పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఒలిరాబిన్సన్58, బెన్‌ఫోక్స్ 47 పరుగులతోరాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్ సిరాజ్ రెండు, రవిచంద్రన్ అశ్విన్ ఒక వికెట్ తీసారు. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ నాలుగుపరుగులవద్దే రోహిత్‌శర్మ వికెట్ నష్టపోయింది. భారత్‌ఒకదశలో 177 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. ఈపరిస్థితుల్లో కెరీర్‌లో రెండో టెస్టు ఆడుతున్న ధ్రువ్ జురెల్ 58 బంతుల్లో 30 పరుగులుచేసాడు. కుల్దీప్ యాదవ్ 72 బంతుల్లో 17 పరుగులుచేసి ఆదుకున్నారు. అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 42పరుగులుజోడించారు. రెండోరోజు చివరిసెషన్‌లోభారత్ మరో వికెట్‌కోల్పోకుండా 217 పరుగులుచేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ పరుగులను ఛేదించేందుకు భారత్ ఇంకా 134 పరుగులు సాధించాలి. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు తీస్తే టామ్ హర్ట్‌లీరెండు, జేమ్స్ ఆండర్సన్ ఒకవికెట్ ఛేదించారు.

## హాకీ చీఫ్‌కోచ్ పదవికి స్కాప్‌మన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టుకు అనూహ్యవిధంగా షాక్ తగిలింది. చీఫ్‌కోచ్‌గా ఉన్న జెన్నెకె స్కాప్‌మన్ తన పదవికి రాజీనామాచేసింది. భారత్‌లో మహిళలకు తగిన గౌరవం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన రెండురోజులకే ఆమె పదవినుంచి వైదొలిగింది. భారత మహిళల సీనియర్ హాకీ జట్టు చీఫ్‌కోచ్‌పదవినుంచి తప్పుకుంటున్నా. హాకీ ఇండియా, సాయ్‌లకు ఒకనెల ముందస్తు నోటీస్ పంపిస్తున్నా. మార్చి 23వ తేదీన నాపదవి ముగుస్తుంది. ఇ నాకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలనికోరుతున్నా. భారత జట్టుతో తాను కొనసాగిన సమయం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అని స్కాప్‌మన్ వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టువరకూ హాకీ ఇండియాతో కాంట్రాక్టు ఉంది. ప్యారిస్ ఒలింపిక్స్ తర్వాత 46 ఏళ్ల స్కాప్‌మాన్ జట్టును వీడాల్సి ఉంది. కానీ అనూహ్యంగా ఐదునెలల ముందే ఆమెరాజీనామా చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన స్కాప్‌మన్ 2020 జనవరిలో అనలిటికల్ కోచ్‌గా భారత జట్టులోచేరింది. టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆమె చీఫ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టింది. స్కాప్‌మన్ ఆధ్వర్యంలో భారత జట్టు అద్భుత విజయాలుసాధించింది. 2022 ఆసియాకప్, కామన్‌వెల్త్‌గేమ్స్‌లో కాంస్యపతకం సాధించినజట్టు ఆసియా ఛాంపియన్స్‌ట్రోఫీలో స్వర్ణం సాధించింది.

## రంజీలో ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీ!



**నాగ్‌పూర్:** టీమిండియా క్రికెటర్ సర్ఫరాజ్‌ఖాన్ సోదరుడు ముషీర్‌ఖాన్ రంజీట్రోఫీలో అదరగొడుతున్నాడు. ముంబయి తరపున బరిలోకి దిగిన ముషీర్‌ఖాన్ బరోడాతో జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో విశ్వరూపంచూపించాడు. అజేయ డబుల్‌సెంచరీతో వీరవిహారం చేసాడు. 128 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన ముషీర్‌ఖాన్ డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తొలిసెంచరీనే ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీగా మలతిచాడు. ఒకానొక దశలో 90 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ముంబయిని ముషీర్ ఆదుకున్నాడు. అంతేకాకుండా డబుల్‌సెంచరీకొట్టి జట్టుకు భారీ స్కోరుసాధించాడు. ముఖనయంగా హార్ధిక్ తమోర్57 పరుగులతోకలిసి ఆరోవికెట్‌కు 181 పరుగులుజోడించాడు. అర్ధసెంచరీ చేసిన హార్ధిక్ ముషీర్‌ఖాన్‌కు చక్కటి సహకారం ఇచ్చాడు. మొత్తంగా 357 బంతులు ఎదుర్కొన్నముషీర్‌ఖాన్ 18 ఫోర్లతో 203 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కాగా ఇటీవలముగిసిన అండర్19 ప్రపంచకప్‌లోకూడా ముషీర్‌ఖాన్ సత్తాచాటాడు. రెండు సెంచరీలతో చెలరేగాడు. ముషీర్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 384 పరుగులకు ఆలౌట్ అయింది. మిగిలినముంబయి బ్యాటర్లలో పృథ్వీషా 33, సూర్యాంశు షెడ్జే 20 పరుగులుచేసారు. టీమిండియా సీనియర్ ఆటగాళ్లు శార్దూల్‌ఠాకూర్ 17, రహానె మూడు పరుగులుమాత్రమేచేసారు. బరోడా బౌలర్లలో భార్గవ్‌భట్ ఏడు వికెట్లతో చెలరేగాడు. నినాద్‌రథ్వ మూడు వికెట్లుతీసాడు. ఇక రెండోరోజు ఆటముగిసే సమయానికి బరోడాజట్టు రెండు వికెట్ల నష్టానికి 127 పరుగులుచేసింది.





### ఇంగ్లండ్ క్రికెటర్ల తీరుపై

## ఫ్యాన్స్ ఫైర్!

**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌తో జరిగిన రాంచి టెస్టులో ఇంగ్లండ్ ఆటగాళ్ల తీరుపై టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చకనీస క్రీడాస్ఫూర్తికూడా ప్రదర్శించడం చేతకాదా అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రత్యర్థి బ్యాటర్‌ను గందరగోళంలో పడేయాలనే తలంపుతో ఇంతకు దిగజారాలా అంటూ ట్రోల్‌చేస్తున్నారు. నాలుగో టెస్టు రెండోరోజు ఆటలో ఇంగ్లండ్ 353 పరుగులవద్ద ఆలౌట్ అయి ఇన్నింగ్స్ ముగించింది.

బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్ కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌నష్టపోయింది. వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ 38తో కలిసి మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ మంచి భాగస్వామ్యంకోసంయత్నించాడు. 20 వ ఓవర్‌లో ఇంగ్లండ్‌పేసర్ ఓలీ రాబిన్‌సన్ ఆరోబంతిని తప్పుగా అంచనావేసిన జైస్వాల్‌షాట్ ఆడటంలో విఫలం అయ్యాడు. ఈక్రమంలో బంతి బ్యాట్ ఎడ్జ్‌తీసుకుని వికెట్‌కీపర్ బెన్ ఫోక్స్ చేతిలోప డినట్లు కనిపించింది. దీనితో జైస్వాల్ ఔటైనట్లే అంటూ ఇంగ్లండ్ ఆటగాళ్ల కేరింతలు కొట్టారు. అయితే తొలి రీప్లేలో ఫలితం తేలకపోయినాకూడా అలాగేసంబరాలుచేసుకున్నారు. థర్డ్ అంపైర్ ఒకటికి రెండుసార్లు బాల్‌ట్రాకింగ్‌చేసాడు. బాల్ తొలుత నేను తాకి తర్వాత వికెట్‌కీపర్‌చేతుల్లో పడింది. దీనితో జైస్వాల్‌నాటౌట్‌గా తేలగా ఇంగ్లండ్ ఆటగాళ్లు ముఖ్యంగా కెప్టెన్ బెన్‌స్టోక్స్ తలపట్టుకుని అసహనంతో ఊగిపోయాడు. ఈతీరునే టీమిండియా ఫ్యాన్స్ తప్పుపడుతూ ఇంగ్లండ్‌ఆటగాళ్లు ఓవరాక్షన్‌చేస్తున్నారని, అతిగా సెలబ్రేట్‌చేసుకుంటున్నారంటూ సోషల్‌మీడియా పోస్టులు హోరెత్తించారు.




## జైస్వాల్ హిట్టింగ్‌కు రికార్డులన్నీ బ్రేక్!

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ పైచేయి సాధిస్తోంది. తొలతి ఇన్నింగ్స్‌లో 353 పరుగులు సాధించిన ఇంగ్లండ్ బంతితోనూ సత్తాచాటుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అరుదైన రికార్డు నమోదయింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదయని సిరీస్‌గా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా యాషెస్‌సిరీస్‌తో సమంగా నిలిచింది. 2023లో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆసీస్‌జట్లు కలిపి 74 సిక్సర్లు సాధించాయి. ఇపుడు అదే రికార్డును ప్రస్తుత టీమిండియా ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమంచేసింది. అయితే 74 సిక్సర్లలో యశస్విజైస్వాల్‌దే సింహభాగం, ఆతడు ఒక్కడే 23 సిక్స్‌లు బాదడం విశేషం. యశస్వి తర్వాత రెండోస్థానంలో రవీంద్రజడేజా కేవలం ఆరుసిక్సర్లేసాధించాడు మూడునాలుగుస్థానాల్లో ఇంగ్లండ్ బ్యాటర్లు జాక్‌క్రాలే5, టామ్ హర్ట్‌గలీలున్నారు. రాంచీ టెస్టులోమరో 3రోజుల ఆటమిగిలి ఉంది. ఈనేపథ్యంలో యాషెస్ షిరీస్‌తరహా సిక్సర్ల రికార్డుబ్రేక్ కావడం కూడా ఖాయమే. అత్యధికసిక్సర్లు నమోదయిన సిరీస్‌లతో 74 సిక్సర్లతో నేడు భారత్ వర్సెస్ ఇంగ్లండ్‌నిలిచింది. అలాగే 2023లో ఇంగ్లండ్ వర్సెస్ ఆసీస్ 74 సిక్సర్లు సాధించారు. 2013/14లో ఆస్ట్రేలియా వర్సెస్‌ఇంగ్లండ్‌తో 65సిక్సర్లు, 2019లో భారత్‌వర్సెస్ దక్షిణాఫ్రికా 65 సిక్సర్లు, 2014లో పాకిస్థాన్ వర్సెస్ న్యూజిలాండ్‌మధ్య 59 సిక్సర్లు సాధించారు.

# గోఫస్ట్ కోసం రెండు తాజా బిడ్లు


## స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ ప్రక్రియ

**ముంబయి, ఫిబ్రవరి 24:** నిధుల కొరతతో సతమతం అవుతున్న గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ కొనుగోలుకోసం స్పైస్‌జెట్ సీఎండి అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్ కన్సార్టియం 1600 కోట్ల ప్రణాళికను ప్రకటించింది. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌ను వెయ్యికోట్లకు కొనుగోలు చేయాలని, మిగిలిన మొత్తానికి కార్పొరేట్ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీటితోపాటు సింగ్, ఈజ్‌మైట్రిప్ సిఇఒ నిషాంత్ పిట్టిలు కూడా అదనంగా 600 కోట్లు గోఫస్ట్‌లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. దీనితో ఎయిర్‌లైన్స్ ఆపరేషన్స్ షురూ చేయవచ్చని భావిస్తున్నారు. బ్యాంకర్లు తమ రుణరికవరీ కోసం బిడ్డర్లను సత్వరమే తమ ప్రతిపాదనలను అందించాలని కోరాయి. దీనితో తమ రికవరీలను సాధ్యమైనంతగా పెంచుకోవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బిడ్లు నచ్చని పక్షంలో బ్యాంకర్లు దివాలా ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ రెండు బిడ్లను రెండురోజులక్రితమే తెరిచారు. పరిష్కార ప్రక్రియ నిపుణులు శైలేంద్ర అజ్మేరా వీటిని పరిశీలించి ఐబిసికి అనుగుణంగా ఉన్నాయా లేవా అన్నది తెలుస్తారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా రెండూ కూడా ఈ ఎయిర్‌లైన్స్‌కు ఎక్కువ మొత్తం రుణాలిచ్చారు. గోఫస్ట్ బ్యాంకులకు సుమారు 6521 కోట్లరుణాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈమొత్తంలో 1300 కోట్లు ప్రభుత్వం ఎమర్జెనీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం కింద డ్రా చేసింది. గోఫస్ట్ మొత్తం రుణాలు విక్రేతల క్లెయిమ్స్, లీజు దారుల మొత్తం 11,643 కోట్లకు పేరుకున్నాయి. పరిష్కార ప్రక్రియలో 7040 వరకూ క్లెయిమ్‌లు ఉన్నాయని, వాటిలో 4257 కోట్లు ఆర్థిక రుణదాతలయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే చెల్లించాల్సి ఉంది.



## బైజూస్ సిఇఒకు పదవీ గండం!

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయస్టార్టప్ కంపెనీలకు ప్రస్తుతం అత్యంత గడ్డుకాలం కొనసాగుతోంది. వాస్తవానికి రిజర్వ్ బ్యాంకు ఆంక్షల తర్వాత పేటిఎం కంపెనీ భారీగా నష్టపోయిన విషయం మరచిపోక ముందే బైజూస్ సంక్షోభం మొదలైంది. కరోనా కాలంలో అత్యంత ఆదరణ పొందిన ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సంక్షోభంలోకి జారుకుంది. ఈ క్రమంలో కంపెనీ సిఇఒ బైజూస్ రవీంద్రన్ గడ్డుకాలం నుంచి గట్టెంకేందుకు అతని కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అయితే వీరిని కంపెనీ నుంచి తొలగించడానికి దాదాపు 60 శాతం మంది వాటాదారులు ఓటు వేసినట్లు వెల్లడైంది. బైజూస్ రవీంద్రన్ కుటుంబం తప్పు నిర్వహణ, వైఫల్యాలకు కారణంగా చాలా మంది ఆరోపించారు. కంపెనీ నిర్వహణలో వారి ఆధిపత్యాన్ని తగ్గించాలని ఓటింగ్ ద్వారా వెల్లడైంది. ఈ అసాధారణ సాధారణ సమావేశం చెల్లదని ఆయన పేర్కొన్నారు. ఇజిఎం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, దాదాపు 200 మంది ఆన్‌లైన్‌లో హాజరు కావాలనుకుంటున్నందున సుమారు గంట ఆలస్యంగా జరిగింది. దీనిపై నలుగురు పెట్టుబడిదారులు గురువారం సాయంత్రం ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్‌ను ఆశ్రయించారు. కంపెనీ నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాజ్యం కంపెనీని నడపకుండా సిఇఒ బైజూస్ రవీంద్రన్‌తో సహా వ్యవస్థాపకులను అనర్హులుగా ప్రకటించాలని, కొత్త డైరెక్టర్ల బోర్డును నియమించాలని పెట్టుబడిదారులు ఎన్‌సిఎల్‌టిలో దాఖలు చేసిన వ్యాజ్యంలో కోరారు. పిటిషన్ ఫోరెన్సిక్ ఆడిట్, పెట్టుబడిదారులతో సమాచారాన్ని పంచుకునేలా మేనేజ్‌మెంట్‌ను ఆదేశించాలని కూడా కోరారు. ఈ పిటిషన్‌పై టైగర్ అండ్ ఔల్ వెంచర్స్‌తో సహా ఇతర వాటాదారుల మద్దతుతో పాటు నలుగురు పెట్టుబడిదారులు ప్రోసస్, జిఎ, సోఫినా మరియు పీక్15 సంతకంచేశారు. ఈక్రమంలో రవీంద్రన్‌కు మార్చి 13 వరకు ఉపశమనం అందించబడింది.



## జెట్ గోయల్‌ను పీడిస్తున్న కేన్సర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రముఖ జెట్ ఎయిర్ వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ స్పెషల్ కోర్టును ఆశ్రయించారు. అనారోగ్య కారణాల రీత్యా మరో ఆరు నెలల పటు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ముంబైకి చెందిన జెజె హాస్పిటల్ మెడికల్ రిపోర్ట్ ఆధారంగా తన శరీరంలో కేన్సర్ కారకమయ్యే మాలిగ్నెన్సీ అనే కణతి పెరిగిపోతుందని, వైద్యం కోసం మధ్యంతర బెయిల్ కోరినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గోయల్ తరపు న్యాయవాది అబద్ పోండా కూడా మెడికల్ రిపోర్టులను కోర్టుకి అందచేశారు. గోయల్ అనారోగ్యానికి చికిత్స తీసుకునేందుకు జైలులో సరైన వసతులు లేవు. ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ పొందే హక్కు ఉందని అన్నారు. కీమోథెరపీ తర్వాత కోలుకోవడానికి వైద్య చికిత్స, పరిశుభ్రమైన వాతావరణం అవసరం కాబట్టే గోయల్‌కు ఆరు నెలల మెడికల్ బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది కోరారు. తన క్లయింట్ చికిత్స పొందిన తర్వాత పరిశుభ్రత సమస్యలు ఉంటాయని, ఫలితంగా అతను ఇతర ఖైదీలతో కలిసి జీవించలేరని పోండా కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పోండా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జెట్‌ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో చికిత్స పొందవచ్చని, పోలీసు ఎస్కార్ట్ సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపింది. కాగా ఈ పిటిషన్‌పై ప్రత్యేక కోర్టు వచ్చేవారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మోసం-అవినీతి ఆరోపణలు, వేలాది మందిని రోడ్డున పడేశారన్న అపఖ్యాతి, దేశం విడిచి వెళ్లకుండా ఆంక్షలు, కుటుంబానికిదూరమై జైలులో దుర్భర జీవితం, చచ్చిపోతా అనుమతించడంటూ కోర్టుకు విజ్ఞప్తులు..ఇదీ జెట్ ఎయిర్‌వేస్ అధిపతి నరేశ్ గోయల్ దుస్థితి. నరేష్ గోయల్‌తో పాటు ఆయన భార్యకు కేన్సర్, కుమార్తెకు అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆ ఇద్దరి బాగోగులు చూసుకుందుకు ఎవరూ లేక, జైలు జీవితం అనుభవించలేక దయచేసి జైల్లోనే చచ్చిపోయేందుకు నాకు అనుమతివ్వండి అంటూ కొద్దిరోజుల క్రితం కోర్టును ప్రాధేయపడ్డారు. ఇప్పుడు నరేష్ కూడా కేన్సర్ బారినపడడం వైద్యం నిమిత్తం బెయిల్ మంజూరుచేయడంపై ఆయన అభిమానులు విచారంవ్యక్తం చేస్తున్నారు. జజైలులో ఆయన దుర్భర జీవితం గురించి తెలుసుకున్న వారు కూడా నరేష్ గోయల్ కష్టం పగవాడికి కూడా రాకూడదని కోరుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ కెనరా బ్యాంకులో రూ.538 కోట్ల మోసానికి పాల్పడ్డారని నరేష్ గోయల్, ఆయన భార్య అనితతో పాటు ఇతర జెట్ ఎయిర్‌వేస్ మాజీ ఉద్యోగులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగానే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు దాఖలు చేసింది.

## చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు ఢిల్లీ హైకోర్టు షాక్!

**చైనా, ఫిబ్రవరి 24:** భారత్‌లో చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలకు భారీ షాక్ తగిలింది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ ఇంటర్‌డిజిటల్‌కు పెండింగ్‌లో ఉన్న మొత్తం రాయల్టీలను మూడు నెలల్లో చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. లేని పక్షంలో సదరు చైనా సంస్థల ఫోన్ అమ్మకుండా కోర్టును ఆశ్రయించొచ్చుని తెలిపింది. ఫిబ్రవరి 21న జారీచేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల్లో ఒప్పో ఇంటర్‌డిజిటల్‌కు సంబంధిత మొత్తాన్ని చెల్లించాలి. లేదంటే కోర్టు ఆదేశాల్ని భేఖతరు చేసినందుకు భారత్‌లో ఒప్పోతో పాటు ఇతర చైనా ఫోన్‌లు అమ్మకాలు జరగకుండా ఇంటర్ డిజిటల్ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ కోసం నమోదు చేసుకునేందుకు అర్హత ఉందని సూచించింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఇంటర్ డిజిటల్ సంస్థకు ఎంత మొత్తంలో చెల్లించాల్సి ఉందనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఆ మొత్తాన్ని, అందుకు అయ్యే వడ్డీని బ్యాంకు అకౌంట్‌లలో జమ చేయాలని, ఈ కేసు విచారణను 2024 చివరి నాటికి పూర్తి చేయాలని కూడా స్పష్టం చేసింది. తమ హ్యాండ్‌సెట్‌లలో సెల్యులార్ టెక్నాలజీ, విడియో కోడింగ్ టెక్నాలజీ వినియోగంపై ఒప్పో, రియల్ మీ, వన్ ప్లస్ బ్రాండ్‌లకు వ్యతిరేకంగా ఇంటర్ డిజిటల్ కోర్టును ఆశ్రయించింది. కోర్టు తీర్పు ప్రకారం, ఇంటర్‌డిజిటల్ తన సాంకేతికతను ఉపయోగించడం కోసం న్యాయమైన, సహేతుకమైన, వివక్షత లేని నిబంధనలపై లైసెన్స్ ఒప్పందం కోసం ఒప్పో గ్రూప్‌తో కొన్ని సంవత్సరాలుగా చర్చలు జరుపుతోంది. చర్చలు విఫలం కావడంతో డిసెంబర్ 2021లో యూకే, జర్మనీ, భారత్‌తో పాటు ఇతర దేశాల్లో స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు వ్యతిరేకంగా వాజ్యందాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు తాజాగా తన తీర్పును వెలువరించింది. జులై 2023లో ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య బెంచ్ మొబైల్ ఫోన్ తయారీదారు ఒప్పో తన ఫోన్‌లలో నోకియా సాంకేతికతను అవసరమై అనుమతిలేకుండా ఉపయోగించినందుకు, నాలుగు వారాల్లోగా దాని భారతదేశ విక్రయాలలో 23శాతం డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సైతం సమర్థించింది.




# వాణిజ్యం

## ఫేక్ ఐఫోన్ డెలివరీపై కస్టమర్ ఆగ్రహం..


**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోళ్లకు సంబంధించిన వార్తలు ఈ మధ్య తరుచూ వైరల్‌గా మారుతున్నాయి. ఓ వస్తువు బుక్ చేస్తే మరో వస్తువు డెలివరీ కావడం, లేదా వాడిన వస్తువో నకిలీదో తెచ్చి ఇవ్వడం వంటి ఘటనలు సోషల్‌మీడియా వేదికగా బయటకొస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి అనుభవమే ఓ వినియోగదారుడికి ఎదురైంది. ఈ విషయానినన అతడు ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. సోషల్‌మీడియాలో పాపులర్ అయిన గబ్బర్ సింగ్ అనే వ్యక్తి తాజాగా అమెజాన్ నుంచి ఐఫోన్ 15ను ఆర్డర్ చేశాడు. డెలివరీ అందాక అది నకిలీ ఫోన్ అని గుర్తించి ఆశ్చర్యపోయాడు. ఈ విషయాన్ని తన ఫాలోవర్లతో పంచుకున్నాడు.




'అమెజాన్ నాకు నకిలీఐఫోన్ 15ను డెలివరీచేసింది. ఇందులో కేబుల్ కూడా లేదు. మీరు కూడా ఎప్పుడైనా ఎలాంటి సమస్య ఎదుర్కొన్నారా?' అని ఎక్స్‌లో పోస్ట్ చేసి, అమెజాన్‌కు ట్యాగ్ చేశాడు. గబ్బర్ చేసిన పోస్ట్ అతితక్కువ సమయం లోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అమెజాన్ విషయంలో తమకు ఎదురైన అనుభవాలను నెటిజన్లు కామెంట్ రూపంలో పంచుకున్నారు. 'ల్యాప్‌టాప్ బుక్‌చేస్తే వాక్యూమ్ క్లీనర్ వచ్చింది' అని ఒకరు 'నోకియా42 5జి మొబైల్ ఆర్డర్‌చేస్తే ఛార్జర్ లేకుండా డెలివరీ చేశారని ఇంకొకరు పేర్కొన్నారు. అమెజాన్ సర్వీసులు బాగాలేవు అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశాడు. దీనిపై అమెజాన్ స్పందించింది. 'ఇలా జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. ఆర్డర్ వివరాలు తెలియచేస్తే 6-12గంటల్లో మీకు సాయం చేస్తాం' అంటూ సమాధానం ఇచ్చింది. ఐఫోన్ కోసం వెచ్చించిన మొత్తాన్ని పూర్తిగా రిఫండ్ చేయాలని గబ్బర్ అమెజాన్‌ను కోరాడు. దీంతో తన వద్ద ఐఫోన్ తీసుకుని, రిఫండ్‌ను ప్రాసెస్ చేసినట్లు ఆ వ్యక్తి మరో పోస్ట్‌లో పేర్కొన్నాడు.

## దిగిరానున్న పెట్రోడీజిల్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలో పెట్రోడీజిల్ ధరల తగ్గింపు గురించి ఊహాగానాలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. దేశంలో 2022 మే 22 నుంచి స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశం ఉంది. నాలుగో త్రైమాసికంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు లాభాల్లోకి వస్తే దేశంలో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి సూచన ప్రాయంగా తెలిపారు. యుఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యుఎన్‌జిసిఎన్ఐ) 18వ జాతీయ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, చమురు మార్కెటింగ్ కంపెనీలు గత నష్టాల నుంచి కోలుకున్నాయని, రాబోయే త్రైమాసికంలో లాభాలను చూడవచ్చని పేర్కొన్నారు. 'మీరు వారిని అడిగితే, వారు తమ లాభం తగ్గిందని చెబుతారు. కానీ వారు కోలుకున్నారు. నాలుగో త్రైమాసికం బాగుంటే ధరలను తగ్గించవచ్చని ఆశిస్తున్నాను' అని పూరి అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు గత మూడు త్రైమాసికాల్లో నిలకడగా లాభాలను నమోదు చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనే ఈ కంపెనీలు ఏకంగా 11,773.83 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేశాయి. గత మూడు త్రైమాసికాల్లో వారి ఉమ్మడి లాభాలు 69వేల కోట్ల రూపాయలను అధిగమించాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.